సంపుటి : 18 సంచిక : 88
Vol : 18 Issue : 88

RNI NO: TEL/TEL/2009/28544

తెలంగాణ & ఆంధ్రప్రదేశ్

# పీపుల్స్ డైరీ

సమగ్ర వార్తా దినపత్రిక

విలువలతో కూడిన నిఖార్సయిన జర్నలిజం

Editor : KONDAPARTHI KIRAN
CELL : 9493019044

కరీంనగర్, శుక్రవారం 29 మే 2026
Karimnagar, Friday 29 May 2026

పేజీలు : 08 వెల రూ : 4-00

Pages : 08 Price : 4-00



WANTED

పీపుల్స్‌డైరీ

దినపత్రిక తెలంగాణ & ఏపీలోని వివిధ జిల్లాల్లో పనిచేయుటకు స్టాఫ్ రిపోర్టర్లు కావలెను

సెంటర్లు

◆ హనుమకొండ ◆ కరీంనగర్
◆ భూపాలపల్లి ◆ పెద్దపల్లి/రామగుండం
◆ జనగామ ◆ మహబూబాబాద్
◆ హైదరాబాద్ ◆ నిజామాబాద్

Cell : 9493019044
9618509859




## విప్లవాత్మక మార్పు దిశగా

సర్కారు బడిలో ప్రీ ప్రైమరీ తరగతులు?

- 2,769 పాఠశాలలకు ప్రభుత్వ గ్రీన్ సిగ్నల్
- నర్సరీ, ఎల్‌కేజీ, యూకేజీ తరగతులు
- ప్రతి స్కూలుకు లక్ష గ్రాంట్

పీపుల్స్‌డైరీ–హైదరాబాద్ : తెలంగాణ ప్రభుత్వం విద్యా వ్యవస్థలో విప్లవాత్మక మార్పులకు శ్రీకారం చుట్టింది. ప్రభుత్వ పాఠశాలల్లోని పేద, మధ్యతరగతి విద్యార్థులకు ప్రైవేట్ స్కూళ్లకు దీటుగా నాణ్యమైన విద్యను అందించడమే లక్ష్యంగా ప్రీ–ప్రైమరీ తరగతులను ప్రారంభించాలని నిర్ణయించింది. రాష్ట్రవ్యాప్తంగా విడతల వారీగా ఈ తరగతులను విస్తరిస్తున్న ప్రభుత్వం.. ఈ విద్యా సంవత్సరం (2026–27) నుంచే కొత్తగా 2,769 ప్రభుత్వ పాఠశాలల్లో ప్రీ–ప్రైమరీ విభాగాలు ప్రారంభించేందుకు గ్రీన్‌సిగ్నల్ ఇచ్చింది. ప్రైవేటు పాఠశాలలకు వెళ్లే చిన్నారులను ఆకర్షించేలా,

(మిగతా 2లో...)



## మారనున్న హైదరాబాద్ ముఖచిత్రం

- మున్ముందు రవాణా రంగంలో విప్లవాత్మక మార్పు!
- మెట్రో తర్వాత మరో సంచలనం
- ఇక ఆకాశ మార్గంలో దూసుకెళ్లడమే....
- రాజధానిలో రోప్‌వేల నిర్మాణంపై సన్నాహాలు
- ఇక ట్రాఫిక్ కష్టాలు ఉండవు...

పీపుల్స్‌డైరీ–హైదరాబాద్ : హైదరాబాద్ నగర రవాణా వ్యవస్థలో విప్లవాత్మక మార్పులకు ప్రభుత్వం శ్రీకారం చుడుతోంది. రోజురోజుకీ పెరుగుతున్న ట్రాఫిక్ సమస్యలకు శాశ్వత పరిష్కారం చూపేందుకు, భాగ్యనగర వాసులకు త్వరలోనే ఆకాశ మార్గంలో ప్రయాణించే అవకాశం కలగనుంది. హెచ్‌ఎండీఏ ఆధ్వర్యంలోని యూనిఫైడ్ మెట్రోపాలిటన్ ట్రాన్స్‌పోర్ట్ అథారిటీ నగరంలో రోప్‌వే ప్రాజెక్టులను ప్రవేశపెట్టేందుకు ప్రణాళికలు సిద్ధం చేస్తున్నట్టు సమాచారం. ఇప్పటివరకు పర్వత ప్రాంతాలు, పర్యాటక ప్రాంతాలకు మాత్రమే పరిమితమైన రోప్‌వేలను ఇప్పుడు నగర రవాణాలో భాగంగా వినియోగించేందుకు ప్రభుత్వం ముందుకు రావడం విశేషం. ఇందుకోసం దేశంలోనే తొలి పబ్లిక్ ట్రాన్స్‌పోర్ట్ రోప్‌వేగా గుర్తింపు పొందిన ఉత్తరప్రదేశ్‌లోని వారణాసి మోడల్‌ను ఆదర్శంగా తీసుకుంటున్నారు.

ఈ ప్రాజెక్టులో తొలి దశగా గోల్కొండ కోట నుంచి కుతుబ్ షాహీ టూంబ్స్ వరకు సుమారు 2 కిలోమీటర్ల మేర రోప్‌వే ఏర్పాటు చేయాలని

(మిగతా 2లో...)



## నిధులు డ్రైనేజీ పాలు

- నాసిరకం పనులతో సైడ్ డ్రైనేజీల నిర్మాణం
- కాంట్రాక్టర్ చేతిలో నాణ్యత బందీ
- లక్షలు ఖర్చు... అగమాగం పనులు..? ప్రజాధనం వృధా..!
- స్లాబులపై నడవాలంటే జనం గుండెల్లో భయం...
- కనీసం పట్టించుకోని అధికారులు
- ఖమ్మం 1వ డివిజన్‌లో కేఎంసీ అధికారుల నిర్వాకం..

పీపుల్స్ డైరీ – ఖమ్మం జిల్లా ప్రతినిధి

ప్రభుత్వ ధనాన్ని ఖర్చు చేస్తున్నారంటే అది ఖచ్చితంగా ప్రజా ప్రయోజనం కోసమే అయి ఉండాలి. ప్రజలు తమ కష్టాన్ని పన్నుల రూపంలో ప్రభుత్వానికి చెల్లించిన ధనాన్ని తిరిగి అధిక సంఖ్యాకుల ప్రయోజనం కోసమే ఖర్చు చేయడం సర్వసాధారణం.. అయితే కాంట్రాక్టర్, అధికారుల ప్రయోజనం కోసం లక్షల ప్రజాధనాన్ని ఖర్చు పెడితే దానికి ఏ పేరు పెట్టాలి.? ఖమ్మం మున్సిపల్ కార్పొరేషన్ పరిధిలోని 1వ డివిజన్ టిఎన్జిఓఎస్ కాలనీ 'డి' బ్లాక్ రాపర్తి నగర్‌లో సైడ్ డ్రైనేజీ కోసం సుమారు రూ.50 లక్షలు డ్రైనేజీలో పోశారు.. లక్షలాది రూపాయలు విచ్చించి నిర్మిస్తున్న సైడ్ డ్రైనేజీలు అలంకారప్రాయంగా మారుతున్నాయి.. కాంట్రాక్టర్, అధికారుల నిర్లక్ష్యం కారణంగా నాసిరకం (మిగతా 2లో...)

## విద్యుత్ శాఖలో కాంట్రాక్టర్ల హవా..

- అధికారుల పర్యవేక్షణ ఎక్కడ?
- సెలవు దినాల్లో అనుమతులు లేకుండానే విద్యుత్ పనులపై విమర్శలు

మేడ్చల్ మే 28 (పీపుల్స్ డైరీ) : పూడూరు – కిష్టాపూర్ డివిజన్ పరిధిలో విద్యుత్ శాఖ పనుల్లో కాంట్రాక్టర్ల జోక్యం పెరిగిందనే ఆరోపణలు స్థానికంగా చర్చనీయాంశంగా మారాయి. ప్రభుత్వ నిబంధనలు, భద్రతా ప్రమాణాలు పక్కన పెట్టి కాంట్రాక్టర్లు ఇష్టారాజ్యంగా వ్యవహరిస్తున్నారనే విమర్శలు వెల్లువెత్తుతున్నాయి. ముఖ్యంగా ఎలాంటి అనుమతులు లేని షెడ్లకు విద్యుత్ కనెక్షన్లు అందిస్తున్నారని స్థానిక ప్రజలు ఆరోపిస్తున్నారు. కరెంటుపోయి సామాన్యులు ఇబ్బందులు పడుతున్న రానివారు సెలవు దినం నాడు బడా బాబులకు విద్యుత్ కనెక్షన్ ఇవ్వడానికి ఎలా వచ్చారని స్థానికులు ప్రశ్నిస్తున్నారు. సామాన్యులకు ఒక పద్ధతి బడా బాబులకు ఒక పద్ధతి అని నిరూపిస్తున్నారని తెలిపారు. స్థానికుల కథనం ప్రకారం.... విద్యుత్ శాఖ అధికారుల అనుమతులు లేకుండానే సెలవు దినాల్లో విద్యుత్ పనులు నిర్వహిస్తున్నారని ఆరోపిస్తున్నారు.

(మిగతా 2లో...)

## విచిత్ర వాతావరణం

- తెలంగాణలో ప్రకృతి విలయతాండవం
- అకాల వర్షాలతో అన్నదాతకు కష్టాలు
- ఎండల తీవ్రతతో పిట్టల్లా రాలుతున్న జనం
- ఓ వైపు వానలు.. మరోవైపు ఎండలు..
- ఈనెల 31వరకు హీట్‌వేవ్...



2వ పేజీలో..



## సిద్ధరామయ్య 'రాజీ'నామా..

- కర్ణాటకలో అధికార మార్పిడి
- కొత్త సీఎంగా డీకే త్వరలో ప్రమాణస్వీకారం


పీపుల్స్‌డైరీ–బెంగళూరు : కర్ణాటకలో రాజకీయ సమీకరణాలు శరవేగంగా మారిపోయాయి. గత కొంతకాలంగా ఊగిసలాడుతున్న నాయకత్వ మార్పు ఎట్టకేలకు ఖరారైంది. సీఎం పదవికి సిద్ధరామయ్య రాజీనామా చేశారు. దీంతో మూడేళ్ల సిద్ధరామయ్య ప్రభుత్వానికి తెరపడగా.. కొత్త ముఖ్యమంత్రిగా డిప్యూటీ సీఎం, కేపీసీసీ అధ్యక్షుడు డీకే శివకుమార్ పగ్గాలు చేపట్టడం దాదాపు ఖాయమైంది. శుక్రవారం సీఎల్పీ భేటీ జరగనుంది. సీఎల్పీ నేతగా డీకే శివకుమార్ ను ఎన్నుకోనున్నారు. గురువారం ఉదయం బెంగళూరులోని ముఖ్యమంత్రి అధికారిక నివాసంలో (మిగతా 2లో...)

## డేంజర్‌లో హైదరాబాద్ యువత



2వ పేజీలో..

- చిన్న వయస్సులోనే బీపీ, గుండెజబ్బులు
- ప్యాకేజ్డ్, జంక్ ఫుడ్స్‌తో వేగంగా అనారోగ్య సమస్యలు
- రుచి, తక్కువ ధరకు లభిస్తుండడంతో ఆరగిస్తున్న పిల్లలు, యువత
- మంచి ఆహార అలవాట్లపై అవగాహన పెంచాలి...



## భారత్‌లో రైతులపై ఎరువుల ధరల పిడుగు

- మధ్యప్రాచ్యం అస్థిరతలే కారణం
- పంటల ఉత్పత్తిపై ప్రభావం పడే ఛాన్స్

పీపుల్స్‌డైరీ–న్యూఢిల్లీ : ప్రపంచ రాజకీయాల్లో ఇరాన్–ఇజ్రాయిల్ మధ్య ఉద్రిక్తతలు మరింత తీవ్రరూపం దాల్చడంతో, అమెరికా కూడా ప్రత్యక్షంగా పాల్గొనడం వల్ల మధ్యప్రాచ్యం అస్థిరతకు గురవుతోంది. ఈ యుద్ధం వాణిజ్యం, ఇంధన ధరలు, రసాయనాల సప్లై చెయిన్ ను తీవ్రంగా ప్రభావితం చేస్తోంది. దీని ప్రత్యక్ష ప్రభావం భారతీయ రైతులపై పడుతోంది. ముఖ్యంగా ఎరువుల ధరలు భారీగా పెరిగి రైతాంగాన్ని తీవ్ర ఆందోళనకు గురి చేస్తున్నాయి. ఎరువుల ఉత్పత్తికి ముడి పదార్థాలైన నైట్రోజన్, ఫాస్ఫేట్, పొటాష్ మరియు నేచురల్ గ్యాస్ ధరలు ఈ యుద్ధం కారణంగా పెరిగాయి. ఇరాన్ ప్రపంచంలో ప్రధాన యూరియా ఎగుమతిదారు (మిగతా 2లో...)

పీపుల్స్‌డైరీ
కరీంనగర్
శుక్రవారం, 29 మే 2026
సంపుటి : 18, సంచిక : 88


# నిధులు డ్రైనేజీ పాలు!

(మొదటి పేజీ తరువాయి)

పనులతో సైడ్ డ్రైనేజీలు నిర్మిస్తుండడంతో సరైన పర్యవేక్షణ లేకపోవడంతో కాంట్రాక్టర్లు నాణ్యత లేని పనులతో చేతులు దులుపుకుంటున్నారని స్థానికులు తీవ్ర ఆగ్రహం వ్యక్తం చేస్తున్నారు..

**లక్షలు ఖర్చు.. నాసిరకం పనులు..!**

ఖమ్మం నగరం రాపర్తి నగర్ టీఎన్జీవోఎస్ కాలనీ 'డి' బ్లాక్ లో అభివృద్ధి పేరిట లక్షల రూపాయలతో చేపడుతున్న సైడ్ డ్రైనేజీ నిర్మాణాలు అట్టడుగు స్థాయికి పడిపోయాయి. సరైన పర్యవేక్షణ లోపించడంతో కాంట్రాక్టర్ నాసిరకమైన మెటీరియల్ ను వాడుతూ ఇష్టరాజ్యంగా పనులు చేస్తున్నాడు. దీని ఫలితంగా నిర్మాణాలన్నీ ప్రారంభంలోనే పగుళ్లు వచ్చి శిధిలావస్థకు చేరుకుంటున్నాయి.

**ప్రజాధనం వృథా..**

ఇటీవల కాలంలో సుమారు 50 లక్షల రూపాయలతో ఈ డ్రైనేజీ పనులను మంజూరు చేశారు. అయితే, క్యూరింగ్ సరిగ్గా చేయకపోవడం, నాణ్యత లేని ఇసుక, సిమెంట్ వాడటంతో డ్రైనేజీ గోడలు బలహీనంగా మారాయి. కొన్ని ప్రాంతాల్లో కాలువలు పూర్తి కాకముందే మట్టి కూరుకుపోతోంది. డ్రైనేజీల నిర్మాణంలో సరైన 'స్లోప్' (వాలు) లేకపోవడం వల్ల మురుగునీరు ఎక్కడికక్కడ నిలిచిపోయి దుర్వాసన వస్తోంది.

**-తుక్కుమయమైన కప్పులు/స్లాబులు**

డ్రైనేజీలపై వేస్తున్న స్లాబులు సైతం బలహీనంగా ఉండడంతో, వాటిపై నడవాలన్నా జనం భయపడే పరిస్థితి నెలకొంది. ఇప్పటికే పలుచోట్ల స్లాబులు విరిగిపోయాయి.. ఈ అస్తవ్యస్త నిర్మాణాల వల్ల వర్షం పడితే మురుగునీరు రోడ్లపైకి పొంగిపొర్లుతోంది. దోమలు విపరీతంగా పెరిగిపోయి ప్రజలు అంటువ్యాధుల బారిన పడే ప్రమాదం ఏర్పడుతుంది..

**-అధికారుల నిర్లక్ష్యం..?**

ఈ అక్రమాలపై స్థానికులు పలుమార్లు సంబంధిత అధికారులకు ఫిర్యాదు చేసినా స్పందన కరువైంది. ఇప్పటికైనా ఉన్నతాధికారులు క్షేత్రస్థాయిలో విచారణ జరిపి, నాసిరకం పనులు చేసిన కాంట్రాక్టర్ పై కఠిన చర్యలు తీసుకోవాలని, పనులను తిరిగి నాణ్యతతో నిర్మించాలని ప్రజలు డిమాండ్ చేస్తున్నారు. ఇప్పటికైనా సంబంధిత ఖమ్మం కార్పొరేషన్ అధికారులు, ఇంజనీరింగ్ విభాగం అధికారులు స్పందించి... నాసిరకం పనులపై విచారణ జరపాలని ప్రమాదకరంగా ఉన్న నిర్మాణాలను తొలగించి, నాణ్యతా ప్రమాణాలతో కొత్త డ్రైనేజీలు నిర్మించాలని కోరుతున్నారు.






# విద్యుత్ శాఖలో కాంట్రాక్టర్ల హవా..

(మొదటి పేజీ తరువాయి)




ప్రైవేట్ సిబ్బందితో ఇలాంటి అనుమతులు లేకుండా ట్రాన్స్ఫారం సరఫరా నిలిపివేసి నూతన కలెక్షన్ ఇస్తున్నారని చెబుతున్నారు. ఈ ప్రక్రియ మొత్తం అధికారిక పర్యవేక్షణ లేకుండానే సాగుతుందనే అనుమానాలు వ్యక్తమవుతున్నాయి. మధ్యాహ్నం కరెంటు నిలిపివేతపై ప్రశ్నించిన ప్రజలు విద్యుత్ సరఫరాను మధ్యాహ్న సమయంలో నిలిపివేసి పనులు చేపట్టడంపై స్థానికులు అభ్యంతరం వ్యక్తం చేశారు. ఎలాంటి ముందస్తు సమాచారం లేకుండా కరెంటు నిలిపివేయడంతో ప్రజలు తీవ్ర ఇబ్బందులు ఎదుర్కొన్నారని చెబుతున్నారు. ఈ విషయంపై ప్రశ్నించిన వారిపై కాంట్రాక్టర్ సుభాష్ దురుసుగా ప్రవర్తించాడని ప్రజల ఆరోపిస్తున్నారు. ప్రజలకు సమాచారం ఇవ్వకుండా కరెంటు నిలిపివేయడం ఎంతవరకు సమంజసం? అధికారుల అనుమతి లేకుండా పనులు ఎలా జరుగుతున్నాయి?" అంటూ స్థానికులు ప్రశ్నిస్తున్నారు. భద్రతా ప్రమాణాలపై ఆందోళన విద్యుత్ శాఖ పనులు అత్యంత ప్రమాదకరమైనవి కావడంతో ప్రతి దశలో భద్రతా ప్రమాణాలు కచ్చితంగా పాటించాల్సిన అవసరం ఉంది. అయితే ప్రస్తుతం జరుగుతున్న పనుల్లో నిబంధనలు పాటించడం లేదని స్థానికులు ఆరోపిస్తున్నారు. సరైన సాంకేతిక పర్యవేక్షణ లేకుండా విద్యుత్ స్తంభాలు ఏర్పాటు చేయడం, కనెక్షన్లు ఇవ్వడం వల్ల భవిష్యత్తులో ప్రమాదాలు సంభవించే అవకాశం ఉందని ప్రజలు ఆందోళన వ్యక్తం చేస్తున్నారు.

**అధికారుల మౌనం ఎందుకు?**

విద్యుత్ శాఖకు సంబంధించిన పనులు అధికారుల పర్యవేక్షణలో జరగాల్సి ఉండగా, కాంట్రాక్టర్ల ఆధీనంలో వ్యవహారాలు సాగుతున్నాయనే విమర్శలు వినిపిస్తున్నాయి. సెలవు దినాలను అవకాశంగా తీసుకుని అనుమతులు లేకుండా పనులు నిర్వహిస్తున్నారనే ఆరోపణలు రావడం శాఖ పనితీరుపై అనేక ప్రశ్నలు లేవనెత్తుతోంది.

ఈ వ్యవహారంపై ఉన్నతాధికారులు వెంటనే స్పందించి విచారణ చేపట్టాలని స్థానిక ప్రజలు డిమాండ్ చేస్తున్నారు. అనుమతులు లేకుండా నిర్వహించిన పనులపై పూర్తి స్థాయి దర్యాప్తు చేసి, నిబంధనలు ఉల్లంఘించిన వారిపై కఠిన చర్యలు తీసుకోవాలని కోరుతున్నారు.

# విచిత్ర వాతావరణం

- **తెలంగాణలో ప్రకృతి విలయతాండవం**
- **అకాల వర్షాలతో అన్నదాతకు కష్టాలు**
- **ఎండల తీవ్రతతో పిట్టల్లా రాలుతున్న జనం**
- **ఓ వైపు వానలు.. మరోవైపు ఎండలు..**
- **ఈనెల 31వరకు హీట్‌వేవ్...**

**పీపుల్స్‌డైరీ-హైదరాబాద్ :** తెలంగాణలో ప్రస్తుతం విభిన్న వాతావరణ పరిస్థితులు నెలకొన్నాయి. ఒకవైపు భానుడు నిప్పులు చెరుగుతుంటే.. మరోవైపు అకాల వర్షాలు రైతాంగాన్ని కోలుకోలేని దెబ్బ తీస్తున్నాయి. రాష్ట్రవ్యాప్తంగా ఎండదెబ్బతో పదుల సంఖ్యలో జనం పిట్టల్లా రాలుతుండగా, మరోవైపు గాలిధుమారం, అకాల వర్షాలు తీరని నష్టాన్ని కలిగిస్తున్నాయి. ఆరుగాలం శ్రమించి పండించిన ధాన్యాన్ని అమ్ముకోవడానికి కొనుగోలు కేంద్రానికి తెచ్చిన సిద్దిపేట జిల్లాకు చెందిన రైతు కృష్ణారెడ్డి ధాన్యం కుప్పల వద్ద కాపలా ఉంటూ వడదెబ్బకు గురయ్యారు. ఐదు రోజుల పాటు మృత్యువుతో పోరాడి బుధవారం మరణించారు. ఇలాంటి ఘటనలు రాష్ట్రవ్యాప్తంగా అన్నదాతలను కలచివేస్తున్నాయి. మరోవైపు, అకాల వర్షాలు అన్నదాతల ఆశలపై నీళ్లు చల్లాయి. మంగళవారం అర్ధరాత్రి నుంచి బుధవారం తెల్లవారుజాము వరకు కురిసిన భారీ వర్షం రాష్ట్రంలోని పలు జిల్లాలను అతలాకుతలం చేసింది. మెదక్, సంగారెడ్డి, సిద్దిపేట, యాదాద్రి-భువనగిరి, కరీంనగర్, జగిత్యాల, పెద్దపల్లి, మహబూబ్‌నగర్ జిల్లాల్లో వర్షం తీవ్రత అధికంగా ఉంది. కొనుగోలు కేంద్రాల్లో నిల్వ ఉంచిన ధాన్యం కుప్పలు నీట మునిగాయి. ధాన్యం తడవకుండా కాపాడుకునేందుకు రైతులు టార్పాలిన్లు కప్పే ప్రయత్నం చేసినా ఫలితం లేకుండా పోయింది. చాలా కేంద్రాల్లో తగినన్ని టార్పాలిన్లు లేకపోవడం, మరికొన్ని కేంద్రాలు లోతట్టు ప్రాంతాల్లో ఏర్పాటు చేయడం వల్ల వరద నీరు నేరుగా ధాన్యం సంచుల్లోకి చేరింది. దీంతో ధాన్యం రంగు మారిపోవడం, మొలకలు రావడం వంటి సమస్యలతో రైతులు తీవ్ర నష్టాన్ని చూడాల్సి వచ్చింది.

వాతావరణ పరిస్థితులపై వాతావరణ శాఖ జారీ చేసిన హెచ్చరికలు మరింత ఆందోళన కలిగిస్తున్నాయి. వర్షాల కారణంగా గత రెండు రోజులుగా ఎండల నుంచి కొంత ఉపశమనం లభించినప్పటికీ.. నేటి నుంచి పరిస్థితి మళ్ళీ మొదటికి రానుంది. రాష్ట్రంలో పవర్‌ఫుల్ హీట్‌వేవ్ ప్రారంభం కాబోతున్నాయి. గత వారం నమోదైన 45 నుంచి 47 డిగ్రీల గరిష్ట ఉష్ణోగ్రతలు మే 31 వరకు కొనసాగే అవకాశం ఉందని వాతావరణశాఖ నిపుణులు హెచ్చరిస్తున్నారు. అంటే మరో నాలుగు రోజుల పాటు తెలంగాణ నిప్పుల కొలిమిలా మారనుంది. రాబోయే నాలుగు రోజుల వడగాల్పుల దృష్ట్యా సామాన్య ప్రజలు మధ్యాహ్నం 12 గంటల నుంచి సాయంత్రం 4 గంటల వరకు బయటకు రాకూడదని, వడదెబ్బ తగలకుండా తగిన జాగ్రత్తలు తీసుకోవాలని వైద్య నిపుణులు సూచిస్తున్నారు.



## భూరక్షణ సమితి ఉమ్మడి వరంగల్ జిల్లా

# అధ్యక్షులుగా నత్తి కోర్నేల్ నియామకం



- **అసైన్డ్ భూములకు పూర్తి యాజమాన్య హక్కులు కల్పించాలి : రాష్ట్ర వ్యవస్థాపక అధ్యక్షులు బుగ్గ మైసన్న**



హనుమకొండ, మే 28 (పీపుల్స్‌డైరీ) : తెలంగాణ భూ రక్షణ సమితి ఉమ్మడి వరంగల్ జిల్లా అధ్యక్షులుగా దళిత రత్న నత్తి కోర్నేల్ నియమితులయ్యారు. గురువారం రోజున నత్తి కోర్నేల్ అధ్యక్షతన భూ రక్షణ సమితి ముఖ్య సమావేశం హనుమకొండ హంటర్ రోడ్ లోని ప్రైవేట్ ఫంక్షన్ హాల్ లో కార్యక్రమం నిర్వహించారు. ఈ కార్యక్రమానికి భూ రక్షణ సమితి రాష్ట్ర వ్యవస్థాపక అధ్యక్షులు బుగ్గ మైసన్న ముఖ్య అతిథిగా హాజరై, ఉమ్మడి వరంగల్ జిల్లా పరిధిలోని నూతన కమిటీలను అధికారికంగా ప్రకటించారు.

ఈ సందర్భంగా బుగ్గ మైసన్న మాట్లాడుతూ.. రాష్ట్రంలో దశాబ్దాలుగా అసైన్డ్ భూములను నమ్ముకుని సాగు చేసుకుంటున్న నిరుపేద, దళిత, వెనుకబడిన వర్గాల రైతులకు ప్రభుత్వం పూర్తి యాజమాన్య హక్కులు కల్పించాలని డిమాండ్ చేశారు. ఈ భూములపై హక్కులు లేకపోవడం వల్ల రైతులు ఆర్థికంగా నష్టపోతున్నారని, ప్రభుత్వం తక్షణమే స్పందించి అసైన్డ్ భూముల కొనుగోలు, అమ్మకాలకు చట్టబద్ధమైన అనుమతులు ఇవ్వాలని కోరారు. నూతన కమిటీల వివరాలను వారు తెలిపారు. ఉమ్మడి వరంగల్ జిల్లా పరిధిలోని వివిధ జిల్లాలకు నూతన అధ్యక్షులను ఈ క్రింది విధంగా నియమించారు. ఉమ్మడి వరంగల్ జిల్లా అధ్యక్షులు నత్తి కోర్నేల్, వరంగల్ జిల్లా అధ్యక్షుడు కందికట్ల రాజయ్య, హన్మకొండ జిల్లా అధ్యక్షుడు పాముల రమేష్, జనగామ జిల్లా అధ్యక్షుడు మిద్దెపాక మహేందర్, మహబూబాబాద్ జిల్లా అధ్యక్షుడు పందుల సారన్న, జయశంకర్ భూపాలపల్లి జిల్లా అధ్యక్షుడు మంద సాంబయ్య, ములుగు జిల్లా అధ్యక్షుడు పెండేల సుందర్, రాష్ట్ర వైస్ చైర్మన్ అర్షం అశోక్ నియమించారు. ఈ సమావేశంలో భూ రక్షణ సమితి రాష్ట్ర ఉపాధ్యక్షులు మిద్దెపాక సిద్దులు, ఎస్సీ, ఎస్టీ అట్రా సిటీ చైర్మన్ దళిత రత్న డబ్బేట రమేష్, ఉమ్మడి జిల్లా నలుమూలల నుండి వచ్చిన అసైన్డ్ భూముల రైతులు పెద్ద సంఖ్యలో పాల్గొని నూతన కమిటీ సభ్యులకు అభినందనలు తెలిపారు. ప్రభుత్వం తమ డిమాండ్లను పరిష్కరించే వరకు భూ రక్షణ సమితి ఆధ్వర్యంలో పోరాటాన్ని ఉధృతం చేస్తామని ఈ సందర్భంగా కమిటీ ప్రతినిధులు స్పష్టం చేశారు.

# విప్లవాత్మక మార్పు దిశగా...

(మొదటి పేజీ తరువాయి)

ప్రభుత్వ పాఠశాలల్లోనే అన్ని వసతులతో కూడిన ప్రాథమిక విద్యను అందుబాటులోకి తీసుకురావడం ఈ నిర్ణయం వెనుక ఉన్న ప్రధాన ఉద్దేశం.

ప్రభుత్వం కొత్తగా అనుమతించిన ఈ 2,769 స్కూళ్లను రెండు ప్రధాన రీజియన్లుగా విభజించారు. ఇందులో క్యూర్ రీజియన్ పరిధిలో 529 విభాగాలు, నాన్ క్యూర్ రీజియన్ పరిధిలో 2,240 విభాగాలు ఉన్నాయి. ఈ ప్రీ-ప్రైమరీ విభాగాలను తక్షణమే ప్రారంభించేందుకు వీలుగా అన్ని జిల్లాల కలెక్టర్లు, విద్యాశాఖాధికారులు తగిన చర్యలు తీసుకోవాలని విద్యాశాఖ ఉన్నత స్థాయి ఆదేశాలు జారీ చేసింది. ఈ విభాగాల నిర్వహణ కేవలం భవనాలకే పరిమితం కాకుండా.. అత్యంత నైపుణ్యం కలిగిన సిబ్బందితో నడవాలని ప్రభుత్వం భావిస్తోంది. ఇందుకోసం వేతన ప్రాతిపదికన ప్రీ-ప్రైమరీ ఇన్‌స్ట్రక్టర్లను, చిన్నారుల సంరక్షణ కోసం ఆయాలను నియమించే బాధ్యతను జిల్లా కలెక్టర్లకు అప్పగించారు. దీనివల్ల స్థానికంగా ఉండే అర్హులైన వారికి ఉపాధి లభించడంతో పాటు పాఠశాలల పర్యవేక్షణ కూడా సమర్థవంతంగా జరుగుతుంది.

ప్రీ-ప్రైమరీ తరగతులకు వచ్చే చిన్నారులు అంటే మూడు నుండి ఐదు ఏళ్ల లోపు వారు కాబట్టి.. వారికి ఆహ్లాదకరమైన, ఆకర్షణీయమైన వాతావరణం కల్పించడం అత్యవసరం. ఇందుకోసం ప్రభుత్వం భారీగా నిధులు కేటాయించింది. ఎంపిక చేసిన ప్రతి పాఠశాలకు రూ. లక్ష చొప్పున మౌలిక వసతుల కల్పన కోసం మంజూరు చేయనుంది. ఈ నిధులతో తరగతి గదులను ఆధునీకరించనున్నారు. గోడలపై రంగురంగుల వాల్ పెయింటింగ్స్, పిల్లలకు సరిపోయే చిన్న తరహా బెంచీలు, బ్లాక్ బోర్డులు, విద్యా సంబంధిత ఆట వస్తువులు, చార్టులను ఏర్పాటు చేస్తారు. కేవలం పాఠాలు చెప్పడమే కాకుండా.. ఆటపాటల ద్వారా విద్యాబోధన చేసేలా పాఠ్యాంశాలను కూడా రూపొందించారు.

# మారనున్న హైదరాబాద్ ముఖచిత్రం

(మొదటి పేజీ తరువాయి)

అధికారులు భావిస్తున్నారు. అనంతరం దీనిని నెహ్రూ జూలాజికల్ పార్క్ వరకు పొడిగించే అవకాశాలను కూడా పరిశీలిస్తున్నారు. మొత్తం 6 కిలోమీటర్ల మేర ప్రయాణికులకు అద్భుతమైన ఏరియల్ వ్యూ అనుభూతిని అందించనుంది. అంతేకాకుండా ట్యాంక్‌బండ్ నుంచి సంజీవయ్య పార్క్ వరకు, అలాగే ఐటీ కారిడార్లలో ట్రాఫిక్ అధికంగా ఉండే ప్రాంతాల్లో కూడా రోప్‌వేలను ప్రవేశపెట్టే అవకాశాలను అధ్యయనం చేస్తున్నారు. మెట్రో స్టేషన్లు, రైల్వే స్టేషన్ల నుంచి సమీప వాణిజ్య సముదాయాలకు లాస్ట్ మైల్ కనెక్టివిటీగా ఇవి ఎంతో ఉపయోగపడనున్నాయి. ఈ ప్రాజెక్టును ప్రభుత్వ-ప్రైవేటు భాగస్వామ్య పద్ధతిలో అమలు చేయాలని నిర్ణయించారు. దీనివల్ల ప్రభుత్వంపై భారీ ఆర్థిక భారం పడకుండా ఉంటుంది. అయితే ప్రైవేటు ఆస్తుల మీదుగా రోప్‌వే మార్గాలు వెళ్లే సందర్భంలో పరిహారం అంశాలపై పాలసీలో మార్పులు అవసరమని అధికారులు ప్రభుత్వానికి ప్రతిపాదనలు పంపారు. ఇప్పటికే ఆర్కియాలజికల్ సర్వే ఆఫ్ ఇండియా, రక్షణ శాఖల నుంచి అనుమతులు పొందేందుకు ప్రక్రియ కొనసాగుతోంది. అన్ని అనుమతులు లభిస్తే హైదరాబాద్‌లో త్వరలోనే స్కై ట్రాన్స్‌పోర్ట్ సేవలు అందుబాటులోకి వచ్చే అవకాశముంది.

# సిద్ధరామయ్య 'రాజీనామా..

(మొదటి పేజీ తరువాయి)

ఒక కీలక పరిణామం చోటుచేసుకుంది. క్యాబినెట్ సహచరులతో సిద్ధరామయ్య ఏర్పాటు చేసిన బ్రేక్ ఫాస్ట్ మీటింగ్ కాస్తా ఆయన వీడ్కోలు సమావేశంగా మారిపోయింది. ఈ సమావేశంలో సిద్ధరామయ్య తాను ముఖ్యమంత్రి పదవి నుంచి తప్పుకుంటున్నట్లు అధికారికంగా ప్రకటించారు. ఈ బ్రేక్‌ఫాస్ట్ మీటింగ్‌లో కాబోయే సీఎం డీకే శివకుమార్‌తో పాటు మంత్రులందరూ పాల్గొన్నారు. జాతీయ రాజకీయాల్లోకి ప్రవేశించి, రాష్ట్ర పగ్గాలను డీకే శివకుమార్‌కు అప్పగించాలని కాంగ్రెస్ హైకమాండ్ తనను కోరినట్లు సిద్ధరామయ్య భావోద్వేగంగా మంత్రులు, ఎమ్మెల్యేలకు వివరించారు. ఈ సందర్భంగా డీకే శివకుమార్.. సిద్ధరామయ్యను హత్తుకుని, ఆయన పాదాలకు నమస్కరించి ఆశీస్సులు తీసుకోవడం గమనార్హం.

**రాహుల్ గాంధీ సందేశంతోనే..**

మంగళవారం కాంగ్రెస్ అధిష్టానం సిద్ధరామయ్య, డీకే శివకుమార్‌లను అత్యవసరంగా ఢిల్లీకి పిలిపించింది. కాంగ్రెస్ ప్రధాన కార్యాలయంలో రాహుల్ గాంధీ, ఏఐసీసీ అధ్యక్షుడు మల్లికార్జున్ ఖర్గే, కేసీ వేణుగోపాల్, రణదీప్ సింగ్ సుర్జేవాలాలతో జరిగిన వరుస సమావేశాల్లోనే ఈ అధికార మార్పిడి ఫార్ములా ఖరారైంది. రాహుల్ గాంధీ నుంచి నేరుగా సందేశం రావడంతోనే సిద్ధరామయ్య ఈ నిర్ణయం తీసుకున్నట్లు తెలుస్తోంది. గతంలో కూడా రాహుల్ గాంధీ చెబితే తాను నిమిషాల్లో పదవి నుంచి తప్పుకుంటానని సిద్ధరామయ్య పదేపదే ప్రకటించారు. అధిష్టానానికి ఇచ్చిన మాట ప్రకారమే ఆయన ఇప్పుడు గౌరవప్రదంగా తప్పుకుంటున్నారు.

# డేంజర్‌లో హైదరాబాద్ యువత

- చిన్న వయస్సులోనే బీపీ, గుండెజబ్బులు?
- ప్యాకేజ్డ్, జంక్ ఫుడ్స్‌తో వేగంగా అనారోగ్య సమస్యలు

పీపుల్స్‌డైరీ-హైదరాబాద్ : ప్యాకేజ్డ్, జంక్ ఫుడ్స్ ఎక్కువగా తినడం వల్ల హైదరాబాద్ నగరంలోని యువతలో రక్తపోటు సమస్యలు వేగంగా పెరుగుతున్నట్లు ఒక తాజా అధ్యయనంలో తేలింది. హైదరాబాద్‌కు చెందిన ప్రసిద్ధ 'ఐసీఎంఆర్-నేషనల్ ఇన్‌స్టిట్యూట్ ఆఫ్ న్యూట్రిషన్' శాస్త్రవేత్తలు ఈ సంచలన పరిశోధనకు నేతృత్వం వహించారు. ఉప్పు, కొవ్వు పదార్థాలు ఎక్కువగా ఉండే ప్రాసెస్డ్ ఫుడ్స్ తినే విద్యార్థుల్లో ఇతరుల కంటే బీపీ వచ్చే అవకాశం మూడు రెట్లు ఎక్కువగా ఉందని శాస్త్రవేత్తలు గుర్తించారు. పరిశోధకులు నగరంలోని వివిధ కాలేజీలకు చెందిన 18 నుండి 24 ఏళ్ల లోపు వయసున్న 311 మంది అండర్ గ్రాడ్యుయేట్ విద్యార్థుల ఆహార అలవాట్లు, వారి రక్తపోటును పరిశీలించారు. ఈ సర్వేలో పాల్గొన్న వారిలో దాదాపు 12.5 శాతం మంది యువత అప్పుడే అధిక రక్తపోటు సమస్యతో బాధపడుతున్నట్లు తేలింది. యువత ఎక్కువగా ఇష్టపడే బిస్కెట్లు, చాక్లెట్లు, ప్యాక్ చేసిన చిప్స్, బ్రెడ్ ఉత్పత్తులు, కూల్‌డ్రింక్స్, ఇన్‌స్టంట్ ఫుడ్స్ వంటి 24 రకాల ఆహార పదార్థాలపై ఈ పరిశోధన సాగింది. కేవలం రుచి, తక్కువ ధరకే లభించడం వల్లే యువత వీటి వైపు మొగ్గు చూపుతున్నట్లు తేలింది. ఈ పరిశోధన వివరాలు 'న్యూట్రియెంట్స్' అనే అంతర్జాతీయ జర్నల్‌లో ప్రచురితమయ్యాయి. ఇంత చిన్న వయసులోనే బీపీ రావడం భవిష్యత్తులో గుండె జబ్బుల ముప్పును పెంచుతుందని పరిశోధకులు ఆందోళన వ్యక్తం చేస్తున్నారు. చిన్న వయసులో తీసుకునే ఆహార నిర్ణయాలే భవిష్యత్తులో వారి గుండె ఆరోగ్యాన్ని శాసిస్తాయని, కాలేజీల్లో మంచి ఆహార అలవాట్లను ప్రోత్సహించాలని నిపుణులు సూచిస్తున్నారు.

# భారత్‌లో రైతులపై ఎరువుల ధరల పిడుగు

(మొదటి పేజీ తరువాయి)

దేశాల్లో ఒకటి. యుద్ధం కారణంగా ఇరాన్ నుంచి ఎగుమతులు తగ్గడం, హార్ముజ్ జలసంధి దగ్గర షిప్పింగ్ మార్గాలు అంతరాయం కలగడం వల్ల సప్లై చైన్ దెబ్బతిన్నది.

ఎరువుల దిగుమతులపై ఆధారపడిన భారత్ అమెరికా-ఇజ్రాయిల్ కూటమి ఇరాన్ మీద ఆర్థిక ఆంక్షలు మరింత కఠినం చేయడంతో ఎరువుల ఉత్పత్తి మరియు రవాణా ఖర్చులు భారీగా పెరిగాయి. భారతదేశం ఎరువులలో భారీగా దిగుమతులపై ఆధారపడుతుంది. గత సంవత్సరాలతో పోలిస్తే ప్రస్తుతం యూరియా ధర టన్నుకు రూ.8,000 నుంచి రూ.12,000 వరకు పెరిగింది. డీఏపీ, ఎంఓపీ వంటి కాంప్లెక్స్ ఎరువుల ధరలు కూడా 25-40 శాతం వృద్ధి చెందాయి. విపరీతంగా పెరిగిన ఎరువుల ధరలు రైతులు ఖరీదైన ఎరువులు కొనుగోలు చేయలేకపోవడంతో పంటలు సరిగా పండకపోవడం, దిగుబడి తగ్గడం వంటి సమస్యలు తలెత్తుతున్నాయి. పెట్రోలియం ధరలు పెరగడం కూడా ఎరువుల ధరల పెరుగుదలకు ప్రధాన కారణం. నేచురల్ గ్యాస్ ధరలు ఎగసిపడడంతో ఎరువుల ఉత్పత్తి యూనిట్ల ఖర్చు పెరిగింది. భారత ప్రభుత్వం ఎరువుల సబ్సిడీని పెంచినప్పటికీ, ఆర్థిక భారం ప్రభుత్వంపై పడుతోంది. రైతులు ఇప్పటికే అధిక వ్యవసాయ వ్యయంతో కష్టపడుతున్నారు.

పీపుల్స్ డైరీ

కరీంనగర్

శుక్రవారం, 29 మే 2026

సంపుటి : 18, సంచిక : 86




# పుష్కర కాంతులతో కాళేశ్వరం.. భక్తజన సందోహం



**భూపాలపల్లి మే 28 పీపుల్స్ డైరీ :** అంతర్వాహిని సరస్వతి పుష్కరాలతో కాళేశ్వరం సరికొత్త కాంతులీనుతోంది. కనీవిని ఎరగని స్థాయిలో భక్త జనం త్రివేణి సంగమంలో పుణ్య స్నానాలు ఆచరిస్తున్నారు. శతాబ్దాలుగా సరస్వతి నదికి పుష్కరాలు జరుపుకునే ఆనవాయితీకొనసాగుతున్నా అధికారికంగా మాత్రం ఇదే తొలిసారి కావడం విశేషం. అందుకే రాష్ట్ర ప్రభుత్వం ఈ సరస్వతి అంత్య పుష్కరాలకు అత్యంత ప్రాధాన్యత ఇచ్చి ఘనంగా నిర్వహణకు అన్ని ఏర్పాట్లు చేసింది. ఉత్తరాదిన ఉన్న ప్రయాగరాజ్ వద్ద మాత్రమే పుష్కరాలు నిర్వహించుకునే సాంప్రాదాయాన్ని రాష్ట్ర ప్రభుత్వం ఈ ఏడాది కాళేశ్వరంలో మొదలు పెట్టింది. దీంతో దేశంలో రెండో చోట సరస్వతి నది పుష్కరాలు నిర్వహించుకునే సాంప్రాదాయానికి కాళేశ్వరం త్రివేణి సంగమంలో శ్రీకారం చుట్టారు. కాళేశ్వరం సరస్వతి అంత్య పుష్కరాల్లో పవిత్ర పుణ్య స్నానాలు చేసేందుకు దేశం నలుమూలల నుండి భక్తులు పెద్ద సంఖ్యలో విచ్చేస్తున్నారు. పుష్కర స్నానాలకు రోజు రోజుకు భక్తుల సంఖ్య రెట్టింపు అవుతోంది. దీంతో కాళేశ్వరం త్రివేణి సంగమ తీరం అంతా భక్తులతో కిక్కిరిసిపోతోంది. వేకువ జాము నుండి మొదలు రాత్రి వరకూ నదీ తీరం సరికొత్త శోభను సంతరించుకుంది. ఓ వైపున కుటుంబ సభ్యులతో కలిసి పుణ్య స్నానాలు, మరో వైపున త్రివేణి సంగమానికి చీరె, సారె సమర్పించడం, నీటి పక్కన సైకత లింగాలకు పూజలు, వేద పండితుల మంత్రోచ్ఛారణలతో కాళేశ్వరం అంతా ఆధ్యాత్మికత శోభ ఉట్టిపడుతోంది. నది తీరంలో పూర్వీకులను స్మరించుకుంటూ పితృ తర్పణాలు చేసేందుకు భక్తులు మొగ్గు చూపుతున్నారు. సాధారణంగా తమ కుంటుంబ సభ్యులు చనిపోయిన రోజున అమశ్రాద్ధం నిర్వహించే తంతు కొనసాగిస్తుంటారు, కానీ పుష్కర నది తీరంలో తీర్థవిధి నిర్వహించుకునేందుకు ఎక్కువ ప్రాధాన్యత ఇస్తుంటుంది భారతీయ సాంప్రాదాయం. ఏటా తమ కుటుంబ సభ్యులకు తిథి కార్యం చేసినప్పుడు మూడు తరాలను తమ గోత్రీకులతో పాటు, చనిపోయిన బంధువులు, స్నేహితులను కూడా స్మరిస్తూ వారి పేరిట పిండ ప్రధానం చేయడం అత్యంత శ్రేయస్కరంగా భావిస్తుంటారు. ఇలాంటి ప్రతి అంశానికి ప్రాధాన్యత ఇచ్చే సంస్కృతి, సాంప్రాదాయలను పాటించేందుకు త్రివేణి సంగమానికి భక్తులు పెద్ద సంఖ్యలో పోటెత్తుతున్నారు. మే 21వ తేదీన ప్రారంభమైన సరస్వతి మత్య పుష్కరాలు జూన్ 1వ తేదీతో సరస్వతి అంత్య పుష్కరాల 12 రోజుల కార్యక్రమం ముగియనున్నందున 8వ రోజున కాళేశ్వరానికి భక్తుల సంఖ్య మరింత ఎక్కువగా పెరిగింది.

ఇకపోతే సరస్వతి పుష్కరాలకు కాళేశ్వరంలో అత్యంత హైలెట్ గా నిలుస్తోంది త్రివేణి సంగమంలో నిర్వహించే సరస్వతి నవరత్న మాలా హారతి హారతి కార్యక్రమం నిర్వహించేందుకు కాశీ నుండి పండితులను రప్పించారు. ప్రతి రోజు రాత్రి త్రివేణి సంగమ తీరాన విద్యుత్తు వెలుగుల మధ్య నిర్వహిస్తున్న హారతి భక్తులను విశేషంగా ఆకట్టుకుంటోంది. సమాచార పౌర సంబంధాల శాఖ ద్వారా ప్రతి రోజు జరిగే సరస్వతి నవరత్న మాలా హారతి కార్యక్రమం ప్రత్యక్ష ప్రసారం చేస్తోంది. ఈ హారతి కార్యక్రమాన్ని ప్రత్యక్షంగా వీక్షించలేని భక్తులు ఇంటి నుండే టీవీలు ద్వారా, సెల్ ఫోన్స్ ద్వారా ప్రత్యక్షంగా



తిలకించేందుకు రాష్ట్ర ప్రభుత్వం అవకాశం కల్పించింది. ప్రతి రోజు ప్రముఖులతో పాటు సాధారణ భక్తులు కూడా హారతిని వీక్షించేందుకు అవసరమైన ఏర్పాట్లు చేశారు. ప్రతి రోజు రాత్రి 45 నిమిషాలకు పైగా నిర్వహించే హారతి కార్యక్రమాన్ని వీక్షించి హారతి అనంతరం స్వస్థలాలకు తిరుగు ప్రయాణం అవుతున్నారంటే హారతి కార్యక్రమానికి ఎంతో ఆదరణ లభిస్తోంది. రాష్ట్ర భాషా సాంస్కృతిక శాఖ, సమాచార పౌర సంబంధాల శాఖ ద్వారా ఏర్పాటు చేసిన సాంస్కృతిక కార్యక్రమాలు భక్తులను విశేషముగా ఆకట్టుకుంటున్నాయి.

### యముడు, శివుడు

ప్రతి రోజు కాళేశ్వరం త్రివేణి సంగమంలో నిర్వహించే హారతి కార్యక్రమాన్ని గురువారం శ్రీ కాళేశ్వర ముక్తీశ్వర స్వామి సన్నిధిలో కాశీ పండితులు కర్పూర హారతి కార్యక్రమం నిర్వహించారు. గర్భాలయంలో నిర్వహించిన ఈ కార్యక్రమంతో కాళేశ్వరం ఆలయ ప్రాంగణమంతా హర హర మహాదేవ శంభో శంకర అంటూ స్వామి స్మరణ నినాదాలతో మారు మోగింది. స్వామి దర్శనానికి క్యూ లైన్లలో ఉన్న భక్తులు వీక్షించే అవకాశం కల్పించడంతో భక్తులు అత్యంత భక్తి శ్రద్దలతో వీక్షించి మంత్రముగ్ధులయ్యారు.

# విశ్వ విఖ్యాత నటసార్వాభౌముడి జయంతి

## మోరె ప్రభాకర్ ఆధ్వర్యంలో ఘనంగా నివాళ్ళు

**శంకరపట్నం మే:28 పీపుల్స్ డైరీ :** విశ్వవిఖ్యాత నటసార్వభౌముడు, తెలుగు జాతి ముద్దుబిడ్డ, ఉమ్మడి ఆంధ్రప్రదేశ్ మాజీ ముఖ్యమంత్రివర్యులు, తెలుగుదేశం పార్టీ వ్యవస్థాపక అధ్యక్షులు గౌరవ నీయులు శ్రీ నందమూరి తారక రామారావు గారి 103 వ జయంతి మరియు 2026 మహానాడు సందర్భంగా శంకరపట్నం మండల కేంద్రంలోని టీడీపీ జెండా గద్దె వద్ద మోరె ప్రభాకర్ గారి ఆధ్వర్యంలో N T R చిత్రపటానికి పూలతో ఘనంగా నివాళ్ళు అర్పించడం జరిగింది. తెలుగుదేశం పార్టీ,అడ్ హాక్ కమిటీ పార్లమెంట్ సభ్యులు మోరే ప్రభాకర్ అనంతరం మాట్లాడుతూ తెలుగు జాతి వైభవాన్ని దేశం నలుమూలల చాటి చెప్పిన ఘనత శ్రీ నందమూరి తారక రామారావు గారిదని, చిత్ర రంగానికి ఆయన ఎనలేని సేవ చేశారని అన్ని పాత్రలు పోషించి ప్రజల హృదయాలలో నిలిచిపోయారని, అనంతరం రాజకీయాలలో ప్రవేశించి బడుగు బలహీన



వర్గాల అభ్యున్నతికి కృషి చేశారని, రాజకీయాలలో ఆయన చేసిన మార్పుల వల్ల ఈరోజు బడుగు బలహీన వర్గాలు నాయకత్వ పటిమను ప్రదర్శిస్తున్నాయని తెలిపారు ఆయన వేసిన బాటలోనే తర్వాత వచ్చిన ప్రభుత్వాలన్నీ ఆయన పథకాలను కొనసాగిస్తున్నాయని తెలిపారు. నందమూరి తారక రామారావు, గారు తెలుగుదేశం పార్టీ స్థాపించి 9 నెలలకు అధికారం లోకి తీసుకు వచ్చిన ఘనత ఆయనది. N T R ముఖ్య మంత్రి అయన తరువాత రెండు రూపాలకు కిలో బియ్యం, పేద వాళ్ళ కు ఇండ్లు, వృద్దులకు పెంచాన్, పటేల్, పట్వారి వ్యవస్థ పై ఉక్కు పదం మోపిన నాయకుడు. రైతులకు భూమి శిస్తు నుండి విముక్తి కలిగించిన ఏకైక ముఖ్య మంత్రి. మహిళలకు సమానహక్కులు కలిగి ఉండేలా జీవో తీసుకొచ్చిన మహనీయులు. మహిళా సంఘాలకు ఋణలాతో పాటు సంక్షేమ పథకలు, చట్ట సభల్లో అధికారాలు తీసుకు వచ్చిన నాయకుడు అని కొనియాడారు. ఈ కార్యక్రమం లో టీడీపీ సీనియర్ నాయకులు బైరి తిరుపతి, షాబీర్, దాసారపు సాగర్,వీరమాల్లు బూర్ల కొమురయ్య, తో పాటు టీడీపీ నాయకులు పాలుగోన్నారు.

# రైతు సమస్యలను గాలికోదిలేసిన రాష్ట్ర ప్రభుత్వం

- రైతు గోస యాత్ర కాదు. బీజేపీ పార్టీ ప్రచార యాత్ర..
- కేంద్ర, రాష్ట్ర ప్రభుత్వాల వైఫల్యాల మధ్యలో రైతులు ఇబ్బందులు పడుతున్నారు..
- స్థానిక ఎమ్మెల్యేకు రిబ్బన్ కటింగ్ ల మీద ఉన్న శ్రద్ధ... పంట కొనుగోలు మీద లేదు.
- మాజీ ఎమ్మెల్యే గండ్ర వెంకట రమణా రెడ్డి ఫైర్...

**భూపాలపల్లి మే 28 పీపుల్స్ డైరీ :** కేంద్ర రాష్ట్ర ప్రభుత్వాలు రైతుల పట్ల వ్యవహరిస్తున్న తీరుపై భూపాలపల్లి మాజీ ఎమ్మెల్యే వెంకటరమణారెడ్డి ఆగ్రహం వ్యక్తం చేశారు. భూపాలపల్లి జిల్లా, బిఆర్ఎస్ పార్టీ జిల్లా కార్యాలయంలో ఏర్పాటు చేసిన విలేకరుల సమావేశంలో పాల్గొన్న మాజీ ఎమ్మెల్యే గండ్ర వెంకట రమణా రెడ్డి, మాట్లాడుతూ రాష్ట్రంలో రైతుల పరిస్థితి ఆగమాగం ఉంది. ప్రభుత్వ వైఫల్యాల మధ్య రైతులు ఇబ్బందులు పడుతున్నారు. కొనుగోలు కేంద్రాలలో ధాన్యం ఎగుమతి కాక, ఎగుమతి అయిన ధాన్యం దిగుమతి లేక రైతులు అరిగోస పడుతుంటే రాష్ట్ర ముఖ్యమంత్రి గాలిలో తిరుగుతున్నాడన్నారు. ముఖ్యమంత్రి స్వయాన ఆయన నియోజకవర్గం లో కూడా రైతులు రోడ్డు ఎక్కి నిరసన తెలిపే అద్వాన పరిస్థితి ఏర్పడింది అంటే ఒక్కసారి ప్రజలు ఆలోచించాలన్నారు ఇంకో రెండు మూడు రోజులో వర్షాలు పడే అవకాశం ఉంది అని వాతావరణ



శాఖ హెచ్చరిక చేస్తున్నప్పటికి రాష్ట్ర ప్రభుత్వం మాత్రం నిమ్మకు నీరెత్తనట్టు వ్యవహరిస్తుంది. వర్షాలు పడి ధాన్యం తడిచే పరిస్థితి ఏర్పడితే తడిసిన ప్రతి గింజను ప్రభుత్వమే కొనుగోలు చేయాలని డిమాండ్ చేస్తున్నామన్నారు. రైతు గోస – బీజేపీ భరోసా యాత్ర అని మొదలు పెట్టిన రాష్ట్ర బిజెపి నాయకత్వం మరీ వాళ్ళు రైతుల గోస చూడటానికి వచ్చినట్టు లేదు,బీజేపీ ప్రచారానికి వచ్చినట్టు హంగు ఆర్భాటాలు చేస్తున్నరు తప్పా రైతుల బాధ తీర్చేలా లేరన్నారు. ఇకనైన కేంద్ర రాష్ట్ర ప్రభుత్వాలు బాధ్యత తో వ్యవహారించాలని సూచించారు. అదే విదంగా రైతులకు విజ్ఞప్తి చేశారు. దయచేసి మీ యొక్క మక్క పంటలు, వరి కోసిన తరువాత మీ యొక్క పంట పొలాలు కాలపెట్టడం వల్ల పర్యావరణం తో పాటు మీ యొక్క ప్రాణాల మీదకు వస్తుంది కాబట్టి పంట పొలాలను దగ్ధం చేయవద్దని విజ్ఞప్తి చేస్తూ పర్యావరణాన్ని రక్షించే బాధ్యత మనందరిది. అధికారులు ఈ వేసవి కాలంలో ఇప్పటికే కొన్ని గ్రామాలల్లో మంచినీటి సమస్యలు తలేతున్నాయి కాబట్టి వాటిని పరిష్కారం కొరకు ప్రణాళిక సిద్ధం చేసుకోవాలని సూచించారు. ఎండ తీవ్రత అధికంగా ఉన్న కారణంగా ఉదయం 10 గంటల నుండి సాయంత్రం 5 గంటల వరకు ఏదైన అత్యవసర పరిస్థితిలో తప్ప బయట తిరగొద్దని, ముఖ్యంగా రైతులు తగిన జాగ్రత్తలు తీసుకోవాలని కోరారు. శిలాఫలకాలను ధ్వంసం చేసి శునకానందం పొందుతున్నారని, మీరు పాటించే సంప్రదాయాన్ని మీ తరువాత వచ్చే వాళ్ళు కూడా పాటిస్తారని హెచ్చరించారు.

# రామన్నగూడెం మాజీ సర్పంచ్ కుటుంబాన్ని పరామర్శించిన టిఆర్ఎస్ నాయకులు

**ఏటూరు నాగారం మే 28 (పీపుల్స్ డైరీ) :** ములుగు నియోజకవర్గ ఇన్చార్జ్, మాజీ ములుగు జిల్లా పరిషత్ చైర్మన్ శ్రీమతి బడే నాగజ్యోతి. తీవ్రమైన ఎండ వడ దెబ్బకు మృతి చెందిన వృద్ద రైతు దొడ్డ.వెంకటయ్య గారు మరణించగా వారి స్వగ్రామం రామన్నగూడెం వెళ్లి వారి చిత్రపటానికి పూలు సమర్పించి నివాళులు అర్పించారు. వెంకటయ్య కుమారులైన అదెనానారాయణ, కృష్ణ, పుల్లయ్య గార్ల కుటుంబ సభ్యులను పరామర్శించి మీరు ధైర్యంగా ఉండాలని మీకుటుంబానికి బి.ఆర్.ఎస్ పార్టీ ఎల్లవేళలా అండగా ఉంటుందని అన్నారు. ఈ కార్యక్రమంలో రామన్నగూడెం మాజీ గ్రామ కమిటీ అధ్యక్షుడు పల్ల మాణిక్యం,ఆకుల రోశయ్య,10వ,వార్డు మెంబెర్స్ మూతినేని సత్యనారాయణ, చిట్టెం ఆదినారాయణ, దొడ్డ ఆదినారాయణ, శాతంశెటి.



బిక్షపతి, తూనేం అనిల్, అల్లి.కృష్ణ మరియు బి ఆర్ ఎస్ పార్టీ జిల్లా, మండల నాయకులు తుమ్మ మల్లారెడ్డి, మజీ ఎం.పీ.పీ కోనేరు నగేష్, మజీ మండల కమిటీ అధ్యక్షులు గదాదాసు సునీల్ కుమార్, అంతటి నాగరాజు, మాజీ సర్పంచ్ ఈసంజరామూర్తి, కర్ర రవీందర్, వావిలాల రాంబాబు, కావిరి చిన్నికృష్ణ, గండేపల్లి నర్సయ్య, కొమిరె రమేష్, గోస్కుల, రాంబాబు తదితరులు పాల్గొన్నారు.

# రెండు రోజుల్లో తండ్రి, కొడుకు మృతి

## అనారోగ్యంతో తండ్రి మృతి.. కరెంట్ షాక్ తో కుమారుడు మృతి



**రేగొండ మే 28 పీపుల్స్ డైరీ :** అనారోగ్యంతో బాధపడుతూ మృత్యువుతో పోరాడి తండ్రి చెందగా రెండవ రోజు కరెంట్ షాక్ తో కొడుకు మృతి చెందిన విషాద సంఘటన రూపిరెడ్డి పల్లి గ్రామంలో చోటు చేసుకుంది. వివరాల్లోకి వెళితే రేగొండ మండలం రూపిరెడ్డి పల్లి గ్రామానికి చెందిన కనుకుంట్ల సమ్మయ్య గత కొంతకాలంగా అనారోగ్యంతో బాధ పడుతు ఈనెల 26 మంగళవారం రోజు మృతి చెందాడు. కాగా శుక్రవారం రోజు మృతుడు సమ్మయ్య దిన చర్యలో భాగంగా దినం ముట్టించేందు కార్యక్రమాలు చేస్తున్న క్రమంలో మృతుడు సమ్మయ్య కొడుకు కనుకుంట్ల గోపి( 46) ఇంటిముందు మోటార్ వేసి నీళ్లు పడుతున్న క్రమంలో ఇంటి ముందు రేకులకు అనుకోని ఉన్న విద్యుత్ వైరు తగిలి షాక్ కు గురయ్యాడు గోపిని కాపాడడానికి వెళ్లిన గోపి అక్కకి కూడా షాక్ తగిలి అడ్డం పడిపోయారు. కాగా ఇద్దరినీ పరకాల ప్రభుత్వ హాస్పటల్ తరలించే సరికి గోపి మృతి చెందాడు. రాక్షంచడానికి వెళ్లిన మృతుడు గోపి అక్కకు ప్రమాదం తప్పి చికిత్స పొందుతునంది. కాగా గోపి మృతికి గల కారణాలు తెలుసుకొని మృతుని భార్య పిర్యాదు మేరకు కేసు నమోదు చేసి దర్యాప్తు చేస్తున్నట్టు రేగొండ పోలీసులు తెలిపారు. రెండు రోజుల వ్యవదిలో తండ్రి కొడుకు మృతి చెందడంతో రూపిరెడ్డి పల్లి గ్రామంలో తీవ్ర విషాద ఛాయలు అలుముకున్నాయి.

# ఘనంగా ఎన్టీఆర్ జయంతి వేడుకలు



**ఏటూరు నాగారం మే 28 పీపుల్స్ డైరీ :** టీడీపీ వ్యవస్థాపక అధ్యక్షుడు ఉమ్మడి ఆంధ్రప్రదేశ్ మాజీ ముఖ్యమంత్రి స్వర్గీయ నందమూరి తారక రామారావు 103వ, జయంతి వేడుకలు పార్టీ శ్రేణులు గురువారం ఘనంగా నిర్వహించారు. మండలంలోని రోహిర్, రామన్నగూడెం, శంకరాజు పల్లి, చిన్న బోయినపల్లి ఉప్పనపల్లి కన్నాయిగూడెం గ్రామాలలో తెలుగుదేశం కార్యకర్తలు ఎన్టీఆర్ చిత్రపటానికి పూలమాలలు వేసి నివాళులార్పించారు. అనంతరం జెండా ఆవిష్కరించారు. ఈ సందర్భంగా సామాజిక సేవ కార్యక్రమాలు చేపట్టారు. కార్యక్రమంలో పార్టీ సీనియర్ నాయకులు, అభిమానూలు, కమ్మ సంఘము నాయకులు నందమూరి తారక రామారావు జన్మదిన శుభాకాంక్షలు జరుపుకుంటూ జెండా ఎగరేయడం జరిగింది. ఏటూరు నాగారం మండల్ తెలుగుదేశం పార్టీఅధ్యక్షులు చిలువేరు అన్నమయ్య తదితర టిడిపి కార్యకర్తలు పాల్గొన్నారు.

# చెర్లపల్లి భజన పోటీలలో ..

## కరీంపేట శ్రీ భక్తాంజనేయ భజన మండలికి ప్రథమ బహుమతి



**శంకరపట్నం మే:28 పీపుల్స్ డైరీ :** హన్మకొండ జిల్లా నడికుడ మండలం చెర్లపల్లె గ్రామంలో స్వర్గీయ గరిడె సుగుణ గారి జ్ఞాపకార్థం నిర్వహించిన భజన పోటీలో శంకరపట్నం మండలం కరీంపేట గ్రామానికి చెందిన శ్రీ భక్తాంజనేయ భజన మండలి ఉత్తమ ప్రతిభ కనబరచి ప్రథమస్థానంలో నిలిచింది. ఈ సందర్భంగా నిర్వహకులు మెమెంటోతో పాటు ఆరు వేల నగదు ప్రోత్సాహం అందించి, ఘనంగా సన్మానించారు. కాగా ప్రథమస్థానంలో నిలిచిన శ్రీ భక్తాంజనేయ భజన మండలి సభ్యులను గ్రామస్తులు అభినందించారు. పోటీలలో పాల్గొన్న వారిలో ఆడెపు శ్రీనివాస్, గంపల బాలరాజు, సంబు శ్రీనివాస్, మెడిశెల్మల శ్రీనివాస్, రాసమల్ల శ్రీనివాస్, మేర్గు రాజు, ఏగుర్ల సంపత్, చింతం రవి, సంబు తిరుపతి, బిట్టు తదితరులు పాల్గొన్నారు.

# జర్నలిస్టులపై కాంగ్రెస్ నేతల వ్యాఖ్యలకు నిరసన

## సీతక్క ప్రెస్‌మీట్ బహిష్కరించిన ఏటూరునాగారం జర్నలిస్టులు



**ఏటూరునాగారం మే:28 పీపుల్స్ డైరీ :** వార్తలు రాసిన జర్నలిస్టుల ఇళ్లను ముట్టడిస్తాం, వారిపై దాడులు చేస్తామని కాంగ్రెస్ నాయకులు చేసిన వ్యాఖ్యలకు నిరసనగా గురువారం ఏటూరునాగారం జర్నలిస్టులు ఆగ్రహం వ్యక్తం చేశారు. ఈ నేపథ్యంలో గురువారం జరగనున్న మంత్రి సీతక్క ప్రెస్‌మీట్‌ను బహిష్కరించారు. నల్ల బ్యాడ్జీలు ధరించి రోడ్డుపై నిరసన కార్యక్రమం చేపట్టి, జర్నలిస్టుల స్వేచ్ఛను హరించే విధంగా బెదిరింపులు చేయడం తగదని నినాదాలు చేస్తూ మండిపడ్డారు. ప్రజాస్వామ్యంలో మీడియా స్వేచ్ఛకు గౌరవం ఇవ్వాలని, జర్నలిస్టుల భద్రతకు ప్రభుత్వం హామీ ఇవ్వాలని పాత్రికేయులు డిమాండ్ చేశారు. ఈ నిరసన కార్యక్రమంలో నూక ప్రభాకర్, చింతలపల్లి వెంకటేశ్వర్లు, అలవాల శ్రీనివాస్, పర్వతాల లాలయ్య, వసంత రమేష్, ఎక్కడి రవి, గౌరీ శంకర్ శ్రీనివాస్ రాజేష్ ప్రదీప్ ప్రణయ్ గోపి అప్జల్, చంద్రశేఖర్, రవీంద్రనాథ్ ఠాగూర్, వై వెంకటేశ్వర్లు, బాలకృష్ణ, రాజ్ కుమార్ తదితర పాత్రికేయ బృందం పాల్గొన్నారు

# మానవత్వాన్ని చాటుకున్న మల్లన్నపల్లి సర్పంచ్ సరోజన మధుకర్ రెడ్డి



**వీణవంక మే 28( పీపుల్స్ డైరీ ) :** మండలంలోని బేతిగల్ గ్రామానికి చెందిన గొట్టే రజిత ఇటీవల అనారోగ్యంతో మృతి చెందారు.. ఈ విషాద విషయాన్ని సీనియర్ జర్నలిస్ట్ పాపారావు మల్లన్నపల్లి సర్పంచ్ కలకొండ సరోజన-మధుకర్ రెడ్డి దంపతుల దృష్టికి తీసుకెళ్లారు. రజిత మరణవార్త విన్న వెంటనే సర్పంచ్ దంపతులు మానవత్వంతో స్పందించారు. ఆ కుటుంబానికి అండగా నిలవాలనే ఉద్దేశంతో తక్షణ సహాయంగా క్వింటాల్ (100 కేజీలు) బియ్యాన్ని అందజేశారు. మృతిని కుటుంబ సభ్యులు గ్రామస్తులు బాధిత కుటుంబానికి సాయం అందించిన సర్పంచ్ కలకొండ సరోజన-మధుకర్ రెడ్డిని, అభినందించారు.

# హుజురాబాద్‌లో ఘోర రోడ్డు ప్రమాదం




**హుజురాబాద్ టౌన్ మే 28 (పీపుల్స్ డైరీ)** :హుజురాబాద్ పట్టణంలోని పరకాల క్రాస్ సమీపంలో గురువారం రోడ్డు ప్రమాదం చోటుచేసుకుంది. రోడ్డుపై వెళ్తున్న వెర్నా కారును వెనుక నుంచి వచ్చిన టిప్పర్ లారీ ఢీకొట్టినట్లు స్థానికులు తెలిపారు. ప్రమాదం అనంతరం టిప్పర్ లారీ సుమారు 200 మీటర్ల దూరం వరకు ముందుకు వెళ్లినట్లు సమాచారం. స్థానికుల కథనం ప్రకారం, ప్రమాదానికి టిప్పర్ లారీ డ్రైవర్ నిర్లక్ష్యమే కారణమని ఆరోపిస్తున్నారు. డ్రైవర్ మద్యం సేవించి వాహనం నడిపినట్లు చెబుతున్నారు. డ్రంక్ అండ్ డ్రైవ్ పరీక్షలో 185 రీడింగ్ వచ్చినట్లు స్థానికులు పేర్కొన్నారు. అయితే దీనిపై అధికారిక నిర్ధారణ రావాల్సి ఉంది. ప్రమాద సమయంలో హోండా వెర్నా కారులో చిన్నపిల్లలు సహా కుటుంబ సభ్యులు ఉన్నారని తెలిసింది. అదృష్టవశాత్తూ ఎలాంటి ప్రాణనష్టం జరగలేదని సమాచారం. ఈ ఘటన నేపథ్యంలో మద్యం సేవించి వాహనాలు నడపవద్దని స్థానికులు, యువకులు డ్రైవర్లకు విజ్ఞప్తి చేస్తున్నారు. రోడ్డు భద్రతపై ప్రతి ఒక్కరూ బాధ్యతగా వ్యవహరించాలని సూచిస్తున్నారు.

# ఘనంగా పోచమ్మ బోనాలు



**శంకరపట్నం మే:28 పీపుల్స్ డైరీ:** శంకర్‌పట్నం మండల కేంద్రంలో గౌడ సంఘం ఆధ్వర్యంలో పోచమ్మ బోనాలు ఘనంగా నిర్వహించారు. డప్పు చప్పుళ్లు, శివశక్తుల డాన్సులతో భక్తులు సందడి చేశారు. మహిళలు బోనాలు ఎత్తుకుని పోచమ్మ దేవిని ప్రార్థించగా, కొబ్బరికాయలు కొట్టి ప్రత్యేక పూజలు నిర్వహించారు. ఈ కార్యక్రమంలో మహిళలు, పెద్దలు, చిన్నారులు భారీ సంఖ్యలో పాల్గొన్నారు.

# బాధిత కుటుంబానికి పరామర్శ...

## ఆలయ చైర్మెన్ ఇంగిలే రామారావు



**ఇల్లంతకుంట. మే 28 పీపుల్స్ డైరీ :** ఈరోజు శ్రీరాములపల్లి గ్రామంలో మాజీ సర్పంచ్ తిప్పరబోయిన మొగిలి తల్లి తిప్పరబోయిన కనుకమ్మ అకాల మరణం చెందగా వారి నివాసానికి వెళ్లి ఐదవ రోజు కార్యక్రమంలో పాల్గొని వారి చిత్రపటానికి పూలమాల వేసి నివాళులర్పించి వారి కుటుంబ సభ్యులు అన్నదమ్ములను పరామర్శించడం జరిగింది. వారి కుటుంబానికి ప్రగాఢ సానుభూతిని తెలియజేయడం జరిగింది. ఈ కార్యక్రమంలో శ్రీ సీతారామ చంద్రస్వామి దేవస్థానం చైర్మెన్ రామారావు, శ్రీరాములపల్లి మాజీ గ్రామపంచాయతీ వార్డు సభ్యులు, అనంత్, ఆనందరావు, లక్ష్మయ్య, కృష్ణ, రమేష్, రామస్వామి, మొగిలి, వీరన్న, ఐలయ్య, సురేందర్, సంపత్, వీరస్వామి, సమ్మయ్య, మొండయ్య, రాజయ్య, జానీ, గ్రామ ప్రజలు తదితరులు పాల్గొన్నారు.

# నేడు బాల్య వివాహాల నిర్మూలనకు అవగాహన సదస్సు

**ఏటూరు నాగారం మే 28 (పీపుల్స్ డైరీ) :** ప్రజా పాలన ప్రగతి ప్రణాళిక కార్యక్రమాలలో భాగంగా మహిళాభివృద్ధి మరియు శిశు సంక్షేమ శాఖ ఆధ్వర్యంలో ములుగు జిల్లాను బాల్య వివాహ రహిత జిల్లాగా తీర్చిదిద్దే లక్ష్యంతో జిల్లాలోని గూ తాడ్వాయి, ఏటూరునాగారం, మంగపేట, కన్నాయిగూడెం, వెంకటాపురం ఢ వాజేడు మండలాలకు చెందిన వివాహాలు నిర్వహించే పురోహితులు, ఖ్వాజీలు, పాస్టర్లు, టెంట్ హౌస్ నిర్వాహకులు, ఫోటోగ్రాఫర్లు, బ్యాండ్ మేళం నిర్వాహకులకు బాల్య వివాహ నిరోధక చట్టం - 2006పై అవగాహన కల్పించేందుకు ప్రత్యేక అవగాహన సదస్సు నిర్వహించనున్నట్లు జిల్లా సంక్షేమ అధికారిణి ప్రేమలత గురువారం ఒక ప్రకటనలో తెలిపారు. అవగాహన కార్యక్రమం శుక్రవారం, ఉదయం 10 గంటలకు ఏటూరునాగారం ఐటీడీఏ సమావేశ మందిరంలో నిర్వహించబడుతుందని పేర్కొన్నారు. గూ తాడ్వాయి, ఏటూరునాగారం, మంగపేట, కన్నాయి గూడెం, వెంకటాపురం ఢ వాజేడు మండలాలకు చెందిన వివిధ మతాల మత పెద్దలు, వివాహాలు నిర్వహించే వ్యక్తులు, టెంట్ హౌస్ నిర్వాహకులు, ఫోటోగ్రాఫర్లు, బ్యాండ్ మేళం నిర్వాహకులు తదితరులు తప్పనిసరిగా ఈ అవగాహన సదస్సులో పాల్గొని కార్యక్రమాన్ని విజయవంతం చేయాలని కోరారు. బాల్య వివాహాల వల్ల కలిగే చట్టపరమైన, సామాజిక, ఆరోగ్యపరమైన ప్రభావాలపై పూర్తి అవగాహన పొందడంతో పాటు ములుగు జిల్లాను బాల్య వివాహ రహిత జిల్లాగా తీర్చిదిద్దేందుకు ప్రతి ఒక్కరూ సహకరించాలని జిల్లా సంక్షేమ అధికారిణి ఆ ప్రకటనలో కోరారు.

# కేరళ మాజీ సీఎం విజయన్‌పై ఈడీ దాడులు రాజకీయ కక్ష సాధింపు చర్యలు



**మేడ్చల్ మే 28 (పీపుల్స్ డైరీ) :** కేరళ మాజీ ముఖ్యమంత్రి పినరాయి విజయన్‌పై ఈడీ నిర్వహించిన సోదాలు దేశ రాజకీయాల్లో చర్చనీయాంశంగా మారాయి. ఈ నేపథ్యంలో మేడ్చల్ మండలంలో సీపీఎం నాయకులు సమావేశమై ఈడీ చర్యలను తీవ్రంగా ఖండించారు. కేంద్ర దర్యాప్తు సంస్థలను రాజకీయ ప్రయోజనాల కోసం వినియోగించడం ప్రజాస్వామ్యానికి మంచిది కాదని వారు విమర్శించారు. కేసులు లేకుండానే దాడులు ఈ సందర్భంగా సీపీఎం మేడ్చల్ మండల కమిటీ సభ్యుడు డి. నరసింగరావు మాట్లాడుతూ, విజయన్‌పై పై ఎలాంటి స్పష్టమైన కేసులు లేకుండానే ఈడీ సోదాలు నిర్వహించడం రాజకీయ కక్ష సాధింపునకు నిదర్శనమని ఆరోపించారు. కేంద్రంలో అధికారంలో ఉన్న బీజేపీ ప్రభుత్వం తమకు వ్యతిరేకంగా ఉన్న పార్టీలను లక్ష్యంగా చేసుకుంటోందని విమర్శించారు. ఈడీ సోదాల అనంతరం ఎలాంటి అవినీతి ఆరోపణలు నిరూపించకుండానే అధికారులు వెళ్లిపోవడం సీపీఎం పార్టీ నిజాయితీకి నిదర్శనమని అన్నారు. "ప్రజల కోసం పనిచేసే నాయకులను దర్యాప్తు సంస్థలతో భయపెట్టలేరు" అని వ్యాఖ్యానించారు. పినరాయి విజయన్ సాధారణ జీవనశైలి ఉదాహరణవిజయన్‌పై ముఖ్యమంత్రి పదవి ముగిసిన వెంటనే ప్రభుత్వ సౌకర్యాలను వదిలి కిరాయి ఇంట్లో నివసించడం ఆయన సాధారణ జీవనశైలికి నిదర్శనమని సీపీఎం నేతలు పేర్కొన్నారు. అధికారంలో ఉన్నప్పటికీ వ్యక్తిగత లాభాల కోసం పనిచేయకుండా ప్రజల కోసం కట్టుబడి పనిచేశారని తెలిపారు. బీజేపీ, కాంగ్రెస్‌లపై విమర్శలు దేశంలో అవినీతి, మహిళలపై నేరాలకు సంబంధించిన ఆరోపణలు బీజేపీ నాయకులపైనే ఎక్కువగా ఉన్నాయని, తరువాత కాంగ్రెస్‌లో కూడా అలాంటి ఘటనలు ఉన్నాయని సీపీఎం నాయకులు విమర్శించారు. అలాంటి పరిస్థితుల్లో ప్రజా సమస్యలపై పోరాడే నాయకులపై ఈడీ దాడులు చేయడం సరైన విధానం కాదన్నారు. సీపీఎం పోరాటం ఆగదు ఈడీ దాడులతో సీపీఎం పార్టీ వెనక్కి తగ్గదని, ప్రజల హక్కుల కోసం పోరాటం కొనసాగుతూనే ఉంటుందని నాయకులు స్పష్టం చేశారు. కేంద్ర సంస్థలను రాజకీయ ఆయుధాలుగా ఉపయోగించడం ప్రజాస్వామ్య విలువలకు విరుద్ధమని పేర్కొన్నారు. ఈ కార్యక్రమంలో సీపీఎం నాయకులు యాదగిరి, దేవమ్మ, సంపూర్ణ, సత్యమణి, బాలమణి, ప్రమీల తదితరులు పాల్గొన్నారు.

# గుండ్ల పోచంపల్లిలో సీఐటీయూ మున్సిపల్ కార్మికుల నూతన కమిటీ ఏర్పాటు



**మేడ్చల్ మే 28 (పీపుల్స్ డైరీ) :** గుండ్ల పోచంపల్లి మున్సిపల్ కార్మికుల సమస్యల పరిష్కారం కోసం సీఐటీయూ ఆధ్వర్యంలో నూతన కమిటీని ఏర్పాటు చేశారు. గుండ్ల పోచంపల్లిలోని మల్లన్న గుడి వద్ద జరిగిన సమావేశంలో కార్మికుల హక్కులు, సంక్షేమం, భవిష్యత్ పోరాటాలపై చర్చించారు. ఈ సందర్భంగా సీఐటీయూ మేడ్చల్ మండల కార్యదర్శి ఎం. నరేష్ మాట్లాడుతూ, డివిజన్ పరిధిలో పనిచేస్తున్న మున్సిపల్ కార్మికులు తక్కువ వేతనాలు, ఉద్యోగ భద్రత లేకపోవడం, సెలవుల కొరత వంటి అనేక ఇబ్బందులను ఎదుర్కొంటున్నారని తెలిపారు. హర్యానా, ఢిల్లీ రాష్ట్రాల తరహాలో తెలంగాణలో కూడా మున్సిపల్ కార్మికులను పర్మినెంట్ చేయాలని ఆయన డిమాండ్ చేశారు. కనీస వేతనం రూ. 26 వేలుగా నిర్ణయించడంతో పాటు, రూ. 25 లక్షల ఇన్సూరెన్స్ పథకాన్ని ప్రవేశపెట్టాలని కోరారు. అదేవిధంగా వారానికి ఒక రోజు సెలవు, పండుగ సెలవులు, ఆదివారం సెలవులు అమలు చేయాలని ప్రభుత్వాన్ని కోరారు. కార్మికుల సమస్యల పరిష్కారం కోసం సీఐటీయూ నిరంతరం పోరాటం చేస్తుందని స్పష్టం చేశారు. సమావేశం అనంతరం సీఐటీయూ గుండ్ల పోచంపల్లి మున్సిపల్ కార్మికుల యూనియన్ నూతన కమిటీని ఎన్నుకున్నారు. అధ్యక్షుడిగా సంతోష్, కార్యదర్శిగా గణేష్, గౌరవ అధ్యక్షుడిగా ఎం. నరేష్, ట్రెజరర్‌గా రాజ్ కుమార్ ఎన్నికయ్యారు. ఉపాధ్యక్షులుగా శ్రీను, మంజుల, లక్ష్మణ్, జయమ్మలను ఎన్నుకోగా, సహాయ కార్యదర్శులుగా లక్ష్మి, సత్యజీ, కమల, శ్రీకాంత్, రజిత, స్వామిలను ఎంపిక చేశారు. కమిటీ సభ్యులుగా శివ, కృష్ణ, వెంకటయ్య, ఉమారాణి, నిర్మల, నర్సింహా, నగేష్, ఏలీయా, నాగమణి, పద్మ, విజయ్‌లను ఎన్నుకున్నారు. వీరబాబును సలహాదారుగా నియమించారు. కార్మికుల ఐక్యతతోనే సమస్యల పరిష్కారం సాధ్యమవుతుందని నాయకులు పిలుపునిచ్చారు.

# త్యాగం, విశ్వాసం, ఐక్యతకు ప్రతీకగా బక్రీద్

## కాంగ్రెస్ పార్టీ అధ్యక్షులు బచ్చు శ్రీధర్‌రావు గ్రామ శాఖ మహిళా సంఘం అధ్యక్షురాలు బాషబోయిన రామ



**ఎల్కతుర్తి మే 28 (పీపుల్స్ డైరీ) :** హన్మకొండ జిల్లా ఎల్కతుర్తి మండలంలోని సూరారం గ్రామంలో గురువారం బక్రీద్ పర్వదినాన్ని పురస్కరించుకొని గ్రామశాఖ కాంగ్రెస్ పార్టీ అధ్యక్షులు బచ్చు శ్రీధర్‌రావు గ్రామ శాఖ మహిళా సంఘం అధ్యక్షురాలు బాషబోయిన రామ. సింగనబోయిన రాములు సింగన బోయిన కోమల కుమారస్వామి ఆధ్వర్యంలో ముస్లిం సోదరులకు శుభాకాంక్షలు తెలియజేశారు. ఈ సందర్భంగా బచ్చు శ్రీధర్‌రావు మాట్లాడుతూ బక్రీద్ పండుగ అనేది త్యాగం, విశ్వాసం, మానవతా విలువలకు ప్రతీక అని అన్నారు. ప్రవక్త ఇబ్రాహీమ్ గారి త్యాగస్ఫూర్తిని స్మరించుకుంటూ ప్రపంచవ్యాప్తంగా ముస్లింలు ఈ పర్వదినాన్ని భక్తిశ్రద్ధలతో జరుపుకుంటారని తెలిపారు. సమాజంలో సోదరభావం, ప్రేమ, ఐక్యత పెంపొందించేందుకు ఇటువంటి పండుగలు దోహదపడతాయని పేర్కొన్నారు. ఎ ఎం సి డైరెక్టర్ మాట్లాడుతూ మండలంలోనే సూరారం లో ముస్లిం సోదరులు అధిక సంఖ్యలో నివసిస్తున్న గ్రామంగా సూరారం ప్రసిద్ధి చెందిందని, గ్రామ ప్రజలందరూ పరస్పర సహకారంతో అన్ని పండుగలను ఆనందంగా జరుపుకోవడం అభినందనీయమని అన్నారు. ఈ సందర్భంగా మండలంలోని ముస్లిం సోదర సోదరీమణులందరికీ బక్రీద్ పర్వదిన శుభాకాంక్షలు తెలియజేశారు. ఈ కార్యక్రమంలో ఏఎంసీ డైరెక్టర్ బచ్చు బాబురావు, గామశాఖ మాజీ అధ్యక్షులు మొలుగూరి భాస్కర్ ఉపాధ్యక్షులు మాజీ ఇరువాల సాంబయ్య, సీనియర్ నాయకులు భాషబోయిన వీరప్ప, కుర్ర ప్రకాష్ గౌడ్, చల్లూరి వేణు పొలాటి వేణుగోపాల్ రావు తిర్మల్ రావు వేముల రాజు ఇర్వాల ఛత్రపతి గోసిక రవి గోసిక తిరుపతి ఇందిరమ్మ కమిటీ సభ్యులు తదితరులు పాల్గొన్నారు.

# భక్తిశ్రద్ధలతో ఈదుల్ జుహా(బక్రీద్)పండుగ



**వీణవంక మే 28( పీపుల్స్ డైరీ) :** మండలం లోని వీణవంక, చల్లూర్ గ్రామాలలోని గురువారం నాడు ఈదుల్ జుహా (బక్రీద్)ను ముస్లిం ప్రజలు సాంప్రదాయబద్ధంగా భక్తిశ్రద్ధలతో జరుపుకున్నారు. స్థానిక ఈద్గా వద్ద ముస్లిం సోదరులు ప్రత్యేక సామూహిక నమాజ్ ప్రార్థనలు చేసారు. ముస్లిం మత గురువు ఖురాన్ లోని సూక్తులను చదివి వినిపించారు. ఈ సందర్భంగా, ప్రసంగిస్తూ ఓ నిజమైన దైవదాసుడు తన మనోవాక్కాయ కర్మల ద్వారా విశ్వాస పరిపూర్ణతను నిరుపించుకుంటే అల్లాహ్ అతనికి ఎలాంటి మహోన్నత స్థానం ప్రసాదిస్తాడో హజ్రత్ ఇబ్రహీం అలైహిస్సలాం దృష్టాంతమే నిదర్శమని కేవలం అల్లాహ్ ప్రసన్నత కోసం తనయుణ్ణి (హజ్రత్ ఇస్మాయిల్ అలైహిస్సలాం)ను దైవ మార్గంలో సమర్పించడానికి మానసికంగా సిద్ధమైన మరుక్షణం నుండి ఆయనకు ఒక్కొక్క ఆచరణకు ఒక ప్రత్యేకత సంచరించుకున్నదని ప్రళయం వరకు ఒక్కో ఆచరణ సజీవంగా ఉంటుందని ఈదుల్ జుహా పండుగ మనకు ఆ మహనీయుల త్యాగనిరతిని ఒక్కో ఆచరణకు గుర్తు చేస్తూ మనకు ఆదర్శంగా నిలిచి వుంటాయని, దైవ మార్గంలో ధన, ప్రాణాల త్యాగానికి సిద్ధం చేయడానికి ప్రతి ఏటా వస్తూ ఎన్నో వరాలను మోసుకొస్తున్నదని కాబట్టి ఇబ్రహీం అలైహిస్సలాం చేసిన మహోన్నత సాంప్రదాయాన్ని ముగ్ధుడైన దైవం దాని పండుగ వేడుకలో ఒక భాగం చేశాడు అదే ఖుర్బాని. ఖుర్బానీ చేసిన జంతు మాంసాన్ని మూడు భాగాలు చేసి ఒక భాగం నిరుపేదలకు ఒక భాగం బంధుమిత్రులకు, ఒక భాగం ఇంటి కోసం వాడుకోవాలి. కాబట్టి మనం పండుగ పరమార్థాన్ని గ్రహించినట్లయితే ఆ మహనీయుల స్ఫూర్తితో మనలో కూడా ఎన్నో సుగుణాలు జనించే అవకాశం వున్నదని నౌమాన్ హాష్మి చెప్పారు. ఈ కార్యక్రమంలో మండలం లోని మత పెద్దలు తదితరులు పాల్గొన్నారు.

# భక్తిశ్రద్ధలతో బక్రీద్ వేడుకలు



భీమదేవరపల్లి మే 28 (పీపుల్స్ డైరీ ): హనుమకొండ జిల్లా భీమదేవరపల్లి మండలంలోని మల్లారం గ్రామంలో ముస్లింలు బక్రీద్ పండుగను భక్తిశ్రద్ధలతో ఘనంగా జరుపుకున్నారు. గ్రామ శివారులోని ఖబర్ ఆస్థాన్ వద్ద ముస్లిం సోదరులు సమావేశమై అల్లాకు ప్రత్యేక ప్రార్థనలు నిర్వహించారు. అనంతరం ఒకరినొకరు ఆలింగనం చేసుకొని బక్రీద్ శుభాకాంక్షలు తెలుపుకున్నారు. సోదరభావం, త్యాగానికి ప్రతీకగా నిలిచే ఈ పండుగను కుటుంబ సభ్యులతో కలిసి సంతోషంగా జరుపుకున్నారు. ఈ కార్యక్రమంలో అన్వర్ పాషా, అజ్మియా, తాజ్ పాషా, రాజీన్ అలీ, రఫీ, పాషా, అంకుస్, తదితరులు పాల్గొన్నారు.

# తెలంగాణకు చల్లని కబురు

## రెండురోజుల్లో రుతుపవనాల ఆగమనం

**హైదరాబాద్,మే28 :** తీవ్రమైన ఎండలు, ఉక్కపోతతో అల్లాడిపోతున్న తెలంగాణ ప్రజలకు వాతావరణ శాఖ ఓ చల్లని కబురు అందించింది. ఎప్పుడెప్పుడా అని ఎదురుచూస్తున్న నైరుతి రుతుపవనాలు చురుగ్గా కదులుతూ రెండు రోజుల్లో రాష్ట్రంలోకి ప్రవేశించనున్నాయని వెల్లడించింది. ఈ రుతుపవనాల ప్రభావంతో రాష్ట్రవ్యాప్తంగా వాతావరణం ఒక్కసారిగా చల్లబడటమే కాకుండా, రాగల మూడు రోజుల పాటు విస్తారంగా వర్షాలు కురిసే అవకాశం ఉందని హైదరాబాద్ వాతావరణ కేంద్రం వెల్లడించింది. రుతుపవనాలు రాష్ట్రవ్యాప్తంగా పూర్తిగా విస్తరించడానికి ముందు రాబోయే రెండు రోజుల్లో గరిష్ఠ ఉష్ణోగ్రతలు నమోదయ్యే అవకాశముందని వాతావరణ శాఖ హెచ్చరించింది. ఉత్తర, తూర్పు తెలంగాణ జిల్లాల్లో వడగాలుల తీవ్రత ఎక్కువగా ఉంటుందని, పగటిపూట ఉష్ణోగ్రతలు సాధారణం కంటే మరింత ఎక్కువయ్యే ప్రమాదం ఉందని పేర్కొంది. అందువల్ల రుతుపవనాలు పూర్తిగా ప్రవేశించే వరకు ప్రజలు అప్రమత్తంగా ఉండాలని, ఎండ తీవ్రత దృష్ట్యా మధ్యాహ్నం వేళల్లో తగు జాగ్రత్తలు తీసుకోవాలని అధికారులు సూచించారు.

# ప్రభుత్వ పాఠశాలలో టీచర్లు పారదర్శకంగా ఉండాలి

- పచ్చిమట్ల రవీందర్ గౌడ్, బిఎస్ పి హుస్నాబాద్ నియోజకవర్గ ఇన్చార్జి

**హుస్నాబాద్, మే 28, (పీపుల్స్ డైరీ) :** హుస్నాబాద్ ప్రభుత్వ పాఠశాలలో నర్సరీ నుండి పదవ తరగతి వరకు చదువుకొనుట కొరకు ప్రభుత్వం నుండి ఎన్నో సదు-పాయాలు కల్పిస్తున్న ప్రైవేటు పాఠశాలలకే విద్యార్థుల తల్లిదండ్రులు ఎందుకు మొగ్గు చూపుతున్నారు?. ప్రభుత్వ పాఠశాలలో చదివే పిల్లలకు యూనిఫామ్స్,టిఫిన్,, మధ్యాహ్నం భోజనం, స్కూల్ గ్రౌండ్, ఉద్యోగ పరీక్షలలో బెన్ఫిట్ మార్క్స్ ఇవన్నీ సదుపాయాలు కల్పించిన విద్యార్థుల తల్లిదండ్రులు ఎందుకు ఆకర్షితులు కావడం లేదు. కొంతమంది తల్లిదండ్రులను మా బి ఎస్ పి పార్టీ పక్షాన ప్రైవేట్ స్కూళ్లలో ఎందుకు చేర్పిస్తున్నారు అని అడిగిన సందర్భంలో ప్రభుత్వ టీచర్ల పిల్లలు వారు ప్రభుత్వ స్కూల్లో ఎందుకు చేర్పించడం లేదు అని ప్రశ్నించడం జరిగింది. ప్రభుత్వ స్కూళ్లలో వాతావరణం ఆసాంఘిక కార్యక్రమాలు అనగా సిగిరెట్ తాగడం కావచ్చు,గంజాయి సేవించడం కావచ్చు లైంగిక వేధింపులు ఇంకేమైనా సమస్యలు ఉన్నాయా? పాఠశాల విద్యను సరైన నాణ్యత బోధించే విషయంలో ఏదైనా లోపము ఉన్నదా? మరి ఎందుకు వాళ్లు వారి పిల్లలను చేర్పించడం లేదని కొంతమంది విద్యార్థుల తల్లిదండ్రులు అడగడం జరిగింది. విద్యార్థుల తల్లిదండ్రులు అడిగే ప్రశ్నలలో న్యాయం ఉంది. మరి ప్రభుత్వ పాఠశాలలో చేర్పిస్తే విద్యార్థులు చెడు వ్యసనాలకు లోనయ్యే అవకాశం ఏమైనా ఉన్నదా? ఇంత అభద్రతా భావం ఎందుకు ఏర్పడుతుంది. ఇట్టి విషయంలో ప్రభుత్వంలో ఉన్న త శాఖ అధికారులు, మంత్రులు,ఎమ్మెల్యేలు ప్రజలకు నమ్మకం కలిగించే విధంగా బాధ్యత వహించకపోవడం వల్ల నిరుపేద, పేద కుటుంబాలు కూడా ప్రైవేటు స్కూల్లో వైపే మొగ్గు చూపుతున్నాయి. మా ప్రభుత్వ స్కూళ్లలో పిల్లలను చేర్పించాల ని తెల్లారి లేచి ప్రభుత్వ ఉ పాధ్యాయులు, వాడవాడకు తిరుగుతూ ప్రచారం చేస్తున్నారు. కానీ వారి యొక్క పిల్లలు చదువుకొనుట విషయంలో మాత్రం 90% ప్రైవేటు స్కూలు వైపు మొగ్గు చూపుతున్నారు. ఇట్టి విషయంలో అందరూ పూర్తిస్థాయిలో బాధ్యత వహిస్తేనే ప్రభుత్వ స్కూలు మనుగడ సాధిస్తాయి. ప్రభుత్వం కూడా ఇట్టి విషయంలో తీవ్రస్థాయిలో ప్రజలకు నమ్మకం కలిగించే విధంగా ప్రజా ప్రతినిధులు మరియు



ప్రభుత్వ ఉద్యోగులు ప్రభుత్వ స్కూల్లో చదివించే విధంగా మార్గదర్శకంగా ఉండాలని బిఎస్పీ పార్టీ పక్షాన డిమాండ్ చేయడం జరుగుతుంది.

# రైతుల పట్ల కాంగ్రెస్ ప్రభుత్వానికి చిత్తశుద్ధి లేదు

బీఆర్ఎస్ నేతల ఆగ్రహం

**దమ్ముంటే ధాన్యం కొనండి**



**సిద్దిపేట జిల్లా ప్రతినిధి, మే 28 :** రాష్ట్రంలో రైతులు కొనుగోలు కేంద్రాల్లో ధాన్యం అమ్ముకోలేక రోజుల తరబడి తీవ్ర ఇబ్బందులు పడుతున్నారని దమ్ముంటే కాంగ్రెస్ ప్రభుత్వం వెంటనే ధాన్యం కొనుగోలు చేపట్టాలని సిద్దిపేట మార్కెట్ కమిటీ మాజీ చైర్మన్ పాల సాయిరాం, ఉమ్మడి మెదక్ జిల్లా మాజీ జడ్పీ వైస్ చైర్మన్ రాగుల సారయ్య డిమాండ్ చేశారు. గురువారం వారు సిద్దిపేటలో మీడియాతో మాట్లాడుతూ అకాల వర్షాలతో రైతులు తీవ్రంగా నష్టపోయి ఆందోళనలో ఉన్న సమయంలో మాజీ మంత్రి హరీష్ రావు రైతులకు భరోసా కల్పిస్తూ అండగా నిలుస్తున్నారని వారు పేర్కొన్నారు. సిద్దిపేటలో ఏ చిన్న సమస్య వచ్చినా వెంటనే స్పందించడం హరీష్ రావు అలవాటుగా మార్చుకున్నారని కొనియాడారు. కాంగ్రెస్ ప్రభుత్వంలో రైతులు పండించిన పంట అమ-్మకునేందుకు కూడా పోరాటం చేయాల్సిన పరిస్థితి ఏర్పడిందని విమర్శించారు. రుణమాఫీ పూర్తి కాలేదని, మూడు రైతు బంధు విడతలు బకాయిగా ఉన్నాయని ఆరోపించారు. ఎరువుల కోసం రైతులను లైన్లలో నిలబెట్టిన ప్రభుత్వం, ఇప్పుడు ధాన్యం కొనుగోలు విషయంలో నిర్లక్ష్యం వహిస్తూ రైతులను వడ్ల కుప్పల దగ్గరే ఇబ్బందులకు గురి చేస్తోందని మండిపడ్డారు. పరిపాలనా వైఫల్యం కారణంగా రైతుల విలువైన సమయం వృథా అయిందని, జిల్లాలో ఇప్పటికీ అధికారిక లెక్కల ప్రకారం మరో లక్ష టన్నుల ధాన్యం కొనుగోలు చేయాల్సి ఉందని తెలిపారు. వెంటనే అన్ని కొనుగోలు కేంద్రాల్లో వేగంగా ధాన్యం కొనుగోలు చేపట్టి రైతులను ఆదుకోవాలని డిమాండ్ చేశారు. సిద్దిపేట నియోజకవర్గంలో కాంగ్రెస్ నాయకులు హరీష్ రావును విమర్శిస్తే పెద్ద నాయకుల మవుతామనే భ్రమలో ఉన్నారని బీఆర్ఎస్ నేతలు విమర్శించారు. హరీష్ రావును విమర్శించే స్థాయి కాంగ్రెస్ నాయకులకు లేదని, ఆయనపై అనుచిత వ్యాఖ్యలు చేస్తే సహించబోమని హెచ్చరించారు. ఈ కార్యక్రమంలో చిన్నకోడూరు మండల పార్టీ అధ్యక్షుడు కాముని శ్రీనివాస్, ప్యాక్స్ చైర్మన్లు కోల రమేష్ గౌడ్, కనకరాజు, వెంకట్ రెడ్డి, నాయకులు కొండం రవీందర్ రెడ్డి, కీసరి పాపయ్య, ఆంజనేయులు, పరుశరాములు, లక్ష్మారెడ్డి, రెడ్డి యాదగిరి, శ్రీనివాస్ రెడ్డి, ప్రశాంత్, రాజశేఖర్ రెడ్డి, భానులు తదితరులు పాల్గొన్నారు.

# బీఆర్ఎస్ తప్పుడు ప్రచారాలను రైతులు నమ్మడం లేదు

- యుద్ధ ప్రాతిపదికన వడ్ల కొనుగోలు కొనసాగుతోంది
- రైతుల ఖాతాల్లో గంటల్లోనే డబ్బులు జమ చేస్తున్న కాంగ్రెస్ ప్రభుత్వం



**కొండపాక, మే 28:** కాంగ్రెస్ ప్రభుత్వంపై టిఆర్ఎస్ నేతలు చేస్తున్న తప్పుడు ప్రచారాన్ని రైతులు నమ్మడం లేదని, వడ్ల కొనుగోలు యుద్ధ ప్రాతిపదికన కొనసాగుతుందని కాంగ్రెస్ నాయకులు స్పష్టం చేశారు. సిద్దిపేట జిల్లా గజ్వేల్ నియోజకవర్గం కొండపాక మండల కాంగ్రెస్ పార్టీ ఆధ్వర్యంలో వెలికట్ట ఎక్స్ రోడ్ వద్ద మండల కాంగ్రెస్ అధ్యక్షుడు వాసరి లింగారావు అధ్యక్షతన గురువారం మీడియా సమావేశం నిర్వహించారు. ఈ సందర్భంగా మండల అధ్యక్షుడు వాసరి లింగారావు, ఏఎంసీ వైస్ చైర్మన్ బట్ట పరశురాములు మాట్లాడుతూ బీఆర్ఎస్ నాయకుల తీరుపై తీవ్ర స్థాయిలో మండిపడ్డారు. రైతుల పేరుతో రాజకీయాలు చేస్తూ కాంగ్రెస్ ప్రభుత్వంపై తప్పుడు ప్రచారాలు చేయడం బీఆర్ఎస్ నాయకుల దివాళా రాజకీయాలకు నిదర్శనమని విమర్శించారు. రాష్ట్ర ప్రభుత్వం రైతుల పక్షాన నిలబడి యుద్ధ ప్రాతిపదికన వడ్ల కొనుగోలు చేపట్టిందన్నారు. ఇప్పటికే రాష్ట్రవ్యాప్తంగా 54 లక్షల మెట్రిక్ టన్నులకు పైగా వడ్లను కొనుగోలు చేసి, రూ.7500 కోట్లకు పైగా రైతుల ఖాతాల్లో 12 గంటల్లోపే జమ చేసిన ఘనత కాంగ్రెస్ ప్రభుత్వానిదేనని తెలిపారు. రైతులు ప్రభుత్వ పనితీరుపై పూర్తి సంతృప్తితో ఉన్నారని పేర్కొన్నారు. గ్రామాల్లో చాలా వరకూ వడ్ల కొనుగోళ్లు పూ-ర్తయ్యాయని, కొన్ని చోట్ల లారీల కొరత ఉన్నప్పటికీ స్థానిక ఎమ్మార్వోలు, సీఐలు, ఎస్సైలు స్వయంగా రంగంలోకి దిగి లారీలను సమీకరించి కొనుగోలు కేంద్రాలకు పంపిస్తూ సమస్యను అధిగమిస్తున్నారని తెలిపారు. రైతులకు ఎలాంటి ఇబ్బందులు కలగకుండా ప్రభుత్వం నిరంతరం చర్యలు తీసుకుంటోందన్నారు. ఇలాంటి పరిస్థితుల్లో కూడా బీఆర్ఎస్ నాయకులు వడ్ల కొనుగోలు పేరుతో రోడ్లపైకి వచ్చి నిరసనలు చేయడం హాస్యాస్పదమని అన్నారు. కాంగ్రెస్ ప్రభుత్వం చేస్తున్న అభివృద్ధి, రైతు సంక్షేమ కార్యక్రమాలు చూసి జీర్ణించుకోలేక అక్కసుతో బీఆర్ఎస్ నేతలు తప్పుడు ఆరోపణలు చేస్తున్నారని విమర్శించారు. ప్రజలు భవిష్యత్తులో తమను పూర్తిగా తిరస్కరిస్తారనే భయంతోనే బీఆర్ఎస్ నాయకులు ఆందోళనలకు దిగుతున్నారని ఎద్దేవా చేశారు. గత బీఆర్ఎస్ పాలనను గుర్తు చేస్తూ "వరి వేస్తే ఉరి" అంటూ రైతులను భయభ్రాంతులకు గురిచేసిన చరిత్ర బీఆర్ఎస్ దే నని అన్నారు. వరి వేయొద్దని, విత్తనాలు అమ్మొద్దని అధికారులతో సభలు పెట్టించి రైతులను అవమానించిన పార్టీ ఇప్పుడు రైతులపై ప్రేమ చూపించడం విడ్డూరమని వ్యాఖ్యానించారు. స్థానిక ఎమ్మెల్యేపై కూడా వారు తీవ్ర విమర్శలు చేశారు. లక్షల జీతాలు తీసుకుంటూ ఫామ్‌హౌ స్‌కే పరిమితమై రైతుల కష్టాలను పట్టించుకోకపోవడం దురదృష్టకరమన్నారు. మాజీ ముఖ్యమంత్రి హోదాలో ఉ న్న నాయకుడు నియోజకవర్గంలో తిరిగి రైతుల సమస్యలు తెలుసుకోవాలని, బీఆర్ఎస్ నాయకులు ముందుగా తమ నాయకత్వాన్ని ప్రశ్నించాలని డిమాండ్ చేశారు. ఈ కార్యక్రమంలో మండల వర్కింగ్ ప్రెసిడెంట్ గజవెల్లి సుదర్శన్, సర్పంచ్‌లు మానస సురేందర్ రావు, కొలుపుల గంగాధర్, మాజీ ఎంపీపీ అనసూయ కనక రాములు, బీసీ సంఘం జిల్లా అధ్యక్షులు కందుకూరి ఐలయ్య, కనకయ్యతో పాటు కాంగ్రెస్ పార్టీ నాయకులు, కార్యకర్తలు పెద్ద సంఖ్యలో పాల్గొన్నారు

# మేకల మేత కోయడానికి చెట్టు ఎక్కిన మహిళ మృతి

**మహిళ మృతిపై వ్యక్తమవుతున్న అనుమానాలు**



**కొండపాక, మే 28 :** సిద్దిపేట జిల్లా గజ్వేల్ నియోజకవర్గం కొండపాక మండలంలోని తిమ్మారెడ్డిపల్లి గ్రామంలో గురువారం విషాద ఘటన చోటుచేసుకుంది. గ్రామానికి చెందిన బొగ్గుల లక్ష్మి (40) అనే వివాహిత మేకల కోసం మేత కోయడానికి గ్రామ శివారులోని చెట్టు ఎక్కిన సమయంలో ప్రమాదవశాత్తు మృతిచెందినట్లు సమాచారం. గ్రామస్తుల కథనం ప్రకారం, లక్ష్మి చెట్టు పైనుండి కిందపడటంతో తీవ్ర గాయాలపాలై అక్కడికక్కడే మృతి చెందినట్లు తెలుస్తోంది. అయితే, చెట్టు సమీపంలో విద్యుత్ తీగలు ఉండటంతో ఆమె విద్యుత్ షాక్‌కు గురై చెట్టుపై నుంచి పడిపోయి ఉండవచ్చని గ్రామస్తులు అనుమానం వ్యక్తం చేస్తున్నారు. ఈ ఘటనపై పూర్తి వివరాలు ఇంకా తెలియరాలేదు. ప్రమాదానికి అసలు కారణం ఏమిటన్నది స్పష్టత రావాల్సి ఉంది. సమాచారం అందుకున్న పోలీసులు సంఘటనా స్థలానికి చేరుకుని విచారణ చేపట్టినట్లు తెలుస్తోంది. పోస్టుమార్టం నివేదిక అనంతరం మరణానికి గల అసలు కారణం వెలుగులోకి వచ్చే అవకాశం ఉంది. ఈ ఘటనతో తిమ్మారెడ్డిపల్లి గ్రామంలో విషాద ఛాయలు అలుముకున్నాయి. కుటుంబ సభ్యులు కన్నీరు మున్నీరుగా విలపిస్తున్నారు

# త్యాగానికి ప్రతీక బక్రీద్ వేడుక

**మాజీ కార్పొరేటర్ కొలుకుల జగన్..**



**కుత్బుల్లాపూర్ ప్రతినిధి, మే 28 :** ముస్లింలు అత్యంత భక్తిశ్రద్ధలతో జరుపుకునే బక్రీద్ వేడుక త్యాగానికి ప్రతిరూపమని జగద్గిరిగుట్ట డివిజన్ మాజీ కార్పొరేటర్ కొలుకుల జగన్ పేర్కొన్నారు. బక్రీద్ పండుగను పురస్కరించుకుని డివిజన్ పరిధిలోని మగ్దుమ్ నగర్ లోని ఈద్గాలో ముస్లిం సోదరులు నిర్వహించిన ప్రత్యేక ప్రార్థనలో జగన్ పాల్గొన్నారు. ముస్లిం సోదరులు ఆయనను ఘనంగా సన్మానించారు. అనంతరం జగన్ డివిజన్ ప్రజలకు బక్రీద్ శుభాకాంక్షలు తెలియజేశారు. బక్రీద్ పండుగ రోజున ముస్లింలు పేదలకు దానధర్మాలు చేయడం ఆనవాయితీగా కొనసాగుతోందని తెలిపారు. జగద్గిరిగుట్ట డివిజన్ సర్వమతాలకు నిలయమని, కులమతాలకు అతీతంగా వేడుకలు నిర్వహించుకొని మత సామరస్యాన్ని చాటాలని కోరారు. సయ్యద్ రషీద్, మహమూద్, హాజీ, అన్వర్, యాసీన్, జాంగిర్, చాంద్ పాషా, సత్తిరెడ్డి, జనగామ శ్రీధర్, సాయిల్ యాదవ్ తదితరులు ఈ కార్యక్రమంలో పాల్గొన్నారు.

# పిడుగు పాటుకు ఆవు మృతి..



**భీమదేవరపల్లి మే 28 (పీపుల్స్ డైరీ ):** భీమదే వరపల్లి మండల కేంద్రంలో బుధవారం తెల్లవారుజామున కురిసిన అకాల వర్షానికి పిడుగు పడి పాడి ఆవు మృతి చెందడంతో రైతు కుటుంబం శోకసంద్రంలో ముని గింది. మండల కేంద్రానికి చెందిన రైతు మారుపాటి యోగిరెడ్డి పెంచు కుంటున్న ఆవు మూడు రోజుల క్రితమే దూడకు జన్మనిచ్చింది. తెల్లవారుజామున వర్షం కురుస్తుండగా పిడుగు పడి ఆవు అక్కడికక్కడే చనిపోయింది. కుటుంబానికి జీవనాధారంగా ఉన్న ఆవు చనిపోవడంతో రైతు కన్నీటి పర్యంతమయ్యాడు. సుమారు రూ.80 వేల విలువ చేసే ఆవు మృతితో తీవ్రంగా నష్టపోయానని, అప్పులు చేసి పాడి పశువులను పెంచుకుంటున్న తమకు ఇది కోలుకోలేని దెబ్బ అని యోగిరెడ్డి వాపోయాడు. దూడ పుట్టిన సంతోషం మూడు రోజులకే ఆవిరైందని కుటుంబ సభ్యులు ఆవేదన వ్యక్తం చేశారు. ఘటన స్థలానికి చేరుకున్న గ్రామస్థులు బాధిత కుటుంబాన్ని పరామర్శించారు. ప్రకృతి వైపరీత్యంతో నష్టపోయిన రైతుకు ప్రభుత్వం వెంటనే పరిహారం అందించి ఆదుకోవాలని వారు కోరారు.

# ఘనంగా ఎన్టీఆర్ 103వ జయంతి



**దమ్మపేట, మే 28 :** ఉమ్మడి తెలుగు రాష్ట్రాల మాజీ సీఎం, తెలుగుదేశం పార్టీ వ్యవస్థాపకుడు, ప్రముఖ సినీనటుడు నందమూరి తారక రామారావు 103వ జయంతి సందర్భంగా దమ్మపేట మోడల్ కాలనీలో గల ఎన్టీఆర్ విగ్రహం వద్ద తెలుగుదేశం పార్టీ సీనియర్ నాయకులు గడ్డిపాటి సత్యం ఆధ్వర్యంలో ఎన్టీఆర్ జయంతిని పురస్కరించుకొని కేకు కట్ చేసి తెలుగుదేశం పార్టీ అభిమానులు ఘనంగా నివాళులు అర్పించారు. ఈ సందర్భంగా ఎన్టీఆర్ విగ్రహం కు పూలమాలలు వేసి ఎన్టీఆర్ కి జై, తెలుగుదేశం పార్టీకి జై అంటూ నినాదాలు చేశారు. ఈ కార్యక్రమంలో అల్లాడ అప్పారావు, బొల్లా మోహనరావు, కోనేశ్వరరావు, బోగిం సత్యం, సిద్ధల బిక్షం, ప్రసాద్, చిర్రా ధర్మారావు తదితరులు పాల్గొన్నారు.

# శాశ్వత అన్నదాత దంపతులకు సన్మానం



**ఆర్మూర్ ,వేల్పూర్, మే, 28 (పీపుల్స్ డైరీ) :** వెల్పూర్ సాయిబాబా దేవాల యంలో గురువారం భక్తులతో కోలాహలంగా మారింది. ధ్యాన మంది రంలో భజన కళాకారులు భజన కీర్తనలు ఆలపించారు. సాయి పల్లకిలో వివిధ గ్రామాల నుండి వచ్చిన సాయి భక్తులు, ఆలయ కమిటీ సభ్యులు, సాయి సేవకులు సామూహికంగా భజనలు చేస్తూ ధ్యాన మందిరం నుండి పల్లకిలో సాయినాధుని చిత్రపటం, గురుపాదుకలు పెట్టి ప్రత్యేక పూజలు నిర్వహించి పల్లకి సేవను నిర్వహించారు. గణపతి, ధుని, శివాలయం, బెంగళూరు సాయిబాబా విగ్రహం, రావిచెట్టు, నవగ్రహాలు, నాగదేవత ప్రతిమలు, ఆంజనేయాలయంలో కొబ్బరికాయల్ని కొట్టి సాయి పల్లకిని సాయిబాబా గర్భాలయంలోకి తెచ్చి హారతి ఇచ్చారు. భీంగల్ పట్టణానికి చెందిన రాజ పోషకులు, శాశ్వత అన్నదాత బొదిరె నాగమణి స్వామి దంపతులు (మున్సిపల్ చైర్ పర్సన్ భీంగల్), అన్నదాతల్ని శాలువాతో సన్మానించి ప్రసాదాల్ని ఇచ్చి జ్ఞాపికను బహుకరించారు.

# కొడవటంచ నరసింహస్వామి వారిని దర్శించుకున్న మాజీ చైర్మన్ నాగుర్ల వెంకటేశ్వర్లు



**రేగొండ మే 28 పీపుల్స్ డైరీ :** జయశంకర్ భూపాలపల్లి జిల్లా కొడవటంచలోని ప్రసిద్ధ నరసింహస్వామి దేవస్థానాన్ని తెలంగాణ రాష్ట్ర రైతు రుణ విమోచన కమిషన్ మాజీ చైర్మన్ నాగుర్ల వెంకటేశ్వర్లు దర్శించుకున్నారు. ఈ సందర్భంగా స్వామివారికి ప్రత్యేక పూజలు నిర్వహించి,రాష్ట్ర ప్రజలు సుఖశాంతులతో ఉండాలని ప్రార్థించారు. ఆలయ అర్చకులు ఆయనకు తీర్థ ప్రసాదాలు అందజేసి ఆశీర్వదించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ, ఆధ్యాత్మిక క్షేత్రాల సందర్శన మనసుకు ప్రశాంతతను కలిగిస్తుందని, రైతులు అభివృద్ధి చెందాలని ఆకాంక్షించారు. ఆలయ చైర్మన్ ఎన్. సంపత్ రావు,ఆలయ నిర్వాహకులు, స్థానిక భక్తులు ఆయనకు ఘన స్వాగతం పలికారు. ఈ కార్యక్రమంలో పలువురు స్థానిక ప్రజాప్రతినిధులు, నాయకులు పాల్గొన్నారు.

# ప్రశాంత వాతావరణంలో బక్రీద్ వేడుకలు



**ఆళ్ళపల్లి మే 28(పీపుల్స్ డైరీ) :** త్యాగానికి ప్రతీకగా నిలిచే బక్రీద్ పండుగను మండల కేంద్రంతో పాటు మర్కోడు గ్రామంలో ముస్లింలు గురువారం అత్యంత భకి శ్రద్ధలతో, ప్రశాంతమైన వాతావరణంలో జరుపుకుంటున్నారు. ఉదయాన్నే ఈద్గాలకు భారీ సంఖ్యలో ముస్లింలు తరలివచ్చి ప్రత్యేక ప్రార్థనలు (నమాజ్) నిర్వహించారు. మండలంలో శాంతిభద్రతలకు ఎలాంటి విఘాతం కలగకుండా స్థానిక ఎస్సై ఎం.సోమేశ్వర్ పోలీస్ సిబ్బందితో పటిష్టమైన భద్రతా ఏర్పాట్లు చేశారు.

## ఉపాధి హామీ కూలీలకు అల్పాహారం అందజేత



**కోహెడ మే 28 (పీపుల్స్ డైరీ) :** కోహెడ మండలం నాగసముద్రాల గ్రామం లోని ఉపాధి హామీ కూలీలకు గ్రామ సర్పంచి పెరిక సరిత రామచంద్రం ఆధ్వర్యంలో తన సొంత ఖర్చుతో అల్పాహారం అందజేశారు. వారు మాట్లాడుతూ ఉపాధి హామీ కూలీలు పని దినాన్ని పూర్తి చేసుకోవాలని కోరారు. ఈ కార్యక్రమం లో బత్తులవాని పల్లి సర్పంచ్ బత్తుల రాములు, కోహెడ మండల గౌడ సంఘం మండల ప్రధాన కార్యదర్శి మధు గౌడ్,ఉప సర్పంచ్ సారయ్య, బత్తులవానిపల్లి ఉపసర్పంచ్ మారెళ్ళ కరుణాకర్, వార్డ్ మెంబర్ జేరిపోతుల పద్మ , ఫీల్డ్ అసిస్టెంట్ కొడముం రాజు, ఇందిరమ్మ కమిటీ మెంబర్ సుదుగోని మంజుల మరియు ఉపాధి హామీ కూలీలు తదితరులు పాల్గొన్నారు.

## బక్రీద్ శుభాకాంక్షలు

**తెలిపిన హిమ్మత్ నగర్ సర్పంచ్ జడల శ్రీకాంత్**



**వీణవంక మే 28( పీపుల్స్ డైరీ) :** మండలంలోని హిమ్మత్ నగర్ గ్రామ ముస్లిం సోదరులకు మండల సోదరులకు ప్రతి ఒక్కరికి పేరుపేరునా పవిత్ర మాసాన బక్రీద్ శుభాకాంక్షలు తెలిపిన గ్రామ సర్పంచ్ జడల శ్రీకాంత్ ప్రతి ఒక్కరూ కుల మతాలకతీతంగా పండుగలు జరుపుకోవాలని ఆయన తెలిపారు

## సదాశివపేట పట్టణ కాంగ్రెస్ పార్టీ వ్యవహారాల ఇంచార్జి గా తోపాజి అనంత కిషన్



**సంగారెడ్డి ప్రతినిధి, మే 28 :** సదాశివపేట పట్టణ కాంగ్రెస్ పూర్తి స్థాయి ఇంచార్జి గా మరియు మున్సిపల్ వ్యవహారాల ఇంచార్జి గా తోపాజి అనంత కిషన్ ను నియమించిన జగ్గారెడ్డి పట్టణ కమిటీ నియామకం వ్యవహారాల బాధ్యతలు చూడాలని తెలిపారు సమన్వయ కర్తలుగా కంబలపల్లి రాంరెడ్డి సీడీసీ చైర్మన్ సిద్దన్న బ్లాక్ ప్రెసిడెంట్ నియోజకవర్గ కన్వీనర్ ఆంజనేయులు తో కలిసి పనిచేయాలని సూచించిన జగ్గారెడ్డి. సదాశివపేట అభివృద్ధి పథంలో నడవాలంటే అనంత కిషన్ తూపాజి అవసరమని ఆయన తెలియజేశారు. ప్రతి పనిలో చురుగ్గా పాల్గొని ఆయన సదాశివపేట పట్టణ కాంగ్రెస్ పూర్తి ఇన్చార్జిగా మరియు మున్సిపల్ వివరాల ఇన్చార్జిగా తుపాకీ అనంత కిషన్ మంచి పనులు చేస్తారని తెలిపారు. తోపాజి కిషన్ మాట్లాడుతూ పెద్దలు అప్పజెప్పినటువంటి వ్యవహారాల ఇన్చార్జిలను పూర్తిస్థాయిగా నిర్ణయించినందున నా వంతు కృషితో పనిచేయడం నాకు ఆనందంగా ఉందని ఆయన తెలిపారు. బాధ్యతలు అప్పజెప్పినందుకు జగ్గారెడ్డి గారికి తోపాజి అనంత కిషన్ జగ్గారెడ్డికి కృతజ్ఞతలు తెలిపారు.

## ఘనంగా పిట్ల ప్రవీణ్ కుమార్ జన్మదిన వేడుకలు



**కుత్బుల్లాపూర్ ప్రతినిధి, మే 28:**కుత్బుల్లాపూర్ నియోజకవర్గంలోని బాచుపల్లి కాంగ్రెస్ పార్టీ కార్యాలయంలో 132 డివిజన్ కాంగ్రెస్ పార్టీ వర్కింగ్ ప్రెసిడెంట్ పిట్ల ప్రవీణ్ కుమార్ జన్మదిన వేడుకలు జరుపుకున్నారు. ఈ సందర్భంగా కుత్బుల్లాపూర్ నియోజకవర్గ కాంగ్రెస్ పార్టీ ఇన్చార్జి కొలను హనుమంత్ రెడ్డి కేకు కట్ చేసి ప్రవీణ్ కుమార్‌కు జన్మదిన శుభాకాంక్షలు తెలిపారు. డిసిసి ఉపాధ్యక్షులు ధమ్మని శ్రవణ్ కుమార్, బహదూర్ పల్లి మాజీ సర్పంచ్ మైసి గారి శ్రీనివాస్, సంతోష్ కుమార్, నాగేశ్వరరావు తదితరులు ఈ కార్యక్రమంలో పాల్గొన్నారు.

## రైతును నిండా ముంచిన కాంగ్రెస్ సర్కార్

**బిఆర్ఎస్ నేత వీరారెడ్డి నరేందర్ రెడ్డి..**



**కుత్బుల్లాపూర్ ప్రతినిధి, మే 28 :** తెలంగాణ రాష్ట్రంలో కాంగ్రెస్ ప్రభుత్వం అనుసరిస్తున్న అసమర్థ విధానాల వల్ల రైతులు తీవ్ర ఇబ్బందులు ఎదుర్కొంటున్నారని బీఆర్ఎస్ సీనియర్ నాయకులు వీరారెడ్డి నరేందర్ రెడ్డి అన్నారు. కుత్బుల్లాపూర్ నియోజకవర్గం జీడిమెట్ల 132 డివిజన్‌లో ఆయన మాట్లాడుతూ, ఇటీవలి గాలివానకు కొనుగోలు కేంద్రాల్లో ధాన్యం నష్టపోవటంపై ప్రభుత్వంపై తీవ్ర విచారం వ్యక్తం చేశారు. ధాన్యం సేకరణలో ప్రభుత్వం పూర్తిగా విఫలమైందని, రేవంత్ రెడ్డి సర్కార్ నిర్లక్ష్యం వల్ల లక్షలాది వడ్ల బస్తాలు, మొక్కజొన్న బస్తాలు నీటిలో మునిగిపోయాయని వివరించారు. పంట నష్టపోయిన రైతులకు ప్రభుత్వం తక్షణమే న్యాయం చేయాలని డిమాండ్ చేశారు. రైతులకు పూర్తి న్యాయం జరిగే వరకు బీఆర్ఎస్ పోరాటం కొనసాగిస్తుందని ఆయన స్పష్టం చేశారు.

## ముస్లిం సోదరులకు బక్రీద్ శుభాకాంక్షలు తెలియజేసిన రాష్ట్ర కాంగ్రెస్ నాయకులు

- **ముస్లిం సోదరులకు బక్రీద్ శుభాకాంక్షలు తెలియజేసిన రాష్ట్ర కాంగ్రెస్ నాయకులు పులిమామిడి రాజు**



**సదాశివపేట, మే 28 :**పవిత్ర బక్రీద్ పండుగ సందర్భంగా రాష్ట్ర కాంగ్రెస్ నాయకులు పులిమామిడి రాజు ముస్లిం సోదరులకు హృదయపూర్వక శుభాకాంక్షలు తెలిపారు. ఈ సందర్భంగా మాట్లాడుతూ బక్రీద్ పండుగ త్యాగానికి, ప్రేమకు, సహనానికి ప్రతీక అని పేర్కొన్నారు.మత సామరస్యాన్ని పెంపొందించే గొప్ప పండుగలలో బక్రీద్ ఒకటని అన్నారు.ప్రతి ఒక్కరూ సుఖశాంతులతో, ఆనందాలతో జీవించాలని ఆకాంక్షించారు. సమాజంలో ఐక్యత, సోదరభావం మరింత బలపడాలని కోరుకున్నారు. పేద ప్రజలకు సహాయం చేయడం బక్రీద్ పండుగ యొక్క ముఖ్య ఉద్దేశమని తెలిపారు. ప్రతి కుటుంబంలో సంతోషం, ఆరోగ్యం నెలకొనాలని ప్రార్థించారు. తెలంగాణ రాష్ట్ర ప్రజలందరికీ బక్రీద్ శుభాకాంక్షలు తెలియజేశారు. యువత మంచి మార్గంలో ముందుకు సాగాలని సూచించారు. ప్రజల మధ్య ప్రేమా భిమానాలు పెరగాలని ఆకాంక్షించారు. దేశంలో శాంతి, సామరస్యం నెలకొనాలని కోరు కున్నారు. ముస్లిం సోదరులు ఆనం దోత్సాహాలతో పండుగ జరుపుకోవాలని అన్నారు.ప్రతి ఇంటిలో సుభిక్షం వెల్లివిరియాలని ఆశాభావం వ్యక్తం చేశారు. ఈ పండుగ అందరికీ కొత్త ఉత్సాహాన్ని తీసుకు రావాలని తెలిపారు.చివరగా మరోసారి ముస్లిం సోద రులకు బక్రీద్ పండుగ శుభాకాంక్షలు తెలియజేశారు. ఇట్టి కార్యక్రమంలో రియాజ్, మోహిజ్, ఫయాజ్, బబ్బు, చోటు మొదలగు వారు పాల్గొన్నారు.

## గాలీ వానకు విరిగిన చెట్లను సిబ్బందితో తొలగించిన సర్పంచ్

- **కొనసాగుతున్న తొలి దశ జనగణన సర్వే వివరాల పరిశీలన**



**దమ్మపేట, మే 28 :** గురువారం ఉదయం వీచిన గాలులు, ఉరుములు, మెరుపుల వర్షానికి దమ్మపేట మండల కేంద్రంలో వృక్షాలు నేలకూలాయి. మామిడి చెట్లకు గల మామిడి కాయలు రాలి రైతులు నష్టపోయారు. మునగ చెట్లు కాయలతో నేలకొరిగాయి. వేప తదితర చెట్లు ప్రధాన రహదారి, కరెంట్ స్థంబాలు పై పడడంతో రాకపోకలకు, కరెంట్ కు తీవ్ర అంతరాయం ఏర్పడి దమ్మపేట ప్రజలు రోజంతా కరెంట్ లేక తీవ్ర ఇబ్బంది పడ్డారు, కరెంట్ తో పనిచేసే పలు వాణిజ్య సముదాయాలు మూత పడ్డాయి. సర్పంచ్ పగడాల రమాదేవి రాంబాబు ఆధ్వర్యంలో ఉప సర్పంచ్, వార్డు సభ్యులు దమ్మపేట గ్రామ పంచాయతీ పరిధిలో గల ప్రాంతాల్లో విరిగిన చెట్లను గుర్తించి, వాటిని తొలగించి రాకపోకలకు అంతరాయం లేకుండా సిబ్బందితో పని చేయించారు. ముఖ్యంగా కరెంట్ లైన్ల క్రింద గల చెట్లను గుర్తించి సంబంధిత బాధ్యులకు కరెంట్ లైన్ల క్రింద చెట్లను ముం దస్తుగా తొలగించాలి అని తెలియజేశారు. తదనంతరం గత కొన్ని రోజులుగా కొనసాగుతున్న తొలి దశ జనగణన సర్వేలో పాల్గొని సంబంధిత అధికారులను సర్వే వివరాల పరిశీలన చేశారు. ఈ కార్యక్రమంలో ఉప సర్పంచ్ ఆంగోతు శ్రీనివాసరావు, వార్డు సభ్యులు పానుగంటి లక్ష్మణ్ గౌడ్, గోళ్ళ భవాని కృష్ణ యాదవ్, ధర్మసోతు పద్మ, సిబ్బంది సాయి, పసుమర్తి త్రినాథ్, గోపి తదితరులు పాల్గొన్నారు.

## రైతుల మేలుకోసం ప్రభుత్వం ఆరాటం

**ఇంచార్జి మంత్రి వివేక్ వెంకట స్వామి చొరవతో ప్రత్యేక గిడ్డంగి కేటాయిపు**

**నంగునూర్ ఏఎంసీ చైర్మన్ దేవులపల్లి యాదగిరి**



**నంగునూరు, మే 28 :** వడ్ల కొనుగోళ్ల విషయంలో రైతుల మేలుకోసమే ప్రభుత్వం ఆరాట పడుతుందని నంగునూర్ వ్యవసాయ మార్కెట్ కమిటీ చైర్మన్ దేవులపల్లి యాదగిరి తెలియజేశారు. గురువారం సిద్దన్నపేట మార్కెట్ యార్డులో గల ధాన్యగారంలో వడ్లు నిల్వ చేస్తున్న సందర్భంగా కొబ్బరి కాయలు కొట్టి ప్రారంభించారు. మండలంలో రైస్ మిల్లులలో వడ్లు నిండిపోయి నందున ఉమ్మడి మెదక్ జిల్లా ఇంచార్జి మంత్రి వివేక్ వెంటస్వామి ఆదేశాలతో సిద్దన్నపేట మార్కెట్ యార్డ్ లో పాక్స్ ద్వారా కొనుగోలు చేస్తున్న ధాన్యాన్ని ప్రభుత్వమే నేరుగా సిద్దన్నపేటలో గల ధాన్యాగరంలో నిల్వస్తుందని పేర్కొన్నారు. మండలంలో ఈ సారి అధికంగా ధాన్యం పండినందున అదనంగా గోదాముల నిల్వ చెస్తున్నట్టు పేర్కొన్నారు. కొనుగోలు సమస్యలు అధిగ మించేందుకు ప్రభుత్వం చర్యలు వేగవంతం చేసిందన్నారు. ఇంకా అవసమానుకుంటే నంగునూరు, పాలమాకుల, గట్లమల్యాల గ్రామాలలో గల గిడ్డంగులను కూడా వినియోగిస్తామని తెలియజేశారు. ఈసారి మండలంలో వడ్ల పంట దిగుబడి గణనీయంగా పెరిగిందన్నారు. పంట దిగుబడిని దృష్టిలో పెట్టుకొని ప్రభుత్వం అదనపు గిడ్డంగుల సామర్థ్యాన్ని ప్రభుత్వం అందు బాటులోకి తెచ్చిందన్నారు. ఈ కార్యక్రమం లో మహిళా కాంగ్రెస్ మండల అధ్యక్షురాలు, ఆడెపు లావణ్య, యువజన కాంగ్రెస్ నాయకులు రాజశేఖరరెడ్డి, పాక్స్ సిబ్బంది రాజి రెడ్డి, బాలయ్య, మార్కెట్ కమిటీ సిబ్బంది రాజి రెడ్డి, రైతులు హమాలీలు పాల్గొన్నారు.

## పెద్దమ్మ తల్లి కటాక్షంతో ప్రజలందరూ సుఖశాంతులతో వర్ధిల్లాలి

- **మాచిన్‌పల్లిలో ఘనంగా శ్రీపెద్దమ్మ తల్లి ప్రథమ వార్షికోత్సవం**
- **ప్రత్యేక పూజల్లో పాల్గొన్న కాంగ్రెస్ ఇంచార్జి చెరుకు శ్రీనివాస్ రెడ్డి**



**దౌల్తాబాద్, మే 28 :** సిద్దిపేట జిల్లా దుబ్బాక నియోజకవర్గం దౌల్తాబాద్ మండలం మచిన్‌పల్లి గ్రామంలో నిర్వహించిన శ్రీ పెద్దమ్మ తల్లి ప్రథమ వార్షికోత్సవ మహోత్సవం గురువారం భక్తిశ్రద్ధలతో ఘనంగా జరిగింది. ఈ కార్యక్రమానికి దుబ్బాక నియోజకవర్గ కాంగ్రెస్ పార్టీ ఇంచార్జి చెరుకు శ్రీనివాస్ రెడ్డి హాజరై అమ్మవారిని దర్శించుకుని ప్రత్యేక పూజల్లో పాల్గొన్నారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ శ్రీ పెద్దమ్మ తల్లి దయతో ప్రజలంతా సుభిక్షంగా, ఆయురారోగ్యాలతో ఉండాలని కోరుకుంటున్నానని అన్నారు. గ్రామ ప్రజలు, కాంగ్రెస్ పార్టీ నాయకులు, కార్యకర్తలతో కలిసి అమ్మవారికి ప్రత్యేక పూజలు నిర్వహించి ఆశీర్వాదాలు తీసుకున్నారు. కార్యక్రమంలో మాచిన్‌పల్లి గ్రామ సర్పంచ్ బొక్కల నాగరాజు, ఉమ్మడి దౌల్తాబాద్-రాయపోల్ వ్యవసాయ మార్కెట్ కమిటీ చైర్మన్ ఐలపురం కనకయ్య యాదవ్, వైస్ చైర్మన్ మద్దెల స్వామి, సర్పంచ్ అనురాధ రమేష్, రాయపోల్ మండల కాంగ్రెస్ పార్టీ అధ్యక్షుడు తప్పట సుధాకర్ ముదిరాజ్, నాయకులు దుర్గా ప్రసాద్, సిద్ధ గౌడ్ బాలశేఖర్ రెడ్డి, మద్దెల మల్లేశ్, దుద్దెడ స్వామి, శివలింగం, సోలిపేట ప్రసాద్ రెడ్డి, కోమటిరెడ్డి పద్మా రెడ్డి తదితరులు పాల్గొన్నారు. గ్రామంలో భక్తి వాతావరణం నెలకొనగా, పెద్ద సంఖ్యలో భక్తులు హాజరై అమ్మవారి ఆశీస్సులు పొందారు.

## లివర్ వ్యాధులపై అప్రమత్తత అవసరం-యశోద హాస్పిటల్ నిపుణులు

**డాక్టర్ పోలవరపు నవీన్**




**సంగారెడ్డి ప్రతినిధి, మే 28 :**ప్రపంచవ్యాప్తంగా వేగంగా పెరుగుతున్న క్యాన్సర్లలో లివర్ క్యాన్సర్ ఒకటి గా మారుతోందని యశోద హాస్పిటల్స్ హైటెక్ సిటీకి చెందిన ప్రముఖ సీనియర్ కన్సల్టెంట్ మెడికల్ గ్యాస్ట్రోఎంటరాలజిస్ట్, లివర్ స్పెషలిస్ట్ డాక్టర్ నవీన్ పోలవరపు హెచ్చరించారు. సంగారెడ్డిలో బుధవారం నిర్వహించిన ప్రత్యేక మీడియా సమావేశంలో ఆయన మాట్లాడుతూ, ఫ్యాటీ లివర్, హెపటైటిస్ బి, సి వైరస్‌లు, అధిక మద్యపానం వంటి కారణాలతో లివర్ తీవ్రంగా దెబ్బతింటోందని తెలిపారు. లివర్ డ్యామేజ్‌ను "సైలెంట్ కిల్లర్"గా అభివర్ణిస్తూ, కాళ్లు వాపులు, పొట్ట ఉబ్బరం, లివర్ క్యాన్సర్ వంటి లక్షణాలు బయటపడే వరకు చాలా మందికి వ్యాధి ఉన్న విషయమే తెలియదని ఆందోళన వ్యక్తం చేశారు. లివర్ ఆరోగ్యాన్ని కాపాడుకోవాలంటే క్రమం తప్పకుండా రక్తపరీక్షలు, అల్ట్రాసౌండ్ స్కానింగ్ చేయించుకోవడం తప్పనిసరి అని సూచించారు. హెపటైటిస్ బి, సి వైరస్‌లు చాలామందికి తెలియకుండానే శరీరంలో ఉండి క్రమేపీ లివర్‌ను దెబ్బతీస్తాయని, అయితే ముందుగానే గుర్తిస్తే వ్యాక్సినేషన్, చికిత్సలతో ప్రమాదాన్ని గణనీయంగా తగ్గించవచ్చని తెలిపారు. ప్రపంచ ఆరోగ్య సంస్థ 2030 నాటికి హెపటైటిస్ నిర్మూలన లక్ష్యంగా చర్యలు చేపడుతోందని గుర్తుచేశారు. అలాగే ఫ్యాటీ లివర్ నివారణకు కొలెస్ట్రాల్, డయాబెటిస్, థైరాయిడ్ సమస్యలను అదుపులో ఉంచుకోవాలని, మద్యపానం తగ్గించడం లేదా పూర్తిగా మానేయడం ద్వారా లివర్, ప్యాంక్రియాస్ దెబ్బతినకుండా కాపాడుకోవచ్చని వివరించారు. మలవిసర్జనలో మార్పులు, మోషన్‌లో రక్తం పడటం, పొట్ట ఉబ్బరం వంటి లక్షణాలు రెండు వారాలకు మించి కొనసాగితే వెంటనే వైద్యులను సంప్రదించాలని హెచ్చరించారు. కొలనోస్కోపీ ద్వారా పేగుల్లోని పాలిప్స్‌ను ప్రారంభ దశలోనే గుర్తించి తొలగించడం ద్వారా పెద్దప్రేగు క్యాన్సర్‌ను నివారించవచ్చని, పాశ్చాత్య దేశాల్లో దీని వల్ల కేసులు గణనీయంగా తగ్గాయని తెలిపారు. ఈ కార్యక్రమంలో యశోద హాస్పిటల్స్ హైటెక్ సిటీ మెడికల్ గ్యాస్ట్రో ఎంటెరాలజిస్ట్ డాక్టర్ నవీన్ పోలవరపు, కార్పొరేట్ రిలేషన్స్ ఆఫీసర్ మహేష్, సంగారెడ్డి అధికారి గోపాల్ పాల్గొన్నారు.

## తెలుగు ఖ్యాతిని చాటి చెప్పిన మహనీయులు ఎన్టీఆర్

**మాజీ శాసనసభ్యులు కూన శ్రీశైలం గౌడ్**



**కుత్బుల్లాపూర్ ప్రతినిధి, మే 28 :**ఉమ్మడి రాష్ట్ర ముఖ్యమంత్రిగా తెలుగు ఖ్యాతిని ప్రపంచ దేశాలకు చాటి చెప్పిన మహనీయులు నందమూరి తారక రామారావు అని కుత్బుల్లాపూర్ మాజీ శాసనసభ్యులు కూన శ్రీశైలం గౌడ్ పేర్కొన్నారు. ఎన్టీఆర్ 103వ జయంతి సందర్భంగా గిరినగర్ డివిజన్ పరిధిలోని ఐడిపిఎల్ సమీపంలోని ఆదర్శనగర్ చౌరస్తాలో గల ఎన్టీఆర్ విగ్రహానికి పలువురు నాయకులు, కార్యకర్తలతో కలిసి పూలమాలలు వేసి నివాళులర్పించి ఆయన చేసిన సేవలను స్మరించుకున్నారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ ఎన్టీఆర్ సినిమా రంగంలోనూ, రాజకీయ రంగంలోనూ తనదైన ప్రత్యేక ముద్ర వేసుకున్న గొప్ప వ్యక్తి అని కొనియాడారు. పేద, బడుగు బలహీనవర్గాల ప్రజల సంక్షేమం కోసం అనేక సంక్షేమ పథకాలు ప్రవేశపెట్టి వారి అభ్యున్నతికి కృషి చేశారన్నారు. ఈ కార్యక్రమంలో మాజీ కార్పొరేటర్ బొడ్డు వెంకటేశ్వరరావు, మాజీ మున్సిపల్ వైస్ చైర్మన్ కటకం జయరాం, మాజీ కౌన్సిలర్ బి.రంగారావు, డివిజన్ బిఆర్ఎస్ అధ్యక్షులు ఏర్వ శంకరయ్య, నాయకులు రవీందర్ గుప్తా, కూన రాఘవేందర్ గౌడ్, మోటే శ్రీనివాస్ యాదవ్, గడ్డం రాజేందర్ రెడ్డి, బుయ్యని శివకుమార్, డి.రవి, దిలీప్, మల్లం శ్రీనివాస్, శంకర్ గౌడ్, తోకల శ్రీనివాస్, శ్రీకాంత్, చోటు ఓంకార్రెడ్డి, సురేందర్, క్రాంతి యాదవ్ తదితరులతో పాటు స్థానికులు, పలు పార్టీల కార్యకర్తలు పాల్గొని నివాళులర్పించారు.

# త్యాగానికి, ప్రేమకు ప్రతిరూపం బక్రీద్

## మంత్రి కొండా సురేఖ





**మట్టెవాడ, మే 28 (పీపుల్స్ డైరీ) :** మైనార్టీల సంక్షేమానికి, అభ్యున్నతికి ప్రజా ప్రభుత్వం నిబద్ధతతో పనిచేస్తోందని రాష్ట్ర మంత్రి దేవాదాయ, పర్యావరణ శాఖ మంత్రి కొండా సురేఖ తెలిపారు. బక్రీద్ పండుగను పురస్కరించుకుని గురువారం వరంగల్ నగరంలోని ఎల్బీనగర్, మట్టెవాడ, ఫోర్ట్ వరంగల్ ఈద్గాలలో నిర్వహించిన ప్రత్యేక ప్రార్థనల్లో మంత్రి కొండా సురేఖతో పాటు మాజీ ఎమ్మెల్సీ కొండా మురళీధర్ రావు పాల్గొన్నారు. ఈ సందర్భంగా ముస్లిం మత పెద్దలు, ఈద్గా కమిటీ సభ్యులు మంత్రి కొండా సురేఖ, కొండా మురళీధర్ రావులను శాలువాలతో సత్కరించి ఘనంగా గౌరవించారు. మంత్రి కొండా సురేఖ మాట్లాడుతూ బక్రీద్ పండుగ త్యాగానికి, విశ్వాసానికి, అల్లాహ్‌కు విధేయతకు ప్రతీక అని అన్నారు. తమ కుటుంబ సభ్యులుగా భావించి ఈద్గా ప్రార్థనలకు ఆహ్వానించిన ముస్లిం మత పెద్దలకు, కమిటీ సభ్యులకు, ప్రజలకు ఆమె కృతజ్ఞతలు తెలిపారు. దివంగత మాజీ ముఖ్యమంత్రి డాక్టర్ వైఎస్ రాజశేఖర్ రెడ్డి హయాంలో మైనార్టీలకు కల్పించిన రిజర్వేషన్ల ద్వారా ఎంతోమంది ముస్లింల జీవితాల్లో మార్పు వచ్చిందని తెలిపారు. ప్రస్తుతం ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి నాయకత్వంలో ప్రజా ప్రభుత్వం ముస్లిం మైనార్టీల సంక్షేమానికి కట్టుబడి పని చేస్తోందన్నారు. విద్య, ఉపాధి, ఆరోగ్య రంగాల్లో మైనార్టీల అభివృద్ధికి ప్రభుత్వం అనేక సంక్షేమ పథకాలు అమలు చేస్తోందని తెలిపారు. ముస్లింలు ఎదుర్కొంటున్న సమస్యలను ముఖ్యమంత్రి దృష్టికి తీసుకెళ్లి పరిష్కారానికి కృషి చేస్తామని హామీ ఇచ్చారు. సమాజంలో శాంతి, సామరస్యాలు నెలకొనాలని, ప్రజలందరూ ఆయురారోగ్యాలతో సుఖసంతోషాలతో ఉండాలని అల్లాను ప్రార్థించిన మంత్రి సురేఖ తెలంగాణ రాష్ట్రంతో పాటు ఉమ్మడి వరంగల్ జిల్లా ముస్లిం సోదర సోదరీమణులందరికీ బక్రీద్ పండుగ శుభాకాంక్షలు తెలిపారు. ఈ కార్యక్రమంలో ముస్లిం మత పెద్దలు, కాంగ్రెస్ నాయకులు, కార్యకర్తలు పాల్గొన్నారు.



## భక్తి శ్రద్ధలతో బక్రీద్ పండుగ వేడుకలు

**చిట్యాల, మే 28 (పీపుల్స్ డైరీ) :** మండల కేంద్రంలోని కౌసర్ఏ మజీద్ ఆవరణలోని ఈద్గా మైదానంలో చిట్యాల మండల ముస్లింలు గురువారం ఎంతో భక్తిశ్రద్ధలతో నమాజు చేసుకొని ఒకరినొకరు ఆలింగనం చేసుకుని బక్రీద్ పండుగ శుభాకాంక్షలు తెలియజేసుకున్నారు. ఈ సందర్భంగా మాజీ కోఆప్షన్ సభ్యులు మొహమ్మద్ రాజ్ మహమ్మద్ మాట్లాడుతూ ముస్లింలు ఎంతో భక్తి శ్రద్ధలతో జరుపుకునే పండుగలలో బక్రీద్ పండుగ ఒకటని త్యాగం ప్రేమ దైవభక్తికి ప్రతిరూపంగా బక్రీద్ పండుగ జరుపుకుంటారని తెలిపారు. ఈ సమావేశానికి ముఖ్యఅతిథిగా హాజరైన సబ్ ఇన్స్పెక్టర్ ఆఫ్ పోలీస్ చిట్యాల సతీష్ మాట్లాడుతూ పండుగలు సమాజంలో సంస్కృతిని తెలియజేస్తాయని ముఖ్యంగా ముస్లింలు బక్రీద్ పండుగను భక్తిశ్రద్ధలతో జరుపుకున్నందుకు శుభాకాంక్షలు తెలియజేశారు. ఈ కార్యక్రమంలో మజీద్ కమిటీ అధ్యక్ష కార్యదర్శులు అజమత్మియా హైదర్బాషా వైస్ ప్రెసిడెంట్ షఫీ జాయింట్ సెక్రెటరీ అక్బర్ ట్రెజరర్ షేక్ హుస్సేన్ కమిటీ సభ్యులు ఆటో అంకుష్ జలీల్ అశ్మతావలి అల్లి పాషా ఆరిఫ్ తిరుమలాపురం నవాబుపేట చిట్యాల గ్రామాలకు చెందిన ముస్లిం సోదరులు పాల్గొన్నారు.

## ఘనంగా బక్రీద్ వేడుకలు



**ఏన్కూరు., మే 28 (పీపుల్స్ డైరీ) :** త్యాగానికి ప్రతీక ఐయిన (ఈదు ఉల్ అజా ) బక్రీద్ పర్వదినాన్ని గురువారం మండల వ్యాప్తంగా ముస్లిం సోదరులు ఘనంగా నిర్వహించారు. ఏన్కూరు, గార్ల ఒడ్డు, తూతక లింగన్నపేట, బురద రాఘవాపురం, తిమ్మారావుపేట ఈద్గాల్లో ప్రత్యేక ప్రార్థనలు నిర్వహించారు. ఒకరికొకరు ఈద్ ముబారక్ శుభాకాంక్షలు తెలుపుతున్నారు. అనంతరం కుర్బానీ కార్యక్రమం నిర్వహించారు.

# ఆవును జాతీయ జంతువుగా ప్రకటించాలని ముస్లిం యువకుల విజ్ఞప్తి



**కేసముద్రం, మే 28 (పీపుల్స్ డైరీ) :** బక్రీద్ పర్వదినం సందర్భంగా కేసముద్రం ఈద్గా వద్ద ప్రత్యేక ప్రార్థనలు ముగిసిన అనంతరం ముస్లిం యువకులు ఆవును జాతీయ జంతువుగా ప్రకటించాలని కోరుతూ కేంద్ర, రాష్ట్ర ప్రభుత్వాలకు విజ్ఞప్తి చేశారు. ఈద్గా వద్ద ఫ్లెక్సీ ఏర్పాటు చేసి హిందూ ముస్లిం భాయ్ భాయ్ గో సంరక్షణ దేశ బాధ్యత అంటూ నినాదాలు చేశారు. కేసముద్రం విలేజ్ లోను ముస్లిం ఫ్లెక్సీ తో అవును జాతీయ జంతువుగా ప్రకటించాలని కోరారు. ఈ సందర్భంగా పలువురు ముస్లిం యువకులు మాట్లాడుతూ దేశంలో సామరస్య వాతావరణం కొనసాగాలంటే పరస్పర గౌరవ భావన అవసరమన్నారు. గోవు భారతీయ సంస్కృతి, రైతాంగ జీవన విధానంతో ముడిపడి ఉన్న జంతువని పేర్కొన్నారు. మతాలకు అతీతంగా గో సంరక్షణకు ప్రతి ఒక్కరూ సహకరించాలని కోరారు. దేశ ఐక్యత, సోదరభావం బలోపేతానికి ఇలాంటి కార్యక్రమాలు దోహదపడతాయని తెలిపారు.ఈ కార్యక్రమంలో కేసముద్రం మునిసిపాలిటీ, మండలంలోని వివిధ గ్రామాలకు చెందిన యువకులు, ముస్లిం పెద్దలు తదితరులు పాల్గొన్నారు.

## భక్తిశ్రద్ధలతో బక్రీద్ వేడుకలు

### మసీదుల్లో ప్రత్యేక ప్రార్థనలు.. పరస్పరం శుభాకాంక్షలు తెలిపుకున్న ముస్లిం సోదరులు

**నర్సింహులపేట, మే 28 (పీపుల్స్ డైరీ) :** మండలంలోని పలు గ్రామాల్లో గురువారం ముస్లిం సోదరులు బక్రీద్ పర్వదినాన్ని భక్తిశ్రద్ధలతో ఘనంగా నిర్వహించారు. ఉదయం నుంచే సంప్రదాయ దుస్తులు ధరించిన ముస్లింలు మసీదులకు చేరుకుని ప్రత్యేక ప్రార్థనలు నిర్వహించారు. అనంతరం ఒకరినొకరు ఆలింగనం చేసుకుంటూ "ఈద్ ముబారక్" అంటూ శుభాకాంక్షలు తెలియజేశారు. పర్వదిన వేడుకల్లో చిన్నారులు ప్రత్యేక ఆకర్షణగా నిలిచారు. గ్రామాల్లో ఆనందోత్సాహాల మధ్య బక్రీద్ సంబరాలు కొనసాగాయి. ఈ సందర్భంగా ఎస్సై బానోతు వెంకన్న ముస్లిం సోదరులకు బక్రీద్ శుభాకాంక్షలు తెలియజేశారు.



## ఘనంగా బక్రీద్ వేడుకలు



**ఆత్మకూరు, మే 28 (పీపుల్స్ డైరీ) :** త్యాగానికి ప్రతీక అయిన పవిత్ర బక్రీద్ పండుగను ఆత్మకూరు మండల వ్యాప్తంగా ముస్లిం సోదరులు గురువారం అత్యంత భక్తిశ్రద్ధలతో నిర్వహించారు. మండల కేంద్రంతో పాటు హౌజుబుజుర్గు ,కటాక్షపూర్, పెద్దాపురం, అక్కంపేట, మలక్‌పేట, పెంచికలపేట తదితర గ్రామాల్లోని ముస్లింలు తెల్లవారుజాము నుంచే కొత్త వస్త్రాలు ధరించి ఈద్గా మైదానాలకు చేరుకున్నారు. అక్కడ ప్రత్యేక సామూహిక నమాజ్ నిర్వహించి, దేశ శాంతి, సౌభాగ్యం కోసం ప్రార్థించారు. ప్రార్థనలకు ముందు మత పెద్దలు బక్రీద్ విశిష్టతను వివరించారు. త్యాగం, కరుణ, సోదరభావం స్ఫూర్తితో ప్రతి ఒక్కరూ జీవించాలని, పేదలను ఆదుకోవాలని సందేశమిచ్చారు. హౌజుబుజుర్గు గ్రామంలో మస్జిద్ ఆబీదా యూసఫ్ కమిటీ ఆధ్వర్యంలో బక్రీద్ పండుగ వెడుకలు ఘనంగా నిర్వహించారు. మత గురువు షేక్ ఫయాజ్ బక్రీద్ పండుగ విశిష్టత ను తెలిపారు. ప్రార్థనల అనంతరం ముస్లిం సోదరులు ఒకరినొకరు ఆలింగనం చేసుకుని బక్రీద్ శుభాకాంక్షలు తెలుపుకున్నారు. పలు గ్రామాల్లో ఇతర మతాలకు చెందిన ప్రజాప్రతినిధులు, నాయకులు ఈద్గాల వద్దకు వచ్చి శుభాకాంక్షలు తెలపడంతో మతసామరస్యం వెల్లివిరిసింది.పండుగను పురస్కరించుకుని ఎలాంటి అవాంఛనీయ ఘటనలు జరగకుండా స్థానిక పోలీసులు పటిష్ట బందోబస్తు నిర్వహించారు. ఈ కార్యక్రమంలో మస్జిద్ కమిటీ కార్యదర్శి సయ్యద్ వలి, సభ్యులు సయ్యద్ కరీం, వార్డు సభ్యులు షేక్ కమాల్, షేక్ సలీం, ముస్లిం పెద్దలు షేక్ మౌల, కరీం, యాకుబ్ , అజీజ్ పాల్గొన్నారు.



## అల్లాహ్ కరుణా కటాక్షాలు ప్రజలందరిపై ఉండాలి : మహ్మద్ రఫీ

**మొగుళ్ళపల్లి, మే 28 (పీపుల్స్ డైరీ) :** మండలంలో బక్రీద్ పర్వదినం సందర్భంగా అల్లాహ్ కరుణాకటాక్షాలు ప్రజలందరిపై ఉండాలని చిట్యాల ఏఎంసి వైస్ చైర్మన్ మహమ్మద్ రఫీ అన్నారు. మొగుళ్ళపల్లి మండలంలో అన్ని గ్రామలకు చెందిన ముస్లిం సోదరులు ఈద్ అల్ అధా ( భక్రీద్ )పండుగను గ్రామ శివారులోని ఖబరస్తాన్ లో బక్రీద్ పండుగను గురువారం ఉదయం ఏడు గంటల నుండి మత పెద్దల సమక్షంలో బక్రీద్ పండుగ ప్రత్యేక నమాజ్ చేసి ఘనంగా జరుపుకున్నారు. బక్రీద్ పర్వదినం సందర్భంగా చిట్యాల ఏఎంసి వైస్ చైర్మన్ మహమ్మద్ రఫీ ముస్లిం సోదరులకు బక్రీద్ శుభాకాంక్షలు తెలియజేశారు. మహమ్మద్ రఫీ బక్రీద్ పర్వదినాన్ని పురస్కరిం చుకొని మాట్లాడుతూ. త్యాగం, ప్రేమ, సేవ, దయ, సహనం తో ఈ పవిత్ర బక్రీద్ పర్వదినం ఆనందం శాంతి ఐక్యత నింపాలని. దేశంలో శాంతి సామరస్యాలు నెలకొనాలని అల్లా కరుణ కటాక్షాలు అందరిపై ఉండాలని ఏఎంసి వైస్ చైర్మన్ మహమ్మద్ రఫీ అల్లాకు ప్రత్యేక దువా చేశారు. మండల ప్రజలు ముస్లిం సోదరులను ఆప్యాయంగా పలకరించగా ఒకరినొకరు మిఠాయిలు పంచుకున్నారు. ఈ కార్యక్రమంలో మహమ్మద్ యూసుఫ్ పాషా, రషీద్ భాష, ఉస్మాన్ అబ్దుల్ రహీం సుకూర్ అబ్దుల్ నబీ, సర్వర్ హుస్సేన్ జిలాని, ముస్లిం సోదరులు పాల్గొన్నారు.

## మాజీ ఎమ్మెల్యే గండ్ర పరామర్శ

**గణపురం, మే 28 (పీపుల్స్ డైరీ) :** గణపురం మండలంలో ఇటీవల మృతిచెందిన బాధిత కుటుంబాలను భూపాలపల్లి మాజీ ఎమ్మెల్యే గండ్ర వెంకటరమణా రెడ్డి గురువారం పరామర్శించారు. అప్పయ్యపల్లికి చెందిన బిఆర్ఎస్ నాయకుడు నోముల సాంబయ్య సతీమణి వనమాల అనారోగ్యంతో మృతిచెందగా వారి ఇంటికి వెళ్లి పార్థివదేహానికి పూలమాల వేసి నివాళులర్పించారు. అనంతరం నగరంపల్లిలో కొడారి సాంబయ్య, కొండాపూర్‌లో ల్యాగళ్ల వెంకన్న కుటుంబాలను పరామర్శించి ప్రగాఢ సానుభూతి తెలిపారు. ఈ కార్యక్రమంలో నాయకులు మోతే కరుణాకర్ రెడ్డి, సర్పంచ్‌లు కొడారి హైమవతి, ఉడుత సాంబయ్య, రాకేష్, మద్దెల విజయ, మాజీ సర్పంచ్ పెంచాల రవీందర్ తదితరులు పాల్గొన్నారు.



## మొదటి తేదీనే వేతనాలు ఇచ్చేలా చేసిన సీఎంకు కృతజ్ఞతలు

**నల్లబెల్లి, మే 28 (పీపుల్స్ డైరీ) :** గత రెండు నెలల నుండి గ్రామపంచాయతీ పారిశుద్ధ్య సిబ్బందికి ప్రతినెల వేతనాలు చెల్లించాలని, ఆదివారం సెలవు దినంగా ప్రకటించాలని, కార్మికులుగా గుర్తిస్తూ కార్మిక చట్టాలను వర్తింపజేయాలని గ్రామపంచాయతీ పారిశుధ్య సిబ్బందిని సంఘటితం చేసి ఉన్నత అధికారులు ప్రభుత్వం దృష్టికి తీసుకురావడంలో, సిపిఐ పార్టీ విశేష కృషి చేసిందని, సిపిఐ ఎమ్మెల్యే ఎమ్మెల్సీ కూనంనేని ని సాంబశివరావు, నెల్లికంటి సత్యంతో కూడిన బృందం రాష్ట్ర ముఖ్యమంత్రితో కార్మికుల సమస్యలపై చర్చించినందుకు స్పందించిన ముఖ్యమంత్రి ప్రతినెల మొదటి తేదీననే వేతనాలు చెల్లించాలని నిర్ణయం తీసుకున్నందుకు సిపిఐ పార్టీకి మరియు రాష్ట్ర ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డికి కృతజ్ఞతలు తెలుపుతున్నట్టు ఏఐటీయూసీ గ్రామపంచాయతీ పారిశుద్ధ్య సంఘం మండల కోశాధికారి మామిడిపల్లి రవి చెప్పారు. మండల కేంద్రమైన నల్లబెల్లిలో జరిగిన మల్టీపర్పస్ వర్కర్స్ మండల కమిటీ సమావేశంలో రవి మాట్లాడుతూ ప్రభుత్వ నిర్ణయాన్ని అభినందిస్తున్నామన్నారు . ఇదివరకే పెండింగ్ లో ఉన్న వేతనాలన్నిటిని జూన్ మొదటి తారీకు వరకు క్లియరెన్స్ చేయాలని అన్నారు అంతే కాకుండా పారిశుద్ధ్య సిబ్బందిని రాష్ట్ర ప్రభుత్వం కార్మికులుగా గుర్తిస్తూ కార్మిక చట్టాలను రక్షణలను వర్తింపచేయాలన్నారు. ఈ సమావేశంలో సిపిఐ మండల కార్యదర్శి బట్టు సాంబయ్య ఎంపీడబ్ల్యు సంఘం గౌరవ అధ్యక్షులు జన్ను సుదర్శన్ మండల నాయకులు అంబి రాజు లోనె లింగయ్య కనకం రాజు గుండెబోయిన ఐలయ్య తదితరులు పాల్గొన్నారు.




## ప్రజా పాలన పేరుతో సర్కారు నియంతృత్వ ధోరణి : తిరుపతి



**మొగుళ్ళపల్లి మే 28 (పీపుల్స్ డైరీ) :** కాంగ్రెస్ ప్రభుత్వం మోసపూరిత హామీలతో అధికారంలోకి వచ్చి, నియంతృత్వ ధోరణి వహిస్తున్నదని బి ఆర్ ఎస్ మొగుళ్లపల్లి మండల నాయకులు దానవీని తిరుపతి అన్నారు ఆయన గురువారం మాట్లాడుతూ. కాంగ్రెస్ పార్టీ ప్రజా పరిపాలనలో పూర్తిగా విఫలమైందని, ప్రజల్లో కాంగ్రెస్ పార్టీపై తీవ్ర వ్యతిరేకత పెరుగుతున్నందున ప్రజల స్వరాష్ట్ర ఆకాంక్షను నెరవేర్చిన బీఆర్ఎస్ వైపే ప్రజలు మొగ్గు చూపుతున్నా రని, తెలంగాణ రాష్ట్రంలో రాబోయేది బీఆర్ఎస్ ప్రభుత్వమేనని. ప్రజా పాలన పేరుతో అధికారంలోకి వచ్చిన కాంగ్రెస్ ప్రభుత్వం నియంతృత్వ ధోరణితో వ్యవహరిస్తుందని తీవ్రంగా విమర్శించారు. ధాన్యం కొనుగోలు అంశంపై ప్రభుత్వాన్ని ప్రశ్నించినందుకే జగిత్యా ల ఆర్టీసీ డ్రైవర్ అశోక్ పై సస్పెన్షన్ విధించడం దారుణమన్నారు. వరిధాన్యం కేంద్రాల్లో కాంగ్రెస్ ప్రభుత్వం పార్టీ కార్యకర్తలను కొనుగోలు కేంద్రాల ఇన్చార్జీలుగా నియమించుకుని రైతాంగాన్ని విపరీతమైన దోపిడీకి గురిచేస్తుందన్నారు. ఇటీవల కురిసిన భారీ వర్షం వల్ల తడిసిన ధాన్యాన్ని ప్రభుత్వమే కొనుగోలు చేసి, రైతులకు న్యాయం చేయాలని డిమాండ్ చేశారు.



# ఘనంగా మాజీ ముఖ్యమంత్రి ఎన్టీఆర్ జయంతి వేడుకలు

**మట్టెవాడ, మే 28 (పీపుల్స్ డైరీ) :** ప్రజలే దేవుళ్ళు. సమాజమే దేవాలయం అని నమ్మిన సిద్ధాంతంతో పుట్టిన పార్టీ తెలుగుదేశం పార్టీ అని తెలుగుదేశం పార్టీ రాష్ట్ర మాజీ కార్యదర్శి చిలువేరు రవీందర్ అన్నారు. గురువారం తెలుగుదేశం పార్టీ వ్యవస్థాపక అధ్యక్షులు, ఉమ్మడి ఆంధ్రప్రదేశ్ మాజీ ముఖ్యమంత్రి విశ్వవిఖ్యాత నట సార్వభౌమ నటరత్న పద్మశ్రీ డాక్టర్ నందమూరి తారక రామారావు 103వ జయంతి సందర్భంగా వరంగల్ తూర్పు కార్యాలయంలో తెలుగుదేశం పార్టీ నాయకులు, కార్యకర్తలు, అభిమానులు కేక్ కట్ చేసి అన్న జయంతి వేడుకలను ఘనంగా నిర్వహించారు. ఈ సందర్భంగా చిలువేరు రవీందర్ మాట్లాడుతూ 1982 మార్చి 29 తెలంగాణ గడ్డపై హిమాయత్ నగర్ లో పురుడు పోసుకున్న తెలుగుదేశం పార్టీ 9 మాసాల్లోనే ముఖ్యమంత్రి పీఠాన్ని అధిరోహించిన నాయకుడు అన్న ఎన్టీఆర్ పార్టీ స్థాపించిన తొలినాళ్లలో ఉమ్మడి ఆంధ్రప్రదేశ్ మొత్తం 35 వేల కిలోమీటర్లు చైతన్య రథంపై ప్రజల వద్దకు వెళ్లారు అన్న ఎన్టీఆర్ ఉమ్మడి ఆంధ్రప్రదేశ్ 289 అసెంబ్లీ స్థానాల్లో 128 మంది గ్రాడ్యుయేట్లు 28 మంది పోస్ట్ గ్రాడ్యుయేట్లు 20 మంది డాక్టర్లు 8 స్థానంలో ఇంజనీర్లు 47 స్థానాల్లో లాయర్లను ఎన్నికల బరిలో నిలబెట్టిన నాయకుడు అన్న ఎన్టీఆర్ అని కొనియాడారు. ఎన్నో అభివృద్ధి, సంక్షేమ కార్యక్రమాలు చేపట్టిన అన్న నందమూరి తారక రామారావు తెలంగాణలో పోలీస్ పటేల్ పట్వారి వ్యవస్థను రద్దుచేసి తెలంగాణకు నిజమైన స్వతంత్రాన్ని ఇచ్చిన మహనీయుడు, ఈరోజు భారతదేశం మొత్తంలో రాష్ట్రాలు అన్న ప్రవేశపెట్టిన సంక్షేమ పథకాల బాటలో నడుస్తున్నాయంటే తెలుగువాడిగా నాకెంతో గర్వంగా ఉందని చిలువేరు రవీందర్ అభిప్రాయం వ్యక్తం చేశారు. ఈ కార్యక్రమంలో తెలుగుదేశం పార్టీ నాయకులు కాంద్రాతి చిన్న రవి, శిరబోయిన రాజు, తౌటమ్ సంపత్ కుమార్, చుంచు మాధవ్, బజ్జూరి వీరేశం, కాంద్రాతి రాజు, పోలెపాక సాయికుమార్, ఎన్టీఆర్, మొగిలి, స్థానిక ప్రజలు పాల్గొన్నారు.

# ఘనంగా ఎన్టీఆర్ జయంతి వేడుకలు


**ఏన్కూరు., మే 28 (పీపుల్స్ డైరీ) :** ఉమ్మడి ఆంధ్రప్రదేశ్ మాజీ ముఖ్యమంత్రి, తెలుగుదేశం పార్టీ వ్యవస్థాపకులు స్వర్గీయ నందమూరి తారక రామారావు జయంతి వేడుకలను గురువారం ఏన్కూరులో ఘనంగా నిర్వహించారు. తెలుగుదేశం పార్టీ శ్రేణులు, అభిమానులు ప్రధాన సెంటర్ లో గల ఎన్టీఆర్ విగ్రహానికి పూల మాలలు నివాళులర్పించారు. అనంతరం కేక్ కట్ చేసి స్వీట్లు పంపిణీ చేశారు. ఈ సందర్భంగా పలువురు వక్తలు ప్రసంగించారు. తెలుగు ప్రజలకు చేసిన సేవలను కొనియాడారు. ఈ కార్యక్రమంలో



మాజీ జెడ్పిటిసి కోపెల శ్యామల, తాళ్లూరి అప్పారావు, జాస్తి జనార్ధన్, తోట రాధాకృష్ణ, ఎల్లంపల్లి వేణు,మాదినేని లెనిన్, సాయిలి నాగయ్య, తోట గిరిజ, మేడా ధర్మారావు, మాదినేని అశోక్ తదితరులు పాల్గొన్నారు.

## ఎన్టీఆర్ జీవితం అందరికి మార్గదర్శకం

**ఖమ్మం, మే 28 (పీపుల్స్ డైరీ) :** ఉమ్మడి రాష్ట్ర పూర్వ ముఖ్యమంత్రి, తెలుగువారి ఆత్మగౌరవాన్ని దశ దిశలా చాటి చెప్పిన దివంగత నందమూరి తారక రామారావు జయంతి పురస్కరించుకొని గురువారం వారధి ఫౌండేషన్ చైర్మన్ చింతనిప్పు కృష్ణ చైతన్య ఘనంగా నివాళులర్పించారు. స్థానిక ఎన్టీఆర్ సర్కిల్ లోని నందమూరి తారక రామారావు విగ్రహానికి పూలమాల వేసి నివాళులర్పించారు. ఈ సందర్భంగా చింతనిప్పు కృష్ణ చైతన్య మాట్లాడుతూ... తెలుగుజాతి గౌరవాన్ని దేశ విదేశాలలో ఇనుమడింపజేసి తెలుగు భాషకు కీర్తి ప్రతిష్టలు తీసుకుని వచ్చిన అన్న ఎన్టీఆర్ జీవితం ప్రతి ఒక్కరికి మార్గదర్శకం అని తెలిపారు. ఎన్టీఆర్ చూపిన మార్గంలో తెలుగువారి ప్రతిష్ట పెరిగేలా కృషి చేయాల్సిన బాధ్యత ప్రతి



ఒక్కరిపై ఉందని తెలిపారు. ఈ కార్యక్రమంలో మాజీ కార్పొరేటర్ మోతారపు శ్రావణి సుధాకర్, ఎన్టీఆర్ అభిమానులు పాల్గొన్నారు.

# పద్మాపురం శివారులో ఘోర రోడ్డు ప్రమాదం

## టిప్పర్ లారీ ఢీకొని మహిళ మృతి.. ఇద్దరికి తీవ్ర గాయాలు



**నల్లబెల్లి, మే 28 (పీపుల్స్ డైరీ) :** నల్లబెల్లి మండలం పద్మాపురం గ్రామ శివారులో గురువారం జరిగిన ఘోర రోడ్డు ప్రమాదంలో ఓ మహిళ మృతి చెందగా, ఆమె ఇద్దరు పిల్లలకు తీవ్ర గాయాలయ్యా యి. నల్లబెల్లి పోలీసులు తెలిపిన వివరాల ప్రకారం.. మహబూబా బాద్ జిల్లా కొత్తగూడ మండలం సాదిరెడ్డిపల్లి గ్రామానికి చెందిన ఈసం సులోచన, ఆమె కుమారుడు రాహుల్, కుమార్తె సుధీక్షతో కలిసి మోటార్ సైకిల్‌పై పడిగాపురం గ్రామంలోని తమ బంధువుల ఇంటికి బయలుదేరారు.మధ్యాహ్నం సుమారు 11:30 గంటల సమయంలో వారు పద్మాపురం గ్రామ శివారులోకి చేరుకోగానే, ఎదురుగా వస్తున్న ఒక టిప్పర్ లారీ అతివేగంగా, నిర్లక్ష్యంగా వచ్చి వారి బైక్‌ను బలంగా ఢీకొట్టింది. ఈ ప్రమాదంలో ముగ్గురు రోడ్డుపై పడిపోగా, సులోచన తలకు బలమైన గాయం కావడంతో పాటు రాహుల్, సుధీక్షలు కూడా తీవ్రంగా గాయపడ్డారు.స్థానికులు వెంటనే స్పందించి 108 అంబులెన్స్ ద్వారా క్షతగాత్రులను నర్సంపేట ప్రభుత్వ ఆసుపత్రికి తరలించారు. అయితే, అక్కడ చికిత్స పొందుతూ పరిస్థితి విషమించి మధ్యాహ్నం 1:20 గంటల ప్రాంతంలో ఈసం సులోచన మృతి చెందినట్లు పోలీసులు ధృవీకరించారు. మిగిలిన ఇద్దరు పిల్లలు ప్రస్తుతం ఆసుపత్రిలో అత్యవసర చికిత్స పొందుతున్నారు.ప్రమాదానికి కారణమైన టిప్పర్ లారీ డ్రైవర్‌ను జార్ఖండ్ రాష్ట్రానికి చెందిన పాండే టోపానోగా గుర్తించారు. మృతురాలి సోదరుడు వట్టం సుధర్షన్ ఇచ్చిన ఫిర్యాదు మేరకు కేసు నమోదు చేసి, దర్యాప్తు చేపట్టినట్లు నల్లబెల్లి ఎస్సై ప్రసన్న కుమార్ వెల్లడించారు.

# ఎన్టీఆర్‌కు భారతరత్న ఇవ్వాలి

## జయంతి వేడుకల్లో టిడిపి వీరాభిమాని ఆర్పీ గణేష్



**గణపురం, మే 28 (పీపుల్స్ డైరీ) :** తెలుగు జాతి గర్వకారణం, కోట్లాది మంది ప్రజల ఆరాధ్య నాయకుడు, మాజీ ముఖ్యమంత్రి నందమూరి తారక రామారావుకు భారత అత్యున్నత పురస్కారం "భారతరత్న" ప్రదానం చేయాలని తెలుగుదేశం పార్టీ వీరాభిమాని ఆర్పీ గణేష్ డిమాండ్ చేశారు. ఎన్టీఆర్ జయంతిని పురస్కరించుకుని బుధవారం గణపురం మండల కేంద్రంలో ఘనంగా నిర్వహించిన వేడుకల్లో ఆయన పాల్గొని ఎన్టీఆర్ విగ్రహానికి పాలాభిషేకం చేసి పూలమాలలు వేసి ఘన నివాళులర్పించారు. ఈ సందర్భంగా ఆర్పీ గణేష్ మాట్లాడుతూ.. తెలుగు ప్రజల ఆత్మగౌరవాన్ని దేశవ్యాప్తంగా చాటిచెప్పిన మహానేత ఎన్టీఆర్ అని కొనియాడారు. రాజకీయాల్లో కొత్త ఒరవడిని తీసుకొచ్చి పేద ప్రజల సంక్షేమానికి ఎనలేని సేవలు అందించారని పేర్కొన్నారు. తెలుగు సంస్కృతి, సంప్రదాయాలకు ఎన్టీఆర్ చేసిన సేవలు చిరస్మరణీయమని అన్నారు. అలాంటి మహానుభావుడికి ఇప్పటికైనా కేంద్ర ప్రభుత్వం భారతరత్న ప్రకటించాలని డిమాండ్ చేశారు. అలాగే రాష్ట్ర ప్రభుత్వం ఎన్టీఆర్ జయంతి వేడుకలను అధికారికంగా నిర్వహించాలని కోరారు. యువత ఎన్టీఆర్ ఆశయాలను ఆదర్శంగా తీసుకుని సమాజ సేవలో ముందుండాలని పిలుపునిచ్చారు. కార్యక్రమంలో స్థానిక నాయకులు, కార్యకర్తలు, అభిమానులు పెద్ద సంఖ్యలో పాల్గొని ఎన్టీఆర్ సేవలను స్మరించుకున్నారు.

# ప్రతి ఇంటికీ వెళ్లి ఓటరు జాబితాపై అవగాహన కల్పించాలి

## ప్రత్యేక సమగ్ర సవరణపై బీజేపీ

**నర్సింహులపేట, మే 28 (పీపుల్స్ డైరీ):** ప్రత్యేక సమగ్ర సవరణ--2026 కార్యక్రమాన్ని గ్రామ స్థాయి నుంచి బూత్ స్థాయివరకు విస్తృతంగా తీసుకెళ్లాలని బీజేపీ నాయకులు పిలుపునిచ్చారు. నర్సింహులపేట మండల కేంద్రంలో బీజేపీ మండల అధ్యక్షుడు సూరబోయిన సతీష్ యాదవ్ ఆధ్వర్యంలో నిర్వహించిన మండల స్థాయి కార్యాశాలలో డోర్నకల్ మాజీ కన్వీనర్ బాల్గూరి వెంకట్ రెడ్డి ముఖ్య అతిథిగా పాల్గొన్నారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ.. ప్రజాస్వామ్య వ్యవస్థలో ఓటరు జాబితా కీలకమని, అర్హులైన ప్రతి ఒక్కరి పేరు నమోదు అయ్యేలా కార్యకర్తలు కృషి చేయాలని సూచించారు. బూత్ స్థాయి కార్యకర్తలు ప్రతి ఇంటికీ వెళ్లి ప్రత్యేక సమగ్ర సవరణపై ప్రజలకు అవగాహన కల్పించాలని అన్నారు. యువత కొత్త ఓటర్లుగా నమోదు చేసుకునేలా చర్యలు చేపట్టాలని కోరారు. పార్టీ బలోపేతంలో కార్యకర్తల పాత్ర అత్యంత ముఖ్యమని, ప్రజలతో మమేకమై పార్టీ సిద్ధాంతాలను గ్రామ స్థాయిలోకి తీసుకెళ్లాలని తెలిపారు.ఈ కార్యక్రమంలో మాజీ మండల అధ్యక్షుడు చిలువేరు కరుణాకర్, మండల ప్రధాన కార్యదర్శులు కుమారస్వామి, జంపయ్య, ఉపాధ్యక్షుడు నెలకొర్తి సత్యనారాయణరెడ్డి, నాయకులు దాసరి వీరన్న, డోనికేనా శ్రీనివాస్, కాలు నాయక్, బీజేవైఎం మండల అధ్యక్షుడు పొడుపుగంటి అంజి తదితరులు పాల్గొన్నారు.



# ప్రభుత్వ చేతగానితనంతోనే పూసపల్లి నిర్మాణంలో తీవ్ర జాప్యం

**ఇల్లందు (భద్రాద్రి కొత్తగూడెం) మే 28 (పీపుల్స్ డైరీ) :** పూసపల్లి ఓసిని పునరుద్ధరించకుండా మాట్లాడే హక్కు కాంగ్రెస్ పార్టీ నాయకులకు లేదు. కేవలం ఇల్లందు ఎమ్మెల్యే కోరం కనకయ్య కుటుంబం వల్లనే పూసపల్లి ఓసి నిర్మాణంలో తీవ్ర జాప్యం జరుగుతుంది. పూసపల్లి ఓసి నిర్మాణం కేవలం పూర్తిగా కాంగ్రెస్ పార్టీ స్థానిక ఎమ్మెల్యే కోరం కనకయ్య వైఫల్యం వల్లనే తీవ్ర జాప్యం జరుగుతుందంటూ ఆగ్రహం వ్యక్తం చేశారు. గురువారం ఇల్లందు నియోజకవర్గ భారత రాష్ట్ర సమితి కార్యాలయం నందు, భారత రాష్ట్ర సమితి జిల్లా సీనియర్ నాయకులు సిలివెరి సత్యనారాయణ, మాజీ పట్టణ ప్రధాన కార్యదర్శి పరుచూరి వెంకటేశ్వర్లు ఆగ్రహం వ్యక్తం చేశారు. ఈ సందర్భంగా మాట్లాడుతూ గతంలో సింగరేణి యాజమాన్యం ట్రుట్ ఫిట్ మైన్, జెకె 5 ఓసి మూతపడుతుందని సింగరేణి పుట్టినిల్లు అయిన ఇల్లందు మనుగడని దృష్టిలో ఉంచుకొని ఆనాటి తొలి ముఖ్యమంత్రి కేసీఆర్ వాటిని పునరుద్ధరించడం జరిగిందని ఆ ఒక్క ఘనత కేవలం మా టిఆర్ఎస్ పార్టీ అనే విషయాన్ని ఐ ఎన్ టి సి నాయకులు గుర్తు చేసుకోవాలని చెప్పారు. పూసపల్లి నిర్మాణం ఆగిపోయింది కేవలం ఎన్విరాన్మెంటల్ అనుమతి లేదనో లేదా ఫారెస్ట్ క్లియరెన్స్ లేదనో కాదు, పూసపల్లి ప్రభావిత ప్రాంతాలలో స్థానిక ఎమ్మెల్యే కోరం కనకయ్య, భార్య కోరం లక్ష్మి , సోదరుడు కోరం సురేందర్ కోరమ్ ఉమా పేర్లమీద ఉన్న రాయించిన భూమికి ఆర్ అండ్ ఆర్ ప్యాకేజీ రాదని అది సెటిల్మెంట్ అవ్వలేదన్న కారణంతోనే కేవలం ఒక కుటుంబ స్వార్థం కోసం ఇల్లందు భవిష్యత్తుని ప్రశ్నార్ధకంగా మారుస్తున్నారని, దీనికి సంబంధించిన పూర్తి వివరాలు మా దగ్గర ఆధారాలతో సహా ఉన్నాయని, ఇక్కడ ఉన్న పూసపల్లి ఓసి లో మీరు స్వతహాగా సర్వే చేయించుకున్న ల్యాండ్ 100 ఎకరాలకు ఒక గజం తక్కువ ఉన్నా కూడా రాజీనామా చేసే ధైర్యం మీ ఎమ్మెల్యే కోరం కనకయ్య కి ఉందా. రాజీనామా చేయాల్సింది మీరు కాదు గోచికొండ సత్యనారాయణ, ఇదే మాట మీ ఎమ్మెల్యే కోరం కనకయ్య ని వారి సోదరుడు కోరం సురేందర్ ని చెప్పమనండి అని సవాల్ విసిరారు. వారు సర్వే చేయించుకున్న 100 ఎకరాల భూమి ఆర్ అండ్ ఆర్ ప్యాకేజీ కింద రావడం లేదనే కారణం తోనే పూసపల్లి ఓసి నిర్మాణంలో అలసత్వం నిర్లక్ష్యం వహిస్తున్నారని, అంతేకాకుండా ఊరి చివర ప్రాంతాలలో ఉన్న గుట్టలను కూడా వదలకుండా సర్వే చేయించుకుని పట్టాలు చేయించుకున్న ఘనత మీది, మీ ఎమ్మెల్యేది. హరిప్రియను విమర్శించే అర్హత మీది కాదు గోచికొండ సత్యనారాయణ, జె వెంకటేశ్వర్లు, మాజీ ఎమ్మెల్యే హరిప్రియ చేసిన అభివృద్ధి ఏంటిది అనేది ఈరోజు నిర్మితమవుతున్న 100 పడకల ఆసుపత్రిని చూస్తే అర్థమవుతుంది, ఒక



డయాలసిస్ చూస్తే అర్థమవుతుంది, రోజు వేలాది మంది ప్రయాణించే ఇల్లందు ప్రధాన రహదారి కనిపిస్తుంది, చిరకాల వాంఛ అయిన బస్ డిపో కనిపిస్తుంది.ఇవన్నీ చూడలేని నువ్వు ఏం అభివృద్ధి చేశారని అడుగుతున్నావు అంటే నీకు కళ్ళు ఉన్నాయో ఉండి కనిపిస్తున్నాయో లేదో అర్థం కావడం లేదు అని ఎద్దేవా చేశారు.మీరు అభివృద్ధిలోకి వచ్చిన ఈ మూడున్నర సంవత్సరాల కాలంలో చేసిన అభివృద్ధి ఏమిటి అని సూటిగా ప్రశ్నించారు. గోచికొండ సత్యనారాయణ మీరు ఇల్లందు నుండి ఎందుకు బదిలీ అయ్యారు అనే విషయం తెలుసుకోకుండా అదేవిధంగా జే.వెంకటేశ్వర్లు మీ అక్రమ కేసులు అన్నీ తెలుసు ఇంకోసారి మా బిఆర్ఎస్ పార్టీ మీద మాజీ ఎమ్మెల్యే హరిప్రియ నాయక్ మీద అవాకులు చవాకులు పేలితే ఆధారాలతో సహా అన్ని విషయాలు బయట పెట్టాల్సి వస్తుందని హెచ్చరించారు.మొన్న జరిగిన మున్సిపల్ ఎన్నికల్లో రెండు వార్డులలో టికెట్ ఆశించగా ఏ వార్డులో కూడా టికెట్ దక్కకపోయేసరికి భంగపడి మతిభ్రమించి గోచికొండ సత్యనారాయణ తన ఉనికిని కాపాడుకోవడం కోసమే ఏదో హంగు ఆర్భాటం చేస్తూ ప్రెస్మీట్ నిర్వహిస్తున్నారని ఎద్దేవా చేశారు. ఈరోజు మాట్లాడుతున్న మీకు కేవలం పూసపల్లి ఓసీను పునరుద్ధరించిన తర్వాతనే మీకు మాట్లాడే నైతిక హక్కు ఉంటుంది తప్ప, మీకు మాట్లాడే హక్కు ఐ ఎన్ టి యు సి నాయకులకు కాంగ్రెస్ పార్టీ నాయకులకు లేదు. టేకులపల్లి హాస్పిటల్ నిర్మితమ ఒక ముందు అక్కడ హరి సింగ్ ల్యాండ్ ఉండేదని సింగరేణి కోటస్ నిర్మిత ఒక ముందే అక్కడ హరి సింగ్ పేరు మీదట భూములు ఉండేవని సింగరేణి నుండి హరి సింగ్ కి భూమి వచ్చిందా హరి సింగ్ నుండి సింగరేణి భూమి వెళ్లిందా అనేది ఆధారాలతో సహా ఇప్పటికి సర్టిఫికెట్లు ఉన్నాయని తెలిపారు. అభివృద్ధి పేరుతో ఆరోజు పార్టీ మారిన మీ ఎమ్మెల్యే కోరం కనకయ్య హయాం లో ఇల్లందు నియోజకవర్గంలో చేయించిన అభివృద్ధి పనిని ఒక్కటైనా చూయించండి అని ఆనాడు అభివృద్ధి పేరిట పార్టీ మారిన ఆనాటి ఎమ్మెల్యే హరిప్రియ నాయక్ ఇల్లందుకి ఏం చేశారనేది ఇల్లందు ప్రజానీకానికి తెలుసు కాంగ్రెస్ పార్టీ నాయకులకు కనిపించక పోయిన, ఇల్లందు ప్రజలకు తెలుసు అని గుర్తు చేశారు.. మూతబడిన 30 పడకల ఆసుపత్రిని రూపాంతరం చెందించి దానిని వాడుకలోకి తీసుకువచ్చి ఇక్కడ గైనకాలజిస్ట్ ఏర్పాటు చేయించి, గర్భిణీ స్త్రీలకు ఇక్కడనే టిపా స్కానింగ్ తో పాటు శస్త్ర చికిత్సలు నిర్వహిస్తే నేడు ఇల్లందు గర్భిణీలకు టిపా స్కానింగ్ కూడా అందు బాటులో లేని దరిద్ర పాలన నేటి కాంగ్రెస్ పరిపాలన అని దుయ్యబట్టారు. మా హయాంలో జరిగిన ఇల్లందు అభివృద్ధి గురించి మాట్లాడుకుంటూ పోతే నీకు తిరగడానికి ఇల్లందు ప్రాంతంలో మొహం కూడా ఉండదని దుయ్యబట్టారు. కార్యక్రమంలో యువజన సోషల్ మీడియా నాయకులు గిన్నారపు రాజేష్, కాసాని హరిప్రసాద్, సత్తాల హరికృష్ణ, షేక్ చాంద్ పాషా పాల్గొన్నారు.

# రాష్ట్రంలోనే మోడల్ నియోజకవర్గంగా మధిరను తీర్చిదిద్దడమే లక్ష్యం



## ఎర్రుపాలెం మండలంలో పలు అభివృద్ధి పనులకు శంకుస్థాపనలు చేసిన డిప్యూటీ సీఎం

**ఖమ్మం, మే 28 (పీపుల్స్ డైరీ) :** మధిర నియోజకవర్గాన్ని రాష్ట్ర స్థాయిలోనే మోడల్ నియోజకవర్గంగా తీర్చిదిద్దడమే లక్ష్యంగా పనిచేస్తున్నామని రాష్ట్ర ఉప ముఖ్యమంత్రి భట్టి విక్రమార్క తెలిపారు. గురువారం ఎర్రుపాలెం మండలంలో విస్తృతంగా పర్యటించిన ఉప ముఖ్యమంత్రి భట్టి విక్రమార్క ఎన్‌పీడీసీఎల్ సీఎండీ వరుణ్ రెడ్డి, జిల్లా కలెక్టర్ దివాకర టిఎస్ లతో కలిసి రహదారులు, విద్యుత్ సబ్‌స్టేషన్లు, ఆలయ పునర్నిర్మాణ పనులకు వరుసగా శంకుస్థాపనలు చేశారు. ముందుగా ఎర్రుపాలెం మండలం గోసవీడు గ్రామంలో.. 2 కోట్ల 80 లక్షలతో గోసవీడు నుండి రామకృష్ణాపురం వరకునిర్మించనున్న బీటీ రోడ్డు నిర్మాణ పనులకు, 35 లక్షలతో గోసవీడు ఎస్సీ కాలనీలో నిర్మించనున్న అంతర్గత సిసి రోడ్ల నిర్మాణ పనులకు, 2 కోట్లతో రామన్నపాలెం నుండి కట్లేరు చెరువు వరకు నిర్మించనున్న బీటీ రోడ్డు నిర్మాణ పనులకు శంకుస్థాపన చేశారు. ఇనగాలి గ్రామంలో.. 6 కోట్ల 75 లక్షలతో ఇనగాలి నుండి సైదెల్లిపురం వరకు, 3 కోట్ల 75 లక్షలతో ఇనగాలి నుండి సిద్ధినేని గూడెం వరకు నిర్మించనున్న బిటీ రోడ్డు నిర్మాణ పనులకు, 31 లక్షలతో ఇనగాలి ఎస్సీ కాలనీలో నిర్మించనున్న అంతర్గత సిసి రోడ్ల నిర్మాణ పనులకు శంకుస్థాపన చేశారు. ములుగుమాడు గ్రామంలో.. కోటి 29 లక్షలతో చేపట్టిన శ్రీ భక్తాంజనేయ స్వామి దేవాలయం పునర్నిర్మాణ పనులకు, ములుగుమాడు నుండి నాగవరప్పాడు వరకు 3 కోట్ల 75 లక్షలతో,ములుగుమాడు నుండి సైదెల్లిపురం వరకు 3 కోట్ల 50 లక్షలతో చేపట్టిన బీటీ రోడ్డు నిర్మాణ పనులకు, ములుగుమాడు ఎస్సీ కాలనీలో 63లక్షలతో చేపట్టిన అంతర్గత సిసి రోడ్ల నిర్మాణ పనులకు శంకుస్థాపన చేశారు. తక్కెలపాడు గ్రామంలో.. 4 కోట్ల 50 లక్షలతో తక్కెళ్ళపాడు నుండి మధిర ఆర్ అండ్ బి రోడ్డు వరకు నిర్మించనున్న బీటీ రోడ్డు నిర్మాణ పనులకు, 69 లక్షలతో తక్కెల పాడు ఎస్సీ కాలనీలో నిర్మించనున్న అంతర్గత సీసీ రోడ్డు నిర్మాణ పనులకు శంకుస్థాపన చేశారు. పెద్ద గోపవరం గ్రామంలో.. 132/33 కేవీ ఎర్రుపాలెం సబ్ స్టేషన్ నిర్మాణ పనులకు, జమలాపురం గ్రామంలో.. 33/11 కేవీ సబ్ స్టేషన్ నిర్మాణ పనులకు డిప్యూటీ సీఎం భట్టి విక్రమార్క శంకుస్థాపనలు చేసారు. ఈ సందర్భంగా డిప్యూటీ సీఎం భట్టి విక్రమార్క మల్లు మాట్లాడుతూ... ప్రజలకు ఇచ్చిన హామీలను నెరవేరుస్తూ, నియోజక వర్గంలోని ప్రతి గ్రామానికి అత్యుత్తమ మౌళిక సదుపాయాలు కల్పించడమే ప్రజా ప్రభుత్వ లక్ష్యమన్నారు. నిధుల కొరత లేకుండా పనులు వేగంగా పూర్తి చేస్తామని పేర్కొన్నారు. ప్రధాన రహదారులతో పాటు మారుమూల గ్రామాల అనుసంధానానికి ప్రభుత్వం అత్యంత ప్రాధాన్యత ఇస్తోందన్నారు. గ్రామీణ ప్రాంతాల్లో రహదారులు, విద్యుత్, మౌళిక వసతుల కల్పన ద్వారా ప్రజల జీవన ప్రమాణాలు మెరుగుపడతాయని తెలిపారు. భవిష్యత్తు విద్యుత్ అవసరాలను దృష్టిలో ఉంచుకుని అవసరమైన మౌళిక వసతుల కల్పన పనులు చేపట్టడం జరిగిందని డిప్యూటీ సీఎం పేర్కొన్నారు. ఇందిరా మహిళా శక్తి కార్యక్రమం క్రింద స్వశక్తి మహిళా సంఘాల ద్వారా సోలార్ విద్యుత్ ప్లాంట్లు ఏర్పాటు చేస్తున్నట్లు తెలిపారు. అభివృద్ధితో పాటు ఆధ్యాత్మిక కేంద్రాల అభివృద్ధికి ప్రభుత్వం ప్రాధాన్యత ఇస్తోందనీ, సబ్‌స్టేషన్ల ఏర్పాటుతో స్థానిక రైతులకు, గృహ వినియోగదారులకు నాణ్యమైన విద్యుత్ అందుతుందని తెలిపారు. ఈ కార్యక్రమంలో సుడా చైర్మన్ పువ్వాళ్ల దుర్గాప్రసాద్, రాష్ట్ర గిడ్డంగుల సంస్థ చైర్మన్ రాయల నాగేశ్వరరావు, జిల్లా కాంగ్రెస్ పార్టీ అధ్యక్షుడు నూతి సత్యనారాయణ, డీసీసీ వైస్ ప్రెసిడెంట్ వేమిరెడ్డి సుధాకర్ రెడ్డి, స్థానిక నాయకులు, ఉన్నతాధికారులు పాల్గొన్నారు.

**కోట్లాది రూపాయల అభివృద్ధి పనులకు శ్రీకారం**

**గ్రామీణ ప్రాంతాల్లో మౌలిక సదుపాయాల అభివృద్ధికి ప్రభుత్వం కట్టుబడి ఉంది**

**ఎస్సీ కాలనీల్లో అంతర్గత సీసీ రోడ్ల నిర్మాణానికి నిధులు కేటాయింపు**

## కెజిబివి పాఠశాలలో అడ్మిషన్ ప్రారంభం

**మొగుళ్ళపల్లి, మే 28 (పీపుల్స్ డైరీ) :** మండలంలోని కొరికిశాల గ్రామం లోని కస్తూర్బా గాంధీ బాలికల విద్యాలయంలో ఆరవ తరగతి నుండి ఇంటర్మీడియట్ వరకు అడ్మిషన్లు ప్రారం భించినట్లు ప్రధానోపాధ్యాయు రాలు ఆలూరి చైతన్య తెలిపారు. 6వ తరగతిలో 40 సీట్లు, 7వ 3తరగతిలో 30 సీట్లు, 8వ తరగతిలో 7 సీట్లు, ఇంటర్ మిడియేట్ ఫస్ట్ ఇయర్ సీఈసీ 40 సీట్లు, ఎంపీహెచ్ డబ్ల్యు ఫస్ట్ ఇయర్ 40 సీట్లు, ఖాళీలు ఉన్నాయని విద్యార్థులు సీట్లకు సంబంధించి ఆన్లైన్లో దరఖాస్తు చేసుకోవాని ప్రధానోపాధ్యాయురాలు ఆలూరి చైతన్య తెలిపారు.

## ప్రభుత్వ భూమిని కాపాడాలి : పుల్ల మల్లయ్య



**చిట్యాల, మే 28 (పీపుల్స్ డైరీ) :** మండల కేంద్రంలోని హనుమాన్ టెంపుల్‌కు ఎదురు గా గల పాత గోదామును ఆనుకొని ఉన్న ప్రభుత్వ భూమి దాదాపు 8 గుంటల భూమిని అక్రమంగా కబ్జా చేయడానికి ప్రయత్నం చేస్తున్న వారిపై చట్టరీత్య కేసు నమోదు చేసి కఠిన చర్యలు తీసుకోని ఆ భూమిని కాపాడాలని తెలంగాణ రాష్ట్ర అంబేద్కర్ యువజన సంఘం రాష్ట్ర ఆర్గనైజింగ్ సెక్రటరీ పుల్ల మల్లయ్య సంబంధిత అధికారులను డిమాండ్ చేశారు. మండల కేంద్రంలో గల ఆ భూమిని గోదామును ఆయన గురువారం సందర్శించారు. ఈ సందర్భంగా మల్లయ్య మాట్లాడుతూ 59 /1 సర్వే నెంబర్ లో 8 గుంటల భూమిని ఇతరులు కబ్జా చేయడానికి ముమ్మారంగా ప్రయత్నిస్తున్నారని తెలిపారు. అధికారులు ప్రభుత్వ ఆస్తులను భూములను కాపాడవలసిన బాధ్యత ఉందని అన్నారు. ఇతరులు ప్రభుత్వ ఆస్తులను భూములను కబ్జా చేస్తే చట్టరీత్యా నేరమని తెలిపారు. తక్షణమే జిల్లా కలెక్టర్ తహసిల్దారు స్పందించి సర్వే చేయించి ప్రభుత్వ భూమిని కాపాడే విధంగా చర్యలు చేపట్టాలన్నారు. రైతులకు వర్షాకాల సీజన్లో ధాన్యాన్ని నిల్వజేయడం కోసం గోదాములు సరిపోవడం లేదని అదనపు గోదాములను నిర్మాణం చేసే విధంగా ప్రత్యేక బడ్జెట్ కేటాయించి గోదాములను నిర్మించి రైతులకు అందించాలన్నారు. స్థానిక ఎమ్మెల్యే స్పందించి ఆ స్థలంలో నూతన గోదామును నిర్మించుటకు ప్రత్యేక దృష్టి పెట్టాలని కోరారు.

## నేలకొండపల్లి బౌద్ధ స్తూపానికి అంతర్జాతీయ రూపురేఖలు!

### చారిత్రక క్షేత్రంలో వారసత్వ శాఖ ఉన్నత స్థాయి బృందం క్షేత్రస్థాయి పరిశీలన



**ఖమ్మం, మే 28 (పీపుల్స్ డైరీ) :** నేలకొండపల్లి బౌద్ధ మహాస్తూపాన్ని అంతర్జాతీయ పర్యాటక కేంద్రంగా తీర్చిదిద్దేందుకు ప్రభుత్వం కసరత్తును వేగవంతం చేసింది. తెలంగాణ రెవెన్యూ, గృహని ర్మాణ, సమాచార పౌరసంబంధాల శాఖల మంత్రి పొంగులేటి శ్రీనివాస రెడ్డి ప్రత్యేక చొరవతో ఈ క్షేత్రం అభివృద్ధి కోసం రూ. 2.50 కోట్ల నిధులు మంజూరైన సంగతి తెలిసిందే. అయితే ఈ నిధులతో పాటు ఈ చారిత్రక క్షేత్రానికి అంతర్జాతీ య స్థాయి హంగులు అద్దేందుకు ఇంకా ఎంత వ్యయం అవుతుంది, ఎలాంటి పనులు చేపట్టాలనే అంశాలపై సమగ్ర ప్రాజెక్టు నివేదిక సిద్ధం చేయాలని మంత్రి ఆదేశించిన నేపథ్యంలో గురువారం వారసత్వ శాఖ ఉన్నత స్థాయి బృందం ఇక్కడ క్షేత్రస్థాయి పరిశీలన చేశారు.

### డిపిఆర్ రూపకల్పన కోసం ఉన్నత స్థాయి బృందం

తెలంగాణ వారసత్వ శాఖ డైరెక్టర్ ప్రొఫెసర్ అర్జున్ రావు కుతాటి, బుద్ధవనం ప్రాజెక్ట్ మెంటార్ సి.ఆంజనేయ రెడ్డి నేతృత్వంలోని ఉన్నతాధికారులు, పురావస్తు నిపుణుల బృందం నేలకొండపల్లి బౌద్ధ స్తూపాన్ని విస్తృతంగా పరిశీలించింది. మంజూరైన రూ. 2.50 కోట్ల నిధుల వినియోగంతో పాటు, భవిష్యత్ నిధుల అంచనాలు, ల్యాండ్ స్కేపింగ్, పర్యాటక హంగుల రూపకల్పనపై నిపుణుల బృందం క్షేత్రస్థాయిలోనే సుదీర్ఘంగా సమీక్షించింది.

### ఎన్‌జీఆర్ఐ సహకారంతో భూగర్భ సర్వే

మాస్టర్ ప్లాన్‌లో భాగంగా, కేవలం ఉపరితల తవ్వకాలకే పరిమితం కాకుండా ఎన్‌జీఆర్ఐ సహకారంతో భూగర్భ జియోఫిజికల్ సర్వే నిర్వహించాలని నిర్ణయించారు. దీనిద్వారా భూగర్భంలో దాగివున్న చారిత్రక అవశేషాలను శాస్త్రీయంగా వెలికితీసి రక్షించనున్నారు. అలాగే, పర్యాటక వసతుల విస్తరణ కోసం సుమారు నాలుగు ఎకరాల భూమిని సేకరించాలని తీర్మానించారు.

### ఆధునిక పర్యాటక వసతులు

ఇక్కడ పర్యాటకుల కోసం చరిత్రను ప్రతిబింబించే త్రీడీ ఇంటర్‌ప్రిటేషన్ సెంటర్, ఆడియో-విజువల్ గ్యాలరీలు, ఓపెన్ ఎయిర్ అంఫీ థియేటర్, అంతర్జాతీయ స్థాయి వాకింగ్ మార్గాలు, లైటింగ్ వంటి మౌలిక వసతులను ఈ నివేదికలో చేర్చనున్నారు. మంత్రి పొంగులేటి శ్రీనివాస రెడ్డి ఆదేశాల మేరకు, పూర్తి వ్యయ అంచనాలతో కూడిన ఈ 'సమగ్ర నివేదిక'ను రాబోయే రెండు నెలల్లో ప్రభుత్వానికి సమర్పిస్తామని వారసత్వ శాఖ డైరెక్టర్ వెల్లడించారు.



## భిక్షాటన చేస్తూ వీవోఏల వినూత్న నిరసన

**ఏన్కూర్, మే 28 (పీపుల్స్ డైరీ) :** ఏన్కూర్ మండలంలో ఐకేపీ వీవోఏల నిరవధిక సమ్మె ఏడో రోజు వినూత్నంగా కొనసాగింది. జేఏసీ మండల అధ్యక్షుడు జంపాల రమేష్ ఆధ్వర్యంలో వీవోఏలు భిక్షాటన చేస్తూ నిరసన చేపట్టారు. మండల కార్యదర్శి గోరంట్ల చంద్రావతి, నాయకులు శాంతారావు, కమతం ఝాన్సీతో పాటు వీవోఏలు పెద్ద సంఖ్యలో పాల్గొన్నారు. ప్రభుత్వం వెంటనే తమ సమస్యలను పరిష్కరించాలని, ప్రధాన డిమాండ్లు నెరవేరే వరకు సమ్మె కొనసాగుతుందని నాయకులు స్పష్టం చేశారు.


## బాధిత కుటుంబానికి పరామర్శ



**నర్సింహులపేట, మే 28 (పీపుల్స్ డైరీ) :** మండలంలోని రామన్నగూడెం గ్రామానికి చెందిన బూరుగడ్ల వెంకన్న ఇటీవల మృతిచెందగా, హెల్పింగ్ హ్యాండ్స్ టీమ్ సభ్యులు గురువారం వారి నివాసానికి వెళ్లి కుటుంబ సభ్యులను పరామర్శించారు. ఈ సందర్భంగా బాధిత కుటుంబానికి నిత్యావసర వస్తువులను అందజేసి తమ సంఘీభావాన్ని తెలిపారు. కష్టకాలంలో కుటుంబానికి అండగా నిలవడం ప్రతి ఒక్కరి బాధ్యత అని టీమ్ సభ్యులు పేర్కొన్నారు. భవిష్యత్తులో కూడా సేవా కార్యక్రమాలు కొనసాగిస్తామని తెలిపారు. కార్యక్రమంలో కుదుర్ల నాగరాజు, బట్టిపెల్లి నాగార్జున, తోకల నవీన్ రెడ్డి, ఎడ్ల ఎలెందర్‌రెడ్డి, గంగాధరీ రవీందర్ తదితరులు పాల్గొన్నారు.

## చిందు కళాకారులను ప్రభుత్వం ఆదుకోవాలి

### యక్షగాన కళాకారుడు ధనుంజయ



**చిట్యాల, మే 28 (పీపుల్స్ డైరీ) :** మండలంలోని తిర్మలాపూర్ గ్రామంలో ఐదు రోజుల నుండి చిందు యక్షగాన కళాకారుడు గడ్డం ధనుంజయ ఆధ్వర్యంలో తిరుమలాపూర్ గ్రామంలో గత ఐదు రోజుల నుండి పౌరాణిక భక్తి చారిత్రక ఇతివృత్తాల ప్రదర్శనలు చేస్తున్నారు. ఈ సందర్భంగా కళాకారుడు ధనుంజయ మాట్లాడుతూ గత 20 సంవత్సరాల క్రితం గ్రామంలో ప్రదర్శన చేశామని ఇప్పుడు ఆరు ప్రదర్శనలు సతీ సావిత్రి నాటకముతో గ్రామంలో ఆటలు ముగింపు అవుతాయన్నారు. మా తాత ముత్తాతల వారసత్వం నుండి ఈ ప్రదర్శనలు ఇస్తున్నా మని అన్నారు. మాదిగ కులస్తులను యాచించే వాళ్లము సింధు కళాకారులం వీధి నాటకాల కోసం రాష్ట్రాలు దాటుకుంటూ కన్న పిల్లలను వదిలేసి సంచార జీవితాన్ని గడుపుతూ ఎక్కడ పడితే అక్కడికి వెళ్లి మా కల నైపుణ్యాన్ని ప్రదర్శిస్తున్నాము అని తెలిపారు. పురాణాలను రంగ స్థలం పై అద్భుతమైన ప్రదర్శనలు ఇస్తూ పాటలు పాడుతూ దరువులు వేస్తూ డప్పు తాళం మద్దెల వంటి సాంప్రదాయాల వాయిద్యాలను వాడుతామని, ప్రభుత్వ పథకాల అవగాహన కల్పించే విధంగా ఎన్నో వేదికల మీద ప్రదర్శనలను చేస్తున్నామని నేటి ఆధునిక కాలంలో జీవన ప్రమాణాలు మారడంతో ప్రాచీన కళ అంతరించిపోయే ప్రమాదం ఉందన్నారు. కార్యక్రమంలో గడ్డం నీలకంఠం రాజేశ్వర్ కనకయ్య శంకర్ పెద్ద సమ్మయ్య గడ్డం శంకర్ సంజీవ పాల్గొన్నారు.

## బాస్కెట్ బాల్ క్రీడాకారుల ఎంపిక

**మొగుళ్లపల్లి, మే 28 (పీపుల్స్ డైరీ) :** మండలంలోని ఆసక్తి కలిగిన బాస్కెట్ బాల్ క్రీడాకారులకు జయశంకర్ భూపాలపల్లి జిల్లా బాస్కెట్ బాల్ సంఘం ఆధ్వర్యంలో. జిల్లా యూత్ బాల బాలికల ఎంపికలు మే 30న జిల్లాలోని డిఏవి పాఠశాలలో క్రీడాకారులను సెలక్షన్స్ నిర్వహిస్తున్నట్లు జిల్లా కార్యవర్గ సభ్యులు అధ్యక్షులు గంధ్ర సత్యనారాయణరావు, ప్రధాన కార్యదర్శి సంఘీ చరత్, తెలిపారు. అర్హతలు 1 జనవరి 2010 తరువాత జన్మించిన వారు మాత్రమే క్రీడలకు అర్హులు, ప్రతిభ కలిగిన ఆసక్తి గల క్రీడాకారులు తమ వెంట ఆధార్, జనన ధృవీకరణ పత్రాలు తీసుకొని క్రీడా సెలక్షన్స్ లో పాల్గొనాలని సూచించారు.





# ప్రతి ఇంటికీ సంక్షేమ ఫలాలు

## పలు అభివృద్ధి పనులకు డోర్నకల్ ఎమ్మెల్యే, ప్రభుత్వ విప్ డాక్టర్ జాటోత్ రామచంద్రు నాయక్ శంకుస్థాపనలు

### వరి కొయ్యలను కాల్చొద్దని రైతులకు సూచన

**నర్సింహులపేట, మే 28 (పీపుల్స్ డైరీ) :** రాష్ట్రంలో కాంగ్రెస్ ప్రభుత్వం అధికారంలోకి వచ్చిన తర్వాత ప్రతి ఇంటికీ సంక్షేమ పథకాలు అందేలా చర్యలు చేపడుతు న్నామని డోర్నకల్ ఎమ్మెల్యే, ప్రభుత్వ విప్ డాక్టర్ జాటోత్ రామచంద్రు నాయక్ పేర్కొన్నారు. మండలం లోని పాండ్యా తండా, గోల్ బోడుక తండా, నరసింహ పురం బంజర పరిధిలోనిలాలి తండా, జయపురం, కొమ్ములవంచ గ్రామాల్లో పలు అభివృద్ధి పనులకు శంకుస్థాపనలు చేసి, సీసీ రోడ్లను ప్రారంభించారు. ఇందిరా మహిళా శక్తి స్వయం సహాయక సంఘాల భవనాల నిర్మాణానికి భూమిపూజ నిర్వహించారు. ఈ సందర్భంగా ఎమ్మెల్యే మాట్లాడుతూ.. నియోజకవర్గ అభివృద్ధికి రూ.600 కోట్ల నిధులు తీసుకువచ్చినట్లు తెలిపారు. గ్రామాల అభివృద్ధికి ప్రత్యేకంగా నిధులు కేటాయిస్తూ మౌలిక సదుపాయాల కల్పనకు ప్రాధాన్యం ఇస్తున్నామని, డోర్నకల్‌లో అడ్వాన్స్ టెక్నాలజీ కళాశా లకు రూ.30 కోట్లు, మరిపెడలో వంద పడకల ఆసుపత్రి నిర్మాణానికి రూ.36 కోట్లు, నర్సంపేట పీఎం శ్రీ పాఠశాలను తెలంగాణ పబ్లిక్ స్కూల్‌గా అభివృద్ధి చేయడానికి రూ.3 కోట్లు, కురివి లో ఇంటిగ్రేటెడ్ కళాశాలకు రూ.15 కోట్లు మంజూరైనట్లు వెల్లడించారు. మహిళా సంఘాల భవనాల నిర్మాణానికి రూ.10 కోట్లు కేటాయించగా, తొలి విడతలో ఐదు భవనాలకు శంకుస్థాపనలు చేసినట్లు తెలిపారు. గత ప్రభుత్వ అప్పుల కారణంగా రాష్ట్ర ఆర్థిక పరిస్థితి దెబ్బతిన్నప్పటికీ తెలంగాణ ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి నాయకత్వంలో సంక్షేమ కార్యక్రమాలు కొనసాగుతున్నాయని పేర్కొన్నా రు. స్వయం సహాయక సంఘాలకు వడ్డీ లేని రుణాలు, అందిస్తున్నామని తెలిపారు. జూన్ 1, 2 తేదీల నుంచి పెన్షన్లు, రెండో విడత ఇందిరమ్మ ఇళ్ల అమలు కార్యక్రమాలను ప్రారంభించనున్నట్లు ఆయన తెలిపారు. రైతులు వరి కొయ్యలను కాల్చకుండా ప్రత్యామ్నాయ పద్ధతులు అనుసరించాలని, రసాయన ఎరువుల వినియోగాన్ని తగ్గించాలని సూచించారు. ఈ కార్యక్రమంలో తహసీల్దార్ రమేష్ బాబు, ఎంపీడీవో రాధిక, ఎంపీవో కిన్నెర యాకయ్య, ఏపీఎం రాములు నాయక్, కాంగ్రెస్ నాయకులు దాసరోజు రాజశేఖర్, లింగారెడ్డి, రమేష్, వివిధ గ్రామాల సర్పంచులు బాబురావు, యాకయ్య, పుప్పాల రవీందర్ రెడ్డి, పిఎసిఎస్ డైరెక్టర్ పోలేపల్లి రజనీకాంత్ రెడ్డి, క్లస్టర్ ఇంచార్జ్ వెన్నం రవీందర్ రెడ్డి, రామకృష్ణ, ఏరా నాగి రమేష్, రేఖ అనిల్ యాదవ్, నిమ్మల శ్రీను యాదవ్, ఉపేందర్ గౌడ్, మహబూబ్ ఖాన్, అలువాల శ్రీనివాస్, దసురు నాయక్, హరిలాల్, చిర్ర సతీష్ గౌడ్, తోట సురేష్, గ్రామ పార్టీ అధ్యక్షులు చల్ల మధుకర్, మైదం మల్లయ్య, మహిళా అధ్యక్షురాలు కదుదుల జ్యోతి, వివో ఏ లు, ఎస్సై బానోత్ వెంకన్న, ఏఈ సుగుణాకర్, కాంగ్రెస్ కార్యకర్తలు,తదితరులు పాల్గొన్నారు.

EDITED, PRINTED, PUBLISHED AND OWNED BY **KONDAPARTHI KIRAN,** PRINTED AT SATYANARAYANA PRINTERS, H.NO.4-6-144, TILAK ROAD, KARIMNAGAR-505001, KARIMNAGAR DISTRICT, TELANGANA, STATE. PUBLISHED AT H.NO. 10-3-488, OPP: RTC WORK SHOP, KARIMNAGAR-505001, KARIMNAGAR DISTRICT, TELANGANA STATE, **EDITOR : KONDAPARTHI KIRAN.RNI NO: TEL/TEL/2009/28544, CELL:9493019044,** e-mail : peoplesdairydaily@gmail.com